పత్రిక



25 నయాపైసలు

లుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది.

ఉత్తరాలు

ముఖచిత్రం

భాస్కర్ గారి "జాలరి పిల్ల"ను వచ్చే సంచికలో వేసి ఉత్తమ నటీనటులుగా ఎన్నికైన సావిత్రిగారినో, నాగేశ్వరరావు గారినో ముఖచిత్రంగా వేసివుంటే బాగుండేది ఎందుకంటే ఆ ఉత్తమ నటీనట దర్శకులకు చేపల వాసన భరింపరానిదేమో !

వేణుశ్రీ, (కర్నూలు)

సరాగమాల

అలనాడు పలనాటియుద్ధంలో 'నాగమ్మ తలకొట్టి వలగామువట్టి—మానవ నైజము మానలేనైతి'' అని ఆవేశంతో పాడిన కంఠం అక్కినేని స్వంతం. అంతకుముందు మాయాలోకంలోకూడా నాగేశ్వరరావు పాడినట్లు గుర్తు.

ఎస్. వి. రామారావు బి. ఏ. (ఏలూరు)

*　　*　　*

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు తమ స్వంతకంఠంతో ఏ యే చిత్రాలలో ఏ యే పాటలు పాడారో తెలుప మన్నారు. 'పల్నాటియుద్ధం' చిత్రంలో అతని స్వంతకంఠంతో పాడిఉన్నారు. ఏ పాటపాడారో నాకు జ్ఞప్తికి రావడంలేదు

సి. యువరాజ్ సింగ్ (పాకాల)

*　　*　　*

రికార్డు తప్పులు—పొరబాట్లలో నాకు తెలిసిన పొరబాటు ఒకటుంది. 'కూతురు కాపురం' చిత్రంలో జమునారాణి పాడిన 'ఏదీ మిగిలిందేదీ' అని ఉన్నది. కాని, రికార్డులో 'ఏడీ మొనగాడేడీ' అని ప్రారంభించబడింది. ఆ వాక్యమేగాక, పాటలో కూడ రికార్డుకు సినిమాలో పాటకు చాల భేదం కనిపిస్తున్నది.

కె. మురళీమోహన్ (కొవ్వూరు)

*　　*　　*

నేను ఒక రికార్డులోఉన్న 'తప్పు' వ్రాస్తున్నాను. 'సువర్ణసుందరి' చిత్రంలో జిక్కిబృందం పాడిన 'జగదీశ్వరా పాహి పరమేశ్వర' అన్నపాట మొదటి చరణం తప్పించి, మిగతాపాట సినిమాలోదానికి, రికార్డుకు రచనలో తేడా వుంది.

డొక్కా సోమశంకర్ (వక్కలంక)

గళ్లనుడికట్టు

మీరు పత్రికలో గళ్ళనుడికట్టును ముద్రించి, దానికి ఆధారములు ఇస్తున్నారుగదా! దీనికి సరియైన సమాధానములను పత్రిక చదువరులు పంపిన యెడల మీరు ప్రచురించుచున్నారా, లేక మీరే తగు సమాధానములను తయారుచేయుచున్నారు?

కె. దశరథరామరెడ్డి, (కాళహస్తి)

మేమే తయారుచేస్తున్నాము.

వారఫలాలు

ప్రతివారం ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వారఫలాలు ప్రచురిస్తున్నారు. కానీ, అందులో ప్రచురించినవిధముగా నాకు ఎప్పుడూ జరుగుట లేదు. అందులో అంతా శుభంగావుంటే నాకు అశుభం ఎదురౌతుంది. అశుభంగావుంటే శుభం కలుగుతుంది. దీనివలన యేదీ నమ్మలేకుండా వున్నాను. రాను రాను వారఫలాలుమీదఉన్న నమ్మకం కాస్తా పోతున్నది. ఇంతకీ ఈ వారఫలాలలో ఇమిడిఉన్న విశేషమేమిటి?

పి. ఇందిర (జగన్నాధపురం)

కార్టూన్లు

25—5—62 తేది వారపత్రిక 27 వ పేజీలో సత్యమూర్తి (చదువుల్రావు) గారు వేసిన వ్యంగ్య చిత్రము మరీ సత్యదూరముగా ఉన్నది. ఏ డాక్టరైనా రోగిని సమీపించబోయేముందు, స్టెతస్కోపు ముందుగానే చెవిలో ఉంచుకొని, బయటివారితో సంభాషించడం జరుగదు. సహజముగా మెడకు తగిలించుకొని సంభాషించటంకాని, అటు, ఇటు తిరగటంకాని మనము కాంచెదము. చదువుల్రావు గారి ఈ పాండిత్యప్రతిభనుగూర్చి ఏమనాలో అర్థం అగుటలేదు. సత్యమూర్తిగారు సత్యదూరమైన ఇటువంటి చిత్రాలద్వారా బొమ్మల్రావు అనిపించుకోవాలని అభిలాషపడుతున్నారా!

కాట్రగడ్డ సుబ్బారావు ఎం. కాం.
(హైదరాబాద్)

*　　*　　*

ఈమధ్య మన "చదువుల్రావు" సరదాగా కనిపించటంలేదు. 'రాణి'నిచ్చి పెండ్లిచేస్తే సరదాగా కనిపిస్తాడేమో?

సత్యవాణి (కేశనపల్లి)

దేహస్థితి

25—5—62 వారపత్రికలో 'మనమూ—మన దేహస్థితి'లో బాలసుందరరావుగారు మూలవస్తువులు 92 అని వ్రాసినారు. కాని, ఇప్పటి వరకు కనుగొన్నవి నూటఒకటి (101). అందులో 93 మాత్రము ప్రకృతిసిద్ధంగా లభిస్తాయి. మిగిలిన ఎనిమిది న్యూక్లియర్ రియాక్షనులవలన కృత్రిమంగా తయారు చేసినవి. వరుసలో 93 వ మూలవస్తువునుంచి 101 వ మూలవస్తువువరకుఉన్నవాటికి ట్రాన్స్ యురేనియం ఎలిమెంట్సు అంటారు. మరి ఆయన వాటి సంగతి ఎందుకు వదలివేసారు? వా రిచ్చిన చిత్రంలో 'నియాన్' అణువు రెండవవలయంలో ఆరు ఎలక్ట్రానులు అని వ్రాసినారు. అది తప్పుకాదా?

టేకి ఈశ్వరప్పాచారి (బరంపురం)

ఢిల్లీలేఖ

దేశ విచ్ఛిత్తికి దారితీసేది హిందీ భాషోన్మాదమే. ఈ ఉన్మాదం శిఖరాగ్రాలు చేరుకొన్ననాడు దేశం రెండు చీలికలయ్యే ప్రమాదముంది. ఈ ప్రమాదంనుండి భారతదేశాన్ని రక్షించగలిగేది డి. ఎం. కె. పార్టీ ఒక్కటేనని నా నమ్మకం.

18—5—62 తేదీ వారపత్రికలో 'శ్రీకృష్ణ గారి 'న్యూఢిల్లీలేఖ' హిందీ భాషోన్మాదులకు 'కనువిప్పు' కాగలదని ఆశిస్తున్నాను.

అల్లెన బాలకృష్ణారావు (పాలకొండ)

విమర్శలు

25—5—62 వారపత్రికలో 11—5—62 తేదీ పత్రిక ముఖచిత్రంమీద శ్రీ రమాకాంతరావు గారి విమర్శ చదివినతర్వాత నవ్వాలో, ఏడవాలో తెలియలేదు. ఆంధ్రదేశంలో, అందులో అసలైన కోనసీమప్రాంతంలో నివశిస్తున్న వీరికి గాడిదకు, కుక్కకుగల భేదం తెలియకపోవడం శోచనీయం. చూడగానే చిన్నపిల్లలకు సహితం అర్థమయ్యే ఈ ముఖచిత్రం వీరికి ఎందు కర్థమవలేదో దురూహ్యంగా ఉంది.

దేవీ రమ (పెనుకొండ)

కథలు

25—5—62 తారీకు పత్రికలోని రంగధామ్‌గారి రచన 'ప్రేమసమాజం', ఆనంద కృష్ణగారి 'పడవప్రయాణం, ప్రణయకలాపం' కథలు చాలా బాగున్నాయి. శ్రీ కంఠగారి "పావలా కోసం" అనే కథ అసహజంగా కనిపిస్తోంది. ఎందుకంటే పావలా అద్దం తేలేకపోయినందుకు మల్లి గంగారాం ప్రేమను తిరస్కరించిందంటే వాడ్ని ఎంతగా ప్రేమించిందో తెలుస్తూనేఉంది. ఒకవేళ మల్లి అలాంటిదే అయితే దాన్ని గురించి గంగారాం బాధపడటం చాలా శోచనీయం. కథకోసం అలా రాసారేతప్ప, అందులో అసలు కథేలేదు.

వీరాజీగారు రాస్తున్న "విడీవిడని చిక్కులు" సీరియల్ కథ చాలా బాగుంటోంది.

పి. శేషశాయి (పాతగుంటూరు)

*　　*　　*

'నవ్వు' కథ చదివాను. నన్ను ముఖ్యంగా ఆకర్షించినవి—మధ్యదొర్లిన తప్పులు—ఒకటి—పోలీసుస్టేషన్ బదులుస్టాఫ్ అని ఉంది. ఇంకొకటి—'ప్రేము కుర్చీలో బదులు 'మేము కుర్చీలో' అని ఉంది. మొదటిది మాత్రం నిశ్చయంగా తప్పనిచెప్పగలను. కాని, రెండోది కొంచెం అనుమానం. 'మేము కుర్చీ' అని ఏదైనా క్రొత్తరకం ఎండాకాలం చలువనిచ్చే కుర్చీ ఏదైనా తయారయిందా? అని. ఒకవేళ ఆరెండూ తప్పులే ఐతే 'ముద్రారాక్షసమా' లేక రచయిత 'కలం రాక్షసమా? ఇలా 'నవ్వు' కథను విమర్శిస్తున్న నా తెలివికి మురిసిపోతూ, నాకు విపరీతంగా 'నవ్వు' వచ్చి ఫకాలుమన్నాను.

యస్. చక్రపాణి (హైదరాబాదు)

*　　*　　*

'పావలాకోసం' కథానాయకుడు మల్లితో సినిమాకు బయలుదేరేముందు, పావలాడబ్బు లడుగుతాడు గంగారాం. ఆయనజేబులో మూడు రూపాయలు మాత్రమే ఉంటాయి. సరిగ్గా సినిమాకు సరిపోతాయి. అందుచేత పావలా గంగారాంకు ఈయడు. 'కానీ' ఇవ్వలేకపోయానేమిటని చాలా బాధపడతాడు. సినిమాకూడా సరిగా చూడలేకపోతాడు. నిజంగా గంగారాంయెడల ఆయనకు అంత ఇదివుంటే పావలా ఇచ్చివుండును. ఎందుచేతనంటే అది ఇచ్చినంతమాత్రాన సినిమా మానవలసిన అగత్యం మృగ్యం. దానికి కారణం 1 రూపాయి టిక్కెట్టుకు వెళ్ళవచ్చునుగా! అందులో హైదాతగ్గిపోవటమేముంది? రిక్షా ఖర్చు ఎలాగూ లేదాయె!

వి. నాగగోపాల్ (రాజమండి)

కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం రాకుండా కూడా కాపాడుకోండి!




ఎందుకంటె: ఒక్క సారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్ళు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని, దంత శాస్త్రచరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియనే యనంతటా శాస్త్ర పరిశోధనల వలితముగా నిరూపించబడినది!


ఊరికే నోటిలో నీళ్ళు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్ళు తోముకోండి. దాని చురుకైన నురుగు పళ్ళ మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్ళి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్ళి పోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది!

పిల్లలు కాల్గేట్‌తో పళ్ళు తోము కొనుటకు యిష్టపడతారు. ఎందుకంటె చాల పేపు ఉండే దాని పిప్పరమెంటు వంటి రుచి అంటే వారికి ప్రీతి!



కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్ళు తోముకొండి

- ✔ నోటి దుర్వాసనను పోగొట్టును
- ✔ దంతక్షయమును నిరోధించును
- ✔ పళ్ళను మెరుస్తూ ఉండేలా ఉంచును



మీకు పౌడరు కావాలంటే, ఈ లాభములన్నిటిని మీరు కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా పొందగలరు ...ఒక డబ్బా నెలలు వస్తుంది!

నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్ నే ఎక్కువ మంది వాడుతున్నారు

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

విషయానుక్రమణిక

శుక్రవారం : *8-6-62*

శుభ॥ సం॥ జ్యేష్ఠమాసం॥ శు॥ షష్ఠి

సంపుటము : 54 సంచిక : 40

స్థాపితము:

1908

*

ముఖ్య సంపాదకుడు:

శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

విడిప్రతి : 25 న. పై

సంవత్సర చందా : 13-0-0 రు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము

7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★




"మోహినీ రుక్మాంగద"లో జమున.

లోకంపోకడ



"బంట్రోతు ఉద్యోగానికి దరఖాస్తు పెట్టుకోవలసినవాడివి పెద్ద ఉద్యోగానికి పెట్టుకున్నావేం?"
"మరంటే! మంత్రిగారు మా బంధువు."


ఆంధ్రప్రదేశ్‌లో మిగులు నీరు, విద్యుచ్ఛక్తి కొరత
మద్రాసులో విద్యుచ్ఛక్తి మిగులు, నీటి కొరత
మరి ఈ రెండు రాష్ట్రాలు తగు సర్దుబాట్లు ఎందుకు చేసుకోవు?
ప్రజలు
అడుగు ముందుకు వెయ్యాలేని దుస్థితి.
సెంటో
చైనా ప్రయత్నం
సీటో
తమకే కాంగ్రెసు గద్దె
నాకొద్దు
తమరిలా అంటే ఎలా?
నాకొద్దంటే వినవేం?
తమరే దిక్కు! వద్దంటే ఏం కాను?
పో! పో! నీకొకడు చెప్పేది
కాంగ్రెసు అధ్యక్షుడు కాదగినవారు మరెవరూ లేరా?



భారత-పాకిస్తాన్ వ్యాపారసమస్యలపై ఇటీవల ఢిల్లీలో చర్చలు జరిగాయి. పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి శ్రీ కె. ఎస్. ఇస్లాం, భారతప్రతినిధివర్గానికి శ్రీ ఎస్. వోహ్రా నాయకత్వం వహించారు.

రహస్యం బయటపడినా రక్షణశాఖ మౌనం: పార్లమెంటుసభ్యుల వసతిగృహాలకు ప్రత్యేక రక్షణ

శ్రీ కృష్ణ

ఢిల్లీలో ఎండనిప్పులు చెరుగుతోంది. జనం మండకొడిగా ఉన్నారు.

భారతదేశానికి అమెరికా చేస్తున్న సహాయంలో మాటికి 25 వంతులు కోతపెట్టటంతో ఇక్కడ కొంత సంచలనం కలిగింది. అమెరికన్లు ఇప్పుడాకోతను మళ్లీ భర్తీ చేసినా సహాయానికి గరిష్ఠ పరిమితిని నిర్ణయించారు. ఈ ఉపాఖ్యానానికి కొంత తెరచాటు భాగవతం ఉంది. భారతదేశం రష్యన్ జట్ ఫైటర్ విమానాలు కొనుగోలు చెయ్యాలని నిశ్చయించుకున్నట్లు ఓరోజు పొద్దుట ఒక పత్రికలో వచ్చిన వార్త చూచి జనం సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. రక్షణశాఖ ఏఏ పత్రికలు తెప్పిస్తోందో వెల్లడించడం కూడా "ప్రజాక్షేమానికి భంగకరం" అని భావించే ప్రభుత్వానికి, ఈ రహస్యం బయటపడిందంటే చికాకు కలగటంలో అబ్బురమేమీ లేదు. కాని ఆ వార్తను అప్పటికీ, ఇప్పటికీ కూడా ఖండించలేదు. ఆ రహస్యసమాచారాన్ని అందజేసిన పత్రికే రక్షణశాఖ వైఖరిని వివరించడానికి కూడా పూనుకుని మరొక రహస్యం వెల్లడించింది. "ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని జాగ్రత్తగా పునః పరిశీలించి విమానాల కొనుగోలును ప్రస్తుతానికి వాయిదా వెయ్యాలని నిశ్చయించుకున్నది. అంతేకాని పూర్తిగా విరమించుకోలేదు." అసలు ఈ వ్యవహారాన్ని ఎందుకు వాయిదా వేయవలసి వచ్చింది? అమెరికాలోనూ, బ్రిటన్‌లోనూ కూడా ఇందుకు ప్రతికూలమైన సంచలనం కలిగింది. భారతప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని ఉండకపోతే మే 28 వ తేదీన వాషింగ్టన్‌లో ఏర్పాటైన మిత్రరాజ్యాల సమావేశంలో చుక్కెదురయ్యేది. తిండిగింజలు, ప్రత్తి, ఆఖరికి విదేశీమారకం కావలసి వచ్చినప్పుడల్లా భారతదేశాన్ని తాము ఆదుకుంటున్నామనీ, అలాంటప్పుడు ఫైటర్ విమానాలు కావాలనుకుంటే ఎందుకు అడగకపోవాలి? అని అమెరికన్ల ఫిర్యాదు. అమెరికన్ విమానాలఖరీదు రష్యన్ విమానాల ఖరీదుకు మూడురెట్లు ఎక్కువనీ, పైగా రూపాయిలు చెల్లించి రష్యన్ విమానాలు కొనుక్కోవచ్చుననీ భారతదేశం వాదిస్తోంది. ఇందుకు అమెరికన్లు చెప్పే సమాధానం ఒక్కటే. రష్యా అంత చౌకగా విమానాలు అమ్మజూపిందంటే అది పరోక్షంగా సైనిక సహాయం చేయటమేననీ, భారతదేశంవంటి తటస్థ దేశాలు ఆ సహాయం స్వీకరించరాదనీను. పి.ఎల్. 480 క్రింద ఇప్పుడు అమెరికా ప్రత్తి అమ్మనే అమ్మింది కనుక, విమానాల విషయంలో కూడా తమను అడిగితే ఆ సంగతి చర్చించేవారమని వారు అంటున్నారు.

శ్రీయుతులు మొరార్జీదేశాయ్, కృష్ణమీనన్‌ల మధ్య ఇంతవరకు గుట్టుగా సాగుతున్న కీచులాట ఈ వ్యవహారంతో రచ్చకు వచ్చిందని లాబీ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. దీని సంగతి ఎలా ఉన్నా ఇప్పుడు మరొక ముఖ్యమైన సమస్య

62-వ పేజీ చూడండి



తాళంతీసి గదిలోకి ప్రవేశించబోతున్న కృష్ణకి ప్రక్కవాటాలోనుంచి "పాట పాడుమా కృష్ణా పలుకుతేనె లొలుకునటుల" అంటూ తియ్యని కోకిలస్వరంతో పాట వినిపించింది. టక్కున ఆగి వసారాలోనుంచి వీధిలోని వేపచెట్టుమీదికి చూచి "అరే, కాకులన్నీ చెట్టుమీద కదలకుండా కూర్చున్నాయే ? అయితే ఆ పాడేది పిన్నిగారు కాబోలన్నమాట" అనుకుని గదిలోకి వెళ్ళిపోయాడు.

పాట పూర్తయింది. మరోపాట, ఆ తర్వాత యింకొకటి. కృష్ణ చదువుకుందామని పుస్తకం తెచ్చాడు. కానీ ఎట్లా ? ప్రక్కన గొంతు సిలోన్ రేడియోలాగా మోగుతుంటే ! మంచంమీద వాలి కళ్ళు మూసుకున్నాడు. ప్రక్క వాటాలో గొంతు మరింత పెద్ద శ్రుతిలో మరోపాట నందుకుంది. అతనికి విసుగుపుట్టి, రెండు చెవులూ గట్టిగా మూసుకున్నాడు. ఒకవిధంగా అతనికి ఈర్ష్య కలిగిందని చెప్పొచ్చు. ముఖ్యంగా అతను గొంతెత్తితే గార్దభాలు గంతులు వేస్తాయనేవాడు క్లాస్‌మేట్ గోపాల్, అందుకే అతనికి "ఒరే నాన్నా ! నీ గొంతు ఎలాగూ సంగీతానికి పనికి రాదు, కాబట్టి నామాట విని అది మానేసి, ఏదయినా వాద్యం నేర్చుకో" అని సలహా యిచ్చాడు.

"కలగంటే కలాగంటి కనులారేకులావంటి .... కలలోనా .... లలలానా, లలలానా" అరిగిపోయిన గ్రాంఫోన్‌ప్లేట్‌లాగా పాడుతోంది ప్రక్క వాటాలోని గొంతు.

కృష్ణకి కోపం ముంచుకువచ్చింది. "ఏం జరిగిందిట. కలలోన బుగ్గ గిల్లాడా, ముక్కు పట్టుకున్నాడా ?" అనుకుంటున్నంతలో "అమ్మోయ్ !" అంటూ పెద్ద ఆర్తనాదం వినిపించింది.

మంచంమీద పడుకున్నవాడల్లా ఎగిరి కూర్చుని "ఏం జరిగింది, హత్యా—ఆత్మహత్యా ?" అనుకున్నాడు, శవసాహిత్యం బుఱ్ఱలో గిఱ్ఱున తిరుగుతుంటే. "అత్తాయ్ !" ఆర్తనాదపు గొంతు మరోకేక పెట్టింది. "ఏమిటే అమ్మాయ్ !"

మాటలునేర్చిన చిలుక

శర్మ



ఒది పిన్నిగారి గొంతు.

కొన్ని క్షణాలు నిశ్శబ్దం.


"ఓహో అదిటే! బొద్దింకని చూచా భయపడటం ? భలేదానివేలే !" అని పిన్నిగారి గొంతు నవ్వింది. కృష్ణ నవ్వుతూ మంచం దిగి కుర్చీలో కూర్చుని పుస్తకం తెరిచాడు.

ఉదయం చాలా ఆలస్యంగా లేచాడు కృష్ణ. గబగబా బాత్‌రూందగ్గరకు వెళ్లి అలవాటు చొప్పున తలుపును ఒక్క తోపు తోశాడు. తెర్చుకో లేదు. అంటే లోపల ఎవరో ఉన్నారన్నమాట.

గదికి తిరిగి వచ్చి కాస్సేపు కూర్చుని వెళ్లాడు, బంధింపబడున్న బాత్‌రూం తలుపులు వెక్కిరించాయి. అప్పటికి తొమ్మిదైంది. అవతల హోటలుకు పోయి మీల్సు తీసుకోవాలి. ఆ తర్వాత కాలేజీకి అందుకోవాలి. ఆతనిలో ఆతృత హెచ్చింది. "కలగంటే కలాగంటె" అదేగొంతు బాత్‌రూంలో నుంచీ వినిపించింది. "హేయ్‌రామ్ !" అనుకుంటూ అక్కడే ఉన్న బండమీద కూలబడ్డాడు కృష్ణ. పావుగంట గడిచింది. "మరోయుగందాకా తీరికగా స్నానం చెయ్యండి !" అనుకుని కోపంగా గదికి వచ్చేశాడు.

"ఏమోయ్ కృష్ణమూర్తి ! కాలేజీకి పోతున్నావా, ఇంకా స్నానం చేసినట్టులేదే ?" అన్నార

57-వ పేజీ చూడండి



ప్రపంచ ప్రముఖులు-1

[వార్తలకు కారకులు వ్యక్తులు. వ్యక్తులను వ్యాఖ్యానిస్తే వార్తలను వ్యాఖ్యానించినట్లే. 'ప్రపంచ ప్రముఖులు' శీర్షిక ఒకవిధంగా అంతర్జాతీయ రాజకీయాల సమీక్ష అవుతుంది.]

చార్లెస్ డిగాల్ ఫ్రెంచి ప్రజల అభిప్రాయ సేకరణద్వారా తన విధానాలు వారికి నచ్చినట్లు తెలుసుకున్న ఒకపర్యాయం ఆయన ఆప్తులలో ఒకరు ప్రజలకు తమ కృతజ్ఞత వెల్లడించమని కోరారు. డిగాల్, 'ఫ్రాన్సు తనకు తానే కృతజ్ఞతలు చెప్పుకోలేద'ని సమాధానమిచ్చారు. తమ దేశంతో ఈ పూర్తి ఏకీభావం డిగాల్‌లో ముఖ్యంగా గమనించతగ్గది. రెండవ ప్రపంచయుద్ధంలో డిగాల్ వైఖరి మిత్రమండలి రాజ్యాలవారందరికీ చికాకు కలిగించేది. నేఁడు ఆల్జీరియా సమస్య పరిష్కారం సాధించగలిగిన వ్యక్తి డీగాల్ ఒక్కరేఅయినాఆయన తీవ్ర దేశాభిమానం పాశ్చాత్య రాజ్యాలలో తిరిగి అలజడికలిగిస్తోంది.

పశ్చిమ యూరోప్ దేశాలను ఫ్రాన్సు నాయకత్వం క్రిందికి తీసుకురావాలనే ప్రయత్నం డీగాల్ విధానాలలో కనిపిస్తుంది; ఫ్రాన్సు సొంతంగా అణ్వస్త్రాలు తయారు చేసుకొనటం, యూరప్ సమిష్టి విపణిలో బ్రిటన్ సభ్యత్వానికి అడ్డుపడటం, ఆల్జీరియాలో అనవసరమయిన సైన్యాలను తిరిగి 'ఉత్తర అట్లాంటిక్ కూటమికి' తిప్పి పంపకపోవడం — ఇవన్నీ దేశాభిమానం మితిమీరినప్పుడు ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందో నిరూపిస్తాయి.

డిగాల్ నవ్వగా చూసినవారు బహు కొద్దిమంది. ఈయనకు దైవభక్తి మెండు. మనిషి ఆరడుగుల నాలుగు అంగుళాల ఎత్తు! తనను గురించి 'ప్రథమ పురుష' లోనే వ్రాస్తుంటారు.

సినిమా వార్తలు

బ్రెజిలియన్ చిత్రానికి కేన్స్ స్వర్ణపతకం

కేన్స్‌లో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శితాలైన 1962 వ సంవత్సరపు చిత్రాల్లో ఉత్తమ చిత్రానికిచ్చే స్వర్ణపతకం, అన్సెల్‌ద్వార్టే నిర్మించిన 'ఓ పగడోర్ డి ప్రోమెసెస్ (ది ప్రామిస్డ్ వరల్డ్) అనే బ్రెజిలియన్ చిత్రానికి లభించింది.

ఉత్తమనటనకు ఇచ్చే బహుమతులు అమెరికన్ చిత్రం లాంగ్‌డేస్ జర్నీ ఇంటూ ది నైట్" అన్న చిత్రంలో పాల్గొన్న కాదరిన్ హెప్‌బరన్, రాల్ఫ్ రిబర్డ్సన్, జాసన్ రాబర్డ్స్, డీన్‌స్టాకివెల్‌లకూ, బ్రిటీష్‌చిత్రం 'ఏ టేస్ట్ ఆఫ్ హనీ' చిత్రంలోని రీటాటుషింగ్‌హామ్, ముర్రేమార్విన్‌లకూ లభించాయి.


సినీ అనుసరణలకు ఇచ్చే ఉత్తమ బహుమతి యురిపిడిస్ నాటకంనుంచి మిక్‌యెల్‌కొయాన్నిస్ తీసిన 'ఎలెక్ట్రా' అనే గ్రీక్ చిత్రానికి లభించింది.

* * *

నటులకు నిర్మాతలకు ఒప్పందపు పత్రాలు

భారత చలనచిత్రనిర్మాతల సంఘం, చలన చిత్ర కళాకారుల సంఘం సమిష్టిగా నిర్మాతలకు, కళాకారులకు మధ్య జరిగే ఒప్పందాలకుగాను ఒకే రకపు పత్రాల పద్ధతిని నెలకొల్పాయి. సంఘం నియమించిన ఈపద్ధతివల్ల నిర్మాతలు—కళాకారులకు మధ్య జరిగే ఒప్పందాలలో భేదాలు తొలగిపోతాయన్నమాట. అందరికీ ఒకే రకమైన నిబంధనలు వర్తిస్తాయి. ఇందుకుగాను నిర్మాతలపక్షంనుంచి శ్రీయుతులు యస్. డి. నారంగ్, రోషన్‌లాల్ మల్హోత్రా, ప్రతినిధులుగా నియుక్తులయ్యారు. కళాకారప్రతినిధుల ఎన్నిక ఇంకా జరగాల్సివుంది. ఈ సంఘం నిర్మాతలు కళాకారులు పరస్పరం చేసుకున్న ఆరోపణలనుకూడా విచారిస్తుంది.

* * *



"మంచిమనసులు"లో రమణారెడ్డి.



"మాయామోహిని"లో రాజశ్రీ.

కాలిఫోర్నియా విద్యాలయానికి శివాజీగణేశన్ బహుమతి

ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న భారతీయ నటుడు శ్రీ శివాజీగణేశన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం సందర్శించి, అక్కడ తెలుగు, తమిళంలాంటి భారతీయ భాషలు బోధించే "లాంగ్వేజ్ టీచింగ్ లేబరేటరిని" చూచారు. విద్యాలయం తమిళభాషాధ్యాపకుడు శ్రీ రాజేంద్రన్‌తో శ్రీ గణేశన్ తాము మద్రాసు చేరినవెంటనే "తిరుక్కురళ్" ప్రతులు పంపగలనని వాగ్దానం చేశారు.

* * *

భారత్ జపాన్ ఒప్పదం

బాగా ప్రచారంపొందిన భారతీయ చిత్రాలను జపాన్ టెలివిజన్‌పై ప్రదర్శించేందుకు ఆ దేశంతో ఒప్పందాలు జరుగుతున్నాయని ప్రముఖ దర్శకనిర్మాత హోమి వాడియా వెల్లడించారు. ఈయన ఇటీవలనే జపాన్ తదితర దూరప్రాచ్య దేశాలు పర్యటించి వచ్చారు.

సాంకేతిక, తదితర విషయాల్లోను జపానీస్ చిత్రాలు మనవాటికన్న ఉన్నతప్రమాణాల్లో ఉండటంవల్ల మన చిత్రాలకు ఆదేశంలో ప్రదర్శించేందుకు చాలా ఇబ్బందిగాఉందని శ్రీ వాడియా అన్నారు.

కలరుప్రింటులు తయారుచేసే యంత్రాల నిర్మాణంకోసంకూడా జపాను సంస్థతో ఒప్పందం కుదురుతున్నదనీ, ఇంకా విదేశీమారకం విషయంలో భారత ప్రభుత్వం అనుమతికోసమే ఎదురు చూస్తున్నామనీ, కలరుప్రింటుల యంత్రాల దిగుమతికి ప్రభుత్వం అంగీకరించేటట్లయితే వర్ణచిత్రాల నిర్మాణంలో మన చిత్రరంగం తప్పక అభివృద్ధి సాధించగలదనికూడా శ్రీ వాడియా అన్నారు.

* * *



శ్రీ కృష్ణసాయి ఫిలింస్‌వారి "మాయామోహిని"లో ఒక దృశ్యం.

రేలంగి కుటుంబానికి కారు ప్రమాదం

ప్రఖ్యాత హాస్యనటుడు శ్రీ రేలంగి వెంకట రామయ్య కుటుంబం ఇటీవల రాజమండ్రినుండి మద్రాసు వస్తుండగా వారి కారు ప్రమాదానికి గురైందట. శ్రీ రేలంగి ఆ సమయంలో మద్రాసు లోనే ఉన్నారు. ఆయన కారులోనే కుటుంబం మద్రాసు వస్తున్నారన్నమాట.

గోదావరి లాకులవద్దకు చేరేసరికి కారు ప్రమాదానికి గురై తలక్రిందైపోయిందిట. అదృష్ట వశాత్తూ కారులోని వారెవ్వరికీ స్వల్పగాయంకూడా లేకుండా ఆ గండం గడిచింది.

చుట్టుపట్ల ఉన్నజనం ఆ కారును ఎలాగో ఎత్తి, సరిగానిలబెట్టారట. ప్రఖ్యాత హాస్యనటశేఖరుని కుటుంబమని తెలిసి, చుట్టుపట్లఉన్న జనం వారి నాదరించి పండ్లు, ఫలహారాలు సరఫరా చేశారు.

"ప్రయాణం ఆపదలతో ఆరంభమైనా, భగవంతుని దయవల్ల ఆనందంగా ముగిసిందని" మా ప్రతినిధితో శ్రీ రేలంగి అన్నారు.

సినిమా వార్తలు

ప్రభుత్వానికి నిర్మాతల వినతిపత్రం

తమ పరిశ్రమ సాధకబాధకాలను, అవసరాలను గురించి ప్రభుత్వానికి సమర్పించబోయే వినతి పత్రం విషయంలో వివిధ నిర్మాతలనుండి వచ్చిన సలహాలనుగూర్చి భారత చలనచిత్రసమాఖ్య చర్చించబోతోంది.

ఫిల్మ్ కౌన్సిల్ నియమనిబంధనావళి ఆధారంగా చిత్రనిర్మాణవిషయంలో ఒక స్వయంనిర్దిష్ట నియమావళిని ఏర్పాటుచేసుకోటం, చలనచిత్ర పరిశ్రమకు ప్రోత్సాహం ఇచ్చి ఐదేళ్ళలోగా ప్రదర్శనశాలల సంఖ్య 10,000 లకు పెంచటం, ఎగుమతి అభివృద్ధిమండలితోపాటుగా కార్పొరేషన్‌ను కూడా ఏర్పాటు చేయటం, అధిక సంఖ్యలో నిర్మాతలు లాభం పొందేందుకువీలుగా చలన చిత్ర ఋణనిధిసంస్థ కార్యకలాపాలను ఏర్పరచటం, సెన్సారువిధానం కొంత పరిమితం చేయటం, అనవసరమైన ఇబ్బందులను నిబంధనల తొలగించుకునేందుకువీలుగా నిర్మాతలకు సెన్సారు నిబంధనలతో, విధానంతో సాన్నిహిత్యం సంపాదింప చేయటం, అక్ట్రాయ్‌పన్ను తొలగించి, వినోద పన్నులో 20% చొప్పున ఒకే పన్ను విధింపు, అన్ని రాష్ట్రాలలోని సినిమావిషయక నిబంధనల ఏకీకరణం, మనదేశంలో తయారయ్యేదాకా ముడిఫిల్ము, కార్బన్‌లు, తదితర సామగ్రి తగినంత దిగుమతికి వీలు— ఈ విషయాలను వినతిపత్రంలో చేర్చాల్సిందిగా పలువురు నిర్మాతలు సూచించారు.

తమిళచిత్రాల్లో హరనాథ్

విజయాచిత్రం 'మనిదన్ మారవిల్లై' ఎ. వి. ఎం. తీస్తున్న ఇంకో తమిళచిత్రంలో పాల్గొన్న తెలుగు నటుడు హరనాథ్ ప్రస్తుతం శ్రీధర్ (నెంజిల్ ఓర్ ఆలయం), జోసెఫ్ తలియత్ లు నిర్మిస్తున్న చిత్రంలో పాల్గొంటున్నాడు. టి. యస్. రంగా నిర్మిస్తున్న ఈస్ట్‌మన్ వర్ణ తెలుగు చిత్రం 'అమరశిల్పి జక్కన్న'లో కూడా నటించబోతున్నట్లు వార్త.

—51వ పేజీ చూడండి

హరివంశము

హారీతశివశర్మ

సాందీపని పర్వం-61

పౌండ్రకుని ఆ అట్టహాసము విచిత్రముగా నున్నది. తానేదో విజయమును సాధించినప్పుడు, లేక సాధింపబోవుచున్నప్పుడు ఒకకార్యసాధకుడు విజయగర్వముతో నవ్విన నవ్వువలె నున్నది. మరియు నందులో సుదక్షిణను దెప్పుటగూడ యున్నది. "ఓసి! సుదక్షిణ! నీవేమోనన్ను కాదని యేమియో చేయబోయితివి. నేను దానిని సాగకుండచేసినాను" అన్న భావ మానవ్వులో ప్రతిధ్వనించినది. ఆ నవ్వును ఆలకించి సుదక్షిణ అతని వంక విత్రముగా చూచినది. అతడు ముందు తన కన్నుల కింతగా కనిపించినవాడు, తాను తిరిగి లోకములోనికి వచ్చుచున్న కొలదియు, తాను తనచుట్టును పెంచుకొనిన భావలోకము విరిసి పోవుచున్నకొలదియు, సాలప్రాంశువు, వ్యూఢోరస్కుడు నయి కన్పించినాడు. ఒక్క కట్టిన వేషముదక్క, అతనిలో ఆమె తన భర్తను చూచుకొన గల్గినది.

"స్వామి! తిరిగి ఎన్నినాళ్లకు వేషమును కట్టినారు! బాగున్నది!" అన్నది.

పౌండ్రకున కామెగా మాటలు వినక ముందు కోపమువచ్చినది. తరువాత నవ్వువచ్చినది. నవ్వినాడు.

సుదక్షిణకు అతని తొలి నవ్వునకును, ఇప్పటి మలి నవ్వుకును భేదము కొట్టవచ్చినట్లు కన్పించింది. అతనితొలినవ్వు బహుభావముల సమ్మేళనము. అతనిజీవుడెంతటి క్లిష్టుడో ఆ తొలినవ్వు గూడ నంతటి క్లిష్టముగనుండెను. ఇప్పటినవ్వు అట్టులులేదు. ఇందులో ఒక్కభావముమాత్రమే అవభాసించినది. తాను కట్టిన ఆవేషముయొక్క గౌచిత్య మిట్టిదయని చెప్పుచున్నట్టు లున్నది. సుదక్షిణ యనుకొన్నది. ఒక వ్యక్తి నవ్వగా, ఆ నవ్వులో నా వ్యక్తి జీవలక్షణము అచ్చముగా ప్రతిభాసించును కాబోలునని. వ్యక్తిలోని సర్వభావములును, ఆ నవ్వు వైఖరిలో కన్పించునని, ఏ నవ్వు అంతరమైన ఆనందమును ప్రకటించుట కలదో, నదియే వ్యక్తిలోని ద్వేషమును, అమర్షను, జుగుప్సను, అవహేళనమును, దైన్యమును, మరియు నితరములైన భావములను ప్రకటించుట గలదు. జీవియొక్క వస్తుతత్వమునకు నవ్వు వ్యాఖ్యానము కాబోలుననుకొన్నది సుదక్షిణ. అట్టు లూహించుచు సుదక్షిణ పౌండ్రకుని మరల తనకన్నులతో తిలకించినది. ఆత డిప్పుడు మందహాసము చేయుచున్నాడు. అతని ఆ మందహాసములో నొక అందమున్నది. అతని ఓష్ఠముల దక్షిణ వామాగ్రములు కించి ద్వక్రములై, తదోష్ఠముల నడిమి భాగములు పరస్పర సమాకర్షణమువలన బిగువులై కన్నులలో విచిత్ర కాంతులుగా, ముఖములో అందమైన కదలికగా ఆ మందహాసము సాగినది. ఆమెయు నతని ఆ వైఖరినిచూచి మందహాసము చేసినది. నిలుచుండిన గవాక్షము దరినుండి ఈవలకు వచ్చినది. అతనిని పరామర్శగా చూచినది.

"స్వామి! ఈ వేషము తమకు బాగుండలేదు. నేను శ్రీ కృష్ణవాసుదేవుని చూచితిని. అతని శరీరవర్ణము నిర్మలమైన ఆకాశమును పోలియున్నది. తమరు ఈ వేషము వేయుట చేతకానివాడు చిత్రమును గీచినట్టులున్నది. ఒక శిల్పి ఆకాశమును పటముపై పట్టగా ప్రయత్నించినాడు. ఆ ఆకాశము ఆకాశముగా వచ్చునా! అతడు చూచినట్లు వచ్చును. మరియు, ఆ వచ్చుట ఏమి వచ్చుట. ఆ వర్ణము వచ్చునా! ఆ పటమునుచూచి, మనము అది ఆకాశమనుకొనవలెను. అంతియేగాని, అది ఆకాశము కాదు. తమరి ఈ వేషధారణము గూడ అట్టులున్నది."

పౌండ్రకునకు కోపము వచ్చెనా? అతని ముఖములో నా మందహాసము విచిత్రముగా మారిపోయెను. ఇప్పు డందులో సాగిన కోపపుజీరలు కన్నులలో ఎర్రగా సాగెను. ఆ సాగుటచూచి సుదక్షిణ గల్లున నవ్వెను. 'స్వామి! తాము వేషము కట్టక యున్న నాకు భర్తలు. వేషము కట్టినప్పుడేమగుదురు?" అన్నది. అని మరల గల్లున నవ్వినది. మరల అన్నది. "స్వామి! తమరివలన నా జీవిత మగపడుచున్నది. నేను తమరిని ప్రేమించవలయునో, తమరి వేషమును ప్రేమించవలయునో తెలియుటలేదు" అన్నది.


ఆమె మాటలకు ఆతడు విచిత్రమైన "ఓహొ" కారములతో ప్రత్యుత్తరించినాడు. "సుదక్షిణా! నీవు తెలివిగలదానవు. కాని, ఇక్కడ పొరబడితివి. ఇది నేను సింహాసన ముండువేళ వేయువేషము. మరియు నేడు నేను ధర్మాసనముంటినికదా! నీవు వాసుదేవుడనుకొనుచున్నవానికీ రెండు గౌరవములు ఎట్టులును లేవు. అవి నాయందున్నవి. అందువలన వాసుదేవ శరీర వర్ణాదికమైన లక్షణములు సర్వమును నాయందొప్పినట్లు, అతనియం దొప్పుట యెట్లు! నీ కన్నులలో ఏదో జబ్బున్నది. వైద్యము చేయించెదను" అనినాడు. అని, అది యొక విధముగా నవ్వినాడు. నేను చెప్పబోవు విషయమును జాగ్రత్తగా వినుము. అది వినువేళ నీ వేమి యేమి యగుదువో చూచి, నేను సంతోషింతును అన్న మనో వైఖరి ఆ నవ్వులో ప్రతిభానము చెందినది. సుదక్షిణ అతనివంక నాత్రముగా చూచినది. ధర్మాసనముండి, ఆయన ఏమి చెసెనో తనకు తెలియలేదు. ఆచార్య మహానందుల నేమిచెసెనో తెలియలేదు. ఇప్పు డా విషయమును ఆతడు చెప్పునేమో అనుకొన్నది. ఆత డింకను మాటలాడకముందే తాను ప్రకాశముగా ఇట్టులన్నది.

"స్వామి! ధర్మాసనముండి ఏమి చేసినారు?"

పౌండ్రకుడు మాటాడలేదు. సుదక్షిణ మరల ప్రశ్నించినది. పౌండ్రకు డామెనుచూచి, ఏమగునో యన్నట్లు శరీర చాలనముచేత సమాధానము చెప్పినాడు. మరియు ఇట్లనాడు.—ఇప్పటిదనుక అధియోగము వినుట యయినది. ఆచార్య మహా

—56వ పేజీ చూడండి

చెమటకాయలను పోగొట్టుటకు ప్రత్యేకమైన
సబ్బు మరియు పౌడరు...



జాన్సన్స్ ప్రిక్లీ హీట్
సోప్ మరియు పౌడర్

సౌమ్యమైన మరియు రోగక్రిములను అడ్డే జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బు చెమటకాయల వలన కలుగు బాధకు కారణమైన చర్మముమీది సూక్ష్మ రంధ్రములు మూసుకొని పోవుటను అడ్డును...పేలిన చర్మమునకు వెంటనే ఉపశమనము కలిగించును! సౌమ్యమైన మరియు గుణకారియైన జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరు చెమటకాయలనుండి వెంటనే ఉపశమనము కలిగించును...మిమ్మల్ని రోజంతా చల్లగా, సౌఖ్యముగా ఉంచును!

జాన్సన్ & జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

JWT-JJ 3608

సరాగమాల

[illegible]

వాహినివారి "మల్లీశ్వరి" విడుదలయి దాదాపు ఒక దశాబ్దం కావస్తోంది. ఆ చిత్రం చూచినవారెవరూ కూడ రాజేశ్వరరావు, భానుమతీ, ఘంటసాలలతో వినిపించిన ఆ మధుర సంగీతాన్ని మరచిపోలేరు. నేను విడుదలైన కొత్తలోనే రెండుసార్లు చూశాను. దరిమిలా అంటే ఇప్పటికి మూడు, నాలుగేళ్లపూర్వం మద్రాసులో ఉదయపు ఆటలు వేస్తే మరొక రెండుమార్లు చూశాను. మొదటిసారి చూసినప్పుడే పాటలన్నిటిలోకి "పిలిచిన బిగువటరా" నచ్చింది. ఈ నచ్చటానికి కారణాలు చక్కని రాగం, చక్కని వరస, దేవులపల్లివారి పొందికైనమాట, భానుమతి అందమైన పాట, అభినయం. తక్కిన పాటలలో ఇది బాగుంది, ఇది బాగాలేదు అని చెప్పడం దుస్సాధ్యమైనా, "బండిపాట", "నెలరాజా" స్వర రస భరితంగా వున్నాయనిపించింది. "మల్లీశ్వరి" మరల మరల చూసినప్పుడు మొట్టమొదట కలిగిన ఈ అభిప్రాయం బలపడిందేగాని, మారలేదు.

కొన్ని సంవత్సరాల తరువాత, అంటే ఇప్పటికి సరిగ్గా ఒక యేడాది క్రిందట జూన్ అయిదవతేదీ నాడు ఒక అపూర్వమైన సన్నివేశంలో భానుమతి పాడిన "మనసున మల్లెలు" వినటం తటస్థించింది......

అది ఒక రాజమహలు. వైశాల్యం మా హృదయాలలో లేకపోయినా, మేము నిర్మించిన రమ్య హర్మ్యాలలోమాత్రం ఉంటుందని నిరూపించటానికని యే దొరో డెబ్బదియేళ్లక్రింద కట్టించిన సుందరభవనం. చుట్టూ పోషణలేగాని, శిక్షణ నెరుగని వృక్షసమూహాలు.

రాత్రి ముగ్ధవయసుదాటి ప్రౌఢవయస్క అయింది. పదిగంటలు దివాణంలో దూరంగా రాజరికంపోయినా రాజసానికి చిహ్నాలుగా వినిపించాయి. డాబామీది సిమ్మెంటు గచ్చుని పాలరాతిని చేస్తున్న ...రహాల వెన్నెల. పక్కగదిలోనుంచి వినీవినపడనట్లు ...నవస్తున్న "మనసున మల్లెలు" పాట. వెన్నెల సౌర...ము, మల్లెల శీతలము ఆ గీతములో, భానుమతి ...త్రములో ధ్వనించాయి. "కన్నుల నీరిడి కలయ ...చితివి", "గడియయేని విడచి ఇక పోకుమా" ...ను కృష్ణశాస్త్రిగారి సాహిత్యంలో త్రుటిక్రింద ...లిగిన తనివి, తరాల తీక్షణ, సాంగత్యంతోనైనా ...రని తమకం కనిపించాయి.

ఆ వేసవి వెన్నెలలోని చిన్నటివేడి, ఆ చల్లనిగాలి ...గోని సన్నటి వాడి, కల్యాణి శివరంజని రాగచ్ఛాయల ...శీతలింపు చేతినున్న మల్లెలమాలల మరులు ...లిగించు కమ్మని గుబాళింపు, ఇవన్నీ కలసి ప్రక్కనే ...క మోహన మనోరమణమూర్తిగా ప్రభవించాయి. ఈ స్వరూపానికి స్త్రీపురుష భేదం లేదు. ఈ ...ప్రణయజ్యోతికి జీవితధ్యేయం, ముగ్ధ హృదయ ...ణాలను తన నిశితస్పర్శచే శృతిజేసి, ప్రణయ పరి...ష్వంగముననతాకసి తినందిన ఉచా। ఏ. విశాపతేలయగా, ప్రియాధర సాన్నిహిత్యంచే అరమోడ్పులైన కందోయి స్వరస్థానాలుగా, తమితీరమి, తనివితేమియే ఆరోహణావరోహణలుగా కల్గిన అనురాగమే రాగముగా, ప్రేమిక హృదయపీఠికయందున్న వలపుల మాలికయే సాహిత్యముగా నిరంతర జీవనరాగం ఆలాపించుటయే.

ఆనాటినుంచి ఆపాట వినిపిస్తే ఆ మధురఘట్టం, ఆ ఘట్టం దలపిస్తే ఆపాట స్మృతిపథంలో మెరుస్తాయి. ఆ మధురానురాగ రసఝరిలో యుగాంతాల దాక జన్మ పులకితమై పునీతమైపోతుంది.

పై రికార్డు నంబరు ఎన్. 65021. రెండవ ప్రక్క "పిలిచిన బిగువటరా."

* * *

పాఠకులలో ఎంతమందికి బెజవాడ రాజరత్నం గుర్తున్నది? పాతిక ముప్ఫయియేళ్ల వయసుండి, చిన్ననాటనుంచి శ్రద్ధగా సినిమాలు చూసినవాళ్లలో చాలమందికి ఉంటుందని నా నమ్మకం.

పదిహేను ఇరవై యేళ్లక్రిందట వచ్చిన సినిమాలలో రాజరత్నంలేని సంగీతప్రాధాన్యచిత్రం అరుదు. ఆమె పాడినపాటలు, ప్రతి చిత్రంలోనివి బహుళప్రజాదరణ పొందాయి. "దేవత" లోని "అదిగో అందియల రవళి", "జాగేల వెరపేల త్రాగుము రాగ సుధారసము", "రాదే చెలి నమ్మరాదే చెలి", "ఎవరు మాకింకసాటి", "నిజమో కాదో," యమునాతటిపై" అను పాటలు ఇప్పటికి వీరినోటా, వారినోటా వినిపిస్తూనే వుంటాయి. "మాయలోకం"కోసం రికార్డుచేయబడిన "చెలియా మనకేలనే" అన్నది, "మళ్లీ పెళ్లి"లో కాంచనమాలతో కలిసి పాడిన "ఆనందమేగా వాంఛనీయము" "గృహలక్ష్మి" లోని "కోయిలరో యేదీ నీ ప్రేమగీతి" అన్న పాటలు ఆ సినిమాలు చూసినవారి మనస్సులలో నేటికీ ప్రతిధ్వనిస్తూ ఉంటాయి.

ఆరోజుల్లో 'వేంప్' పాత్రలను పోషించుటలో కూడ రాజరత్నం సిద్ధహస్తురా లనిపించుకుంది. ఇప్పుడు బృందగానాల్లో పాడుతున్నారని వినికిడి. 'జగదేకవీరునికథ''లో ఒక పద్యం పాడినట్లున్నారు. ఆ కంఠం వారిదే అయితే ఇప్పటికీ బాగానే వుంది. నేటి సంగీతదర్శకులు ఆమె పూర్వ ప్రతిభను, పేరును, దృష్టిలో పెట్టుకునైనా ఆమెచే పాటలు పాడించవచ్చునుగదా!

ఇటువంటి గాయనియే బాలత్రిపురసుందరి. "మదాలస" చిత్రంలో "ఆహా మహారాజా", "స్వాతంత్ర్యముకన్న స్వర్గలోకములేదు" అన్న పాటలు (ఆ చిత్రంలో అంజలీదేవి నాట్యాలు) వాలమధురంగా పాడారు. వారుకూడ ఇప్పుడు బృందగానాల్లో పాడుతున్నారట. కొన్ని మాసాలక్రిందట రేఖా అండ్ మురళి ఆర్ట్సువారు మద్రాసులో "కాళహస్తి మహాత్మ్యము" ప్రదర్శించినపుడు అందులో ఒక జావళి భావగాంభీర్యముతో నేపథ్యంలో వీరే పాడారు. ఆ నాటకానికి వన్నెతెచ్చిన మూడు పాటలలో ఇది ఒకటి.

* * *

ఈవారపు రికార్డు రివ్యూ :

మంచి మనసులు జి. ఇ. 35280.

"మంచిమనసులు" చిత్రానికి మాతృకయైన తమిళచిత్రం "కుముదం" విడుదలయినపుడు "మామా" పాటను విని దాక్షిణాత్యులు వెర్రెత్తిపోయారు. అదే వరసను కొంచెం తేలికపరచి, సంగతులలో తమిళదనాన్ని కొంచెం తగ్గించి, మరల "మంచి మనసు"ల్లో జమునారాణిద్వారా వినిపించారు. తెలుగు ప్రేక్షకులకీ ఇదేవిధంగా గంగవెర్రులెత్తించిం దీ పాట. దీనికి మూడేకారణాలు. సంగీతం, సాహిత్యం, పాటకుల గాత్రం. కె. వి. మహాదేవన్ వరస తమిళ జానపద గీతాలకు దగ్గరగా వున్నా, ఆ ఊపు ఆంధ్రదేశపు జానపదగేయాల్లో లేనిదేమీకాదు. కొసరాజు సాహిత్యం అత్యుత్తమం అని చెప్పుకోలేకపోయినా, కట్టిన వరసకు, ఇచ్చిన వరసకు సరీగ్గా అతికినట్లు వుంది. ఈ బృందగానం పాడింది ఘంటసాల, జమునారాణి. ఘంటసాల కంఠంలో పరువములోనున్న, పల్లెవాని చిలిపినగవు, చిన్నబిగువు రెండూ ఉన్నాయి. ఇక జమునారాణి పాడటం వేసవి మధ్యాహ్నాలలో వట్టివేళ్లతడికెల తడిగాలిలాగ మత్తెక్కించేస్తున్నది. ముఖ్యంగా "పెళ్లైన పెళ్లాయితే ఇద్దరికీ అడ్డులేదయ్యా", "పువ్వు పువ్వుమీద వాలు పోతుటీగవంటి మగవారి చిక్కులన్నీ తెలుసులేవయ్యా" అన్న చరణాల తరువాతవున్న "మామా" వింటే ఒళ్లు జల్లుమంటుంది తొలకరి వర్షానికి మల్లెపందిరిలాగ.

* * *

మంచి మనసులు జి. ఇ. 35281.

చిత్రంలోని మొట్టమొదటిపాట "ఎంతటుక్కరివాడు" కొసరాజు కసిదీర పల్లెవాతావరణంలోని కమ్మదనాన్నంతా ఈ పాటలో కూరిపెట్టారు. సాహిత్యాన్ని గమనిస్తూ వింటుంటే "గిలిగింతలు పెట్టినట్లు ఒడలంతా పులకరించినట్లు వున్నది" "అర్ధరాత్రివేళ నేను ఆదమరచి నిదరోతే వద్దచేరినట్టులున్నది, ఎవరో ముద్దులాడినట్టులున్నది" ఈ పాటా జమునారాణి పాడినదే. ఆ కంఠంలో సూర్యచంద్రులు ఒకేసారి ఉదయిస్తే కనబడు వింత కాంతి, ప్రేయసి కన్నుల అద్దాలలో ప్రియుని ప్రతిబింబమువలన కలుగు వెలుగు, వసంతారంభాన మావి చిగుళ్లు మెక్కుటవలన మత్తకోకిల గళాన దనరు వనరు, ఇంద్రుని చాపమున నెమలి పింఛమున పొంగు రంగు మూర్తీభవించాయి. రెండవప్రక్క జావళి

—53 వ పేజీ చూడండి

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీమన్నారాయణుండు సృష్టించిన సృష్టిలో, అత్యద్భుతమైనదీ, నవరసభరితమైనదీ, కూడముచ్చటైనదీ, జనులకు ఐహిక, ఆముష్మిక విద్యలలోగల రహస్యములనెల్ల తెల్పునదీయగు వస్తువేదో చెప్పుము అల్లుడా, నీ ప్రజ్ఞ చూద్దాం" అన్నాడు కైలాసరావు, ముందు సీలింగు ఫాన్ కేసీ, తరువాత అల్లుడైన శ్యామలరావువైపూ చూసి.

శ్యామలరావు మొహం సీరియస్‌గా పెట్టి ఆలోచించాడు. సృష్టిలో అత్యద్భుతమైనదీఅంటే, సర్వీస్ కమిషన్ పరీక్షలకై బట్టీపెట్టిన జనరల్ నాలెడ్జి నుపయోగించి, జూపిటర్ విగ్రహమో, బాబిలోన్‌లోని వ్రేలాడే తోటలో, ఈజిప్టులోని పిరమిడ్లో సమాధానంగా చెప్పేద్దామనుకున్నాడు గాని, అవేవి తక్కిన విశేషణాలకు సరిపోవని ఊరుకున్నాడు.

మామయ్య అన్నమాటల్ని ఒక్కొక్కదాన్నే మననం చేసుకోసాగాడు; 'నవరసభరితమైనదీ, జనులకు ఐహిక......ఆముష్మిక......వగైరా తెల్పునదీ........అనటువంటి దేదైనా వుందా? అని ఆలోచించాడు శ్యామలరావు. బుర్ర బద్దలుకొట్టుకున్నా తట్టట్టలేదు. తను ప్రేమించిన కమల పేరు చెప్పేద్దామనుకున్నాడుగానీ, ప్రస్తుతం కమలపేరెత్తితే తనకు మాం దక్కేటట్టులేదు. కారణ మేమిటంటే, అతికష్టంమీద కైలాసరావు తన తెలివితేటలన్నీ ఉపయోగించి మేనల్లుడు శ్యామలరావుకోసం జి. టి. సి. కంపెనీలో ఒక ఉద్యోగం సంపాదించి మూడునెలలైనా కాకుండా, ఆ ఉద్యోగం పోగొట్టుకునే పరిస్థితులు ఏర్పడగా శ్యామలరావు, మామయ్యని సలహా అడగాలని వచ్చికొచ్చాడు. కనీసం సంవత్సరమైనా ఆ ఉద్యోగం నిలకడగా చేస్తేనేగాని, కమలను తనకిచ్చి పెళ్ళిచెయ్యనని కాబోయే మామగారు చెప్పారు. అట్టి సందర్భములో తమ కంపెనీ మేనేజరు చండశాసనుడవటం వల్ల, అతనికీ, తనకీ మాటపట్టింపు రావటంవల్లా ఉద్యోగం మానేస్తున్నానంటే, కమలా, కమల తండ్రీకూడా తన చేతకానితనానికి నవ్వుతారు. ఎలాగైనా ఉద్యోగం నిలబెట్టుకోవాలి......ఎలా?'

"లావొక్కింతయులేదు, ధైర్యము విలోలంబయ్యె"... అన్న పద్యం చదువుకుంటూ, మామయ్యవద్దకు వచ్చాడు శ్యామలరావు. ఆ పద్యం నోటితో ఆవమని "కుప్పించి యెగసిన కుండలంబుల కాంతి......' పద్యంలో కృష్ణుడిలా—కైలాసరావు తనో అడ్డు వక్రంగవేసే విధానం చెప్తానని, తదనుగుణంగా నడచుకోమనీ అల్లుడికి బోధపరిచాడు. ఆ 'గీతోపదేశం'లాంటి జీవిత రహస్యోపదేశానికి నాంది ప్రస్తావనగా పై ప్రశ్న ఆరంభించాడు ఏభై అయిదేళ్ళ లాయరు కైలాసరావు.

శ్యామలరావుదృష్టి సీలింగ్ ఫాన్‌మీద కేంద్రీకరింపబడడంచూసి, అప్పుడే రెండు ప్లేట్లలో టిఫిన్‌తో ప్రవేశించిన ఉషాసుందరీదేవి, "ఏమిటోయ్! అల్లుడా! ఆలోచన కట్టిపెట్టి ఫలహారం చెయ్యి. పాపం ఉద్యోగంచేస్తూ నహంమతి పోగొట్టుకుంటే మామయ్యగారి మాటలో ఆ వున్నది కూడా పోగలదు' అంది నవ్వుతూ.


"అత్తయ్యా!' సేవ్ అవర్ సోల్స్'! వెంటనే నువ్వు హెల్పు చెయ్యకపోతే, ఈ మిస్టరీ విప్పడం నాతరం కాదు. ఇదే ప్రశ్న ఈ ఏడాది ఐ. ఏ. యస్. లో అడిగితే, నూటికి నూరుమందీ ఫేలవడం ఖాయం. నువ్వు కాస్త 'హింటు' ఇయ్యాలి" అన్నాడు శ్యామలరావు, కైలాసరావు అడిగిన ప్రశ్నను ఆవిడకు చెప్తూ. ఆమె భర్తవైపు చూసింది. ఆయన సీరియస్‌గా మొహంపెట్టి, గట్టిగా సిగరెట్టు దమ్ములాగి పొగ ఊదాడు. ఆమె చిరునవ్వు నవ్వింది.

"అదిగోనోయ్, ఆ వస్తువు నీకళ్ళ కెదురుగా టిఫిన్‌ప్లేటులో వుంది. అదే!" అంది సుందరీదేవి. అని, "కాఫీ తెస్తానుండు" అని లోపలి కెళ్ళింది. శ్యామలరావు ఆత్రంగా టిఫిన్‌ప్లేటువైపు చూశాడు.



శ్రద్ధ అడ్డం తిరిగింది

రంగనాథ్



"ఆ! ఏమిటీ! తైరువడా!" అన్నాడు. 'కలయో, వైష్ణవమాయయో.......' అన్న పోజులో శ్యామల రావు. ఒకసారి మామయ్యవైపు చూశాడు. కొంటెగా చిరునవ్వు నవ్వుతున్న కైలాసరావునిచూసి, "నిజ మేనా మామయ్యా?" అని అడిగాడు.

"నిజమేరా అబ్బీ! మీ అత్తయ్య షెర్లాక్ హోమ్స్ తెగ చదివి, ఈమధ్య 'మిస్టరీ'లన్నీ విడ గొట్టేస్తోంది.

"అయితే మామయ్యా, మరి ఎలా? ఎప్పుడు? ఎందుకు? తైరువడ ప్రపంచాద్భుతాలలో ఒకటిగా పరిగణింపబడింది" అన్నాడు, శ్యామలరావు తైరు వడను భక్తిభావంతో చూస్తూ.

"చూడూ! తైరువడంటే ఏమిటి? తెలుగులో పెరుగు గారె! అనగా మామూలు గారెను పెరు గులో నానవేయుటద్వారా ఆ గారె ఉబ్బి, మృదువుగా, కోమలంగా, నవనీతంలా మెత్తగా మారి, మనం తినుటకూ సులభంగా జీర్ణించుకొనుటకూ వీలుగా తయారవుతుంది. అందులోనే ఐహిక, ఆముష్మికరహస్యాలు ఇమిడిఉన్నాయి. ఏ వ్యక్తినైనా మంచిచేసుకోవాలంటే,వాడిని తైరులో నానెయ్యాలి. అంటే వాడిని స్తోత్రపాఠాలతో మంచి చేసుకోవాలి అప్పుడు వాడు తైరువడలా ఉబ్బిపోయి, మనం ఎలా.చెప్తే, అలా వింటాడు. ఆఖరికి శివుడ్నైనా నానరేభక్తిస్తోత్రాలతో లొంగకట్టాడు. అందువలనఈ పరమరహస్యాన్ని మనకితెలియబర్చటం వలననే తైరువడకు అంత ప్రఖ్యాతి లభించింది."

"అబ్బ! ఏమి అయిడియా, నీది మామయ్యా! ఈ తెలుగుదేశంలో ఉండబట్టి నీ గొప్పతనం ప్రపం చానికి తెలియటంలేదుగాని, ఇదే విదేశీయులైతే నిన్నాకాశాని కెత్తేద్దరు."


"అదేరా అబ్బీ—తైరంటే. అంతమాత్రాన నే నుబ్బిపోవడం లేదనుకో, అయినా నువ్వన్నట్టు, మన తెలివితేటలు ఇంకా తెనుగు ప్రజకు తెలియకపోవడం వల్ల, సభా, సన్మానం లేక, ఇలా మూలపడి వున్నా మనుకో."

ఇంతలో చక్కగా ముస్తాబై, చేతిలో కాఫీ గ్లాసులతో ప్రవేశించింది సుందరీదేవి, "మామా అల్లుళ్లిద్దరూ తైరుప్రపంచంలో విహరించి, మామూలు ప్రపంచంలోకి వచ్చేలోపల, నేను మా లేడీస్ క్లబ్బు మీటింగుకు వెళ్ళివస్తాను" అని బయ టికి వెళ్ళిపోబోతూంటే, శ్యామలరావు, "అత్తయ్యా తెలుగుదేశంలో షెర్లాక్‌హోమ్సులేని లోటు నీవలన......." అని ఇంకా ఏదో అనబోయాడు. ఆమె, "చాలు! నాయనా! చాలు! ఆ తైరంతా మీ మేనేజరుమీద ఉపయోగించి, ఉద్యోగం నిలబెట్టుకో" అని నవ్వుతూ బయటికి వెళ్ళిపోయింది.

శ్యామలరావు, మామయ్యవైపు చూసి, "అలాగే చెయ్యాలంటావా మామయ్యా?" అని అడిగాడు.

"అంతేరా అబ్బీ. మీ మేనేజరుని తైరులోముంచి, నీ ఇష్టం వచ్చినట్టు ఆడించచ్చు. నువ్వు కొస్త తెలివి తేట లుపయోగించావంటే"

—47వ పేజీ చూడండి



ఇంటిలో నర్సింగ్

చాలమంది ఇళ్లల్లో రోగికి ఇలానే శాంతిసుఖాలు కరువవుతాయి. రోగి నెలా ఉంచాలో ఇంటిని నర్సింగ్ హెూమ్‌లా ఎలా ప్రశాంతంగావుంచాలో ఆమె చక్కగా వివరించారు. రోగి బలహీనంమీద ఏవేవో విసుగుకుంటాడు. వారి నెలా అనునయించాలో తెలిసినవారే రోగికి సపర్యచేయంగా అర్హులు. గృహంలో ఎవరికైనా జబ్బుచేస్తే గృహిణి నర్సుగా మారాల్సిన ఆవశ్యకతవుంది. నిజంగా, లీలగారన్నట్లు వో మంచి మాట, చిరునవ్వు రోగిని శాంతపరుస్తాయి. నాకొకసారి జబ్బుచేసి, అది టైఫాయిడ్‌లో దించింది. దరిచేరిన అందరినీ కసరుకొనేదానిని. అన్ని పిండి వంటలూ కావాలని మారాంచేసి ఏడ్చేదాన్ని. నే జబ్బులో కోరినవన్నీ అమ్మ వో జాబితా వ్రాసివుంచింది. తగ్గిన తర్వాత చేసిపెడ్తానని ఓదార్చింది. ఆ లిస్టు చూస్తే నాకేనవ్వు వచ్చేది.

పాతూరి సుమతి (కూచిపూడి)

* * *

రోగిని చూడడానికి వచ్చినవారిని ఒకసారి చూడనిచ్చి, తర్వాత గది అవతలకి తీసుకువెళ్ళడం చాలా మంచిది.

శ్రీమతి హేమంతి (భిలాయ్)

* * *

ముఖ్యంగా అందరూ గుర్తుంచుకోవలసిన విషయం రోగిపట్ల మిగతావారి ప్రవర్తన. రోగి తీవ్రమైన జబ్బుతో బాధపడుతూ ఉండగా మధ్యాహ్నంపూట తీరికచూసుకుని చుట్టుప్రక్కల పదిమంది ఆడవాళ్ళ ఆయింటికి వచ్చి రోగి మంచంప్రక్కనే కూర్చుని, రోగాల్ని గురించి, వాటి ప్రభావం, ఆరోగాలతో పోయినవారి గురించి, ఉదాహరణలతోసహా తమ వ్యాఖ్యానాన్ని జోడించి ఉపన్యసిస్తుంటారు. 'అయినా ఈ జబ్బు గంపెడు సంసారంతో ఉన్న ఈ తల్లికి రావడం న్యాయంకాదు. మరి ఆ పిల్లల అదృష్టం. ఇంటాయన అదృష్టం ఎలా ఉందో' అని అంటూ ఉంటారు. వారి ఉపన్యాసాలు విని రోగి మరీ బెంబేలుపడడం సహజం. ఇటువంటి సంఘటనను నేను స్వయంగా అనుభవించాను. ఆ సమయంలో రోగికి కావలసినది విశ్రాంతి, ప్రేమపూరిత వాక్యాలు. రోగిని ఊరడించి ఇంటిలోని పిల్లలకు, యజమానికి ధైర్యంచెప్పడం పోయి ఈవిధంగా ఇంటిలో అందరిని కంగారుపెట్టడం వివేకవంతుల లక్షణంగాదు.

వి. భానుమతి (అచ్చంపేట)

* * *

వ్యాసం చదివినానుకాని అవి అందరికి అందుబాటులో ఉండవని తలంచుచున్నాను. నర్సింగ్‌హెూం దగ్గరలో లేనప్పుడు, ఉన్నా చేర్పించే ఆర్థికస్తోమతు లేనప్పుడు వారికి ఇంటిలోనే గదులన్నిటిలో ఎడంగా ఉన్న గదిలో ఏర్పరచమని వ్రాసినారు. కానీ ఆర్థికస్తోమతు లేనప్పుడు వారికి ఉండేది ఒక్క గదీ, వంచ తప్ప వేరే గదులు ఉండవు. వారికి నర్సింగ్ హెూం ఏలా సాధ్యమవుతుంది. ప్రేమలీలగారు చెప్పినది పెద్దకుటుంబాలకు తప్ప బీదవారికి ఎలా పనికివస్తుంది? చదువుకోనివారులేనప్పుడు ప్రేమలీలగారు చెప్పిన సూత్రాలు ఏమీ అందుబాటులో ఉండవు. కనుక ఎప్పుడైనా ఏ వ్యాసమైనా వ్రాయునప్పుడు ముఖ్యంగా బీదవారికి పనికివచ్చేటట్లు బీదవారి స్థితులు ఆలోచించి వ్రాయమని కోరుచున్నాను.

మేరీ దేవదానమ్మ, (అనకాపల్లి)

పిల్లల మనస్సులు

కొందరు పాఠకులు పెద్దవాడు తల్లికి ముద్దు, చిన్నపిల్లతండ్రికి ముద్దు అని వారి అభిప్రాయమును తెలియపరచినారు. కాని మా ఇంట్లో పిల్లలు అందరిని సమానంగానే చూస్తాము. "పిల్లల మనస్సుల"లో చాల నిజం దాగివుంటుంది. "పిల్లల మనస్సులు"ను బాధించే విషయములు మనము అనకూడదు.

కె. రాఘవకుమారి (ఏలూరు)

* * *

వ్యాసం చదువుతుంటే నాకు మావదినె గుర్తుకు వస్తుంది. మావదినెకు ఇద్దరు కొడుకులు. వీళ్లిద్దరు ఎప్పుడూ పోట్లాడుతూ ఉంటారు. మావదినెకు రెండోవాడిమీద ప్రీతి ఎక్కువ. రెండోవాడే అల్లరిచేసేది. కాని మా వదినె పెద్దవాడిని తిడుతుంది. వాడు "అమ్మ నీకు తమ్ముడు కొడుకు, నేనుకాను" అని అంటూ ఉంటాడు. అది తెలిసి కూడ వాడిని కేకలు వేస్తుంది. వాడు అనినతరువాత బాధపడుతుంది. ఈవిధంగా చూస్తుంది అని మావదినె చెడ్డదని భావించేరు. మా వదిన చాలా మంచిది. మా ఇంటికి మహలక్ష్మిలాంటిది. కాని ఒకొక్కరి స్వభావము అటువంటిది అని చెప్పుతున్నాను. ఈ వ్యాసము చదివినప్పటినుంచి మనస్సు మార్చుకుంది. పెద్దవాడిని ఏమీ అనటంలేదు.

ఎస్. వి. రత్న (అనంతపురం)

* * *

మీ వయస్సు ఎంత?

మాకు తెలిసిన ఒక ఆవిడ ఆడపిల్లలకి పెళ్ళిళ్ళు అయి, వారు కాపురాలు చేస్తున్నా, ఈవిడమాత్రం. చిన్నపిల్లల్లా వాయిలు చీరలుకట్టి వాలుజడలు వేస్తూంటుంది. ఇలాంటివి వారిమట్టుకు వారికి ఎలాగవున్నా, చూసేవారికి ఎబ్బెట్టుగా ఉంటుంది. వయస్సుతో పాటు, అలంకరణలు కూడ మారాలి. అప్పుడే ఆ వయసుకు నిండుతనం.

పి. సుశీలా రామకృష్ణ (చక్రధరపూరు)

* * *

జయశ్రీగారు వ్రాసినట్టు వయస్సు దాచుకొన్నా దాగేదికాదు. అసలు వయస్సు దాచుకోవడం మన ఆడవారి సహజగుణం. దీనివలన అనేక అనర్థాలు కూడా కలుగుతాయి. ఇంతకూ, ఎవరైనా రెండు, మూడు ఏళ్ళు తగ్గించి, చెప్పుకొన్నా, బయటపడిపోరుగాని, పదులవరకూ పూర్తిగా తగ్గించి, చెప్పుకోవడం శోచనీయం. అసలు మనం సినిమా తారలం కాదుగా! ఏమైనా వయస్సునుబట్టే అలంకరణ చేసుకోవడం చాలా మంచిది.

డొంకాడ కృష్ణవేణి పట్నాయక్ (భిలాయినగర్)

* * *

వయస్సును దాచుకొన్నవారికి కల్గిన లాభమేమిటో నా కర్థముకాదు. సాధారణంగా మనిషినిబట్టి వయస్సును పోల్చిచెప్పవచ్చునుకదా! వయస్సును దాచటమనేది మన స్త్రీలలో ఎక్కువ కనబడుతున్నది.

ఎస్. వి. సత్యవతి (యండగండి)

* * *

వనితలూ - వస్త్రాలూ

ఇంటిలో వాడకానికి నేతచీరలు (80 నెంబరు) బయటికి వాయిల్‌లు బాగుండును. స్త్రీకి వస్త్రములతోనే గౌరవము వచ్చును. చక్కని, చిక్కని వాయిల్‌చీర కట్టుకుని పదిమంది మగవారిలోకి వెళ్ళినను ఎవ్వరు ఏమి అనరు. ఆమెను గౌరవించె

దరు. అదే ఏ నైలాన్‌చీరయో కట్టుకుని వెడితే ఆమెను గేలిచేయుదురు. శుభ్రమైన మందపాటి చీరలు ఈ రోజులలో ఫ్యాషనుగా నున్నవి. కాలేజి పిల్లలకు ఆమె చెప్పిన సలహా చాల బాగుంది.

శ్రీమతి ఎల్లేపెద్ది వరలక్ష్మీదేవి (ఏలూరు)

* * *

4—5—62 వనితావాణిలో జె. అన్నపూర్ణమ్మగారు (వితంతువులుకూడా) ఈరోజుల్లో సిల్కుచీరెలు ధరిస్తున్నారు అని రాయటం బాగాలేదు. వాళ్ళు స్త్రీజాతేనని మనం మరచిపోకూడదు. అటువంటి స్త్రీలకు పనికివచ్చే విషయాలురాసి, దారిచూపించక, దుఃఖపెట్టడం ఏమి బాగా లేదు. ఇంక వయం ! బట్టలతో ముగించారు. కూరలు వేసుకోవటం ఎందుకు; పచ్చడి మెతుకులు చాలక! అని అనలేదు.

కానూరు వరలక్ష్మమ్మూర్తి (నాగపూరు)

అల్లుళ్ళూ - అలుకిలూ

నిజంగా అల్లుడు దశమగ్రహంలాగానే పాలిస్తాడు. ఎటుతిరిగి అల్లుడికి చేయగలవరకు మర్యాద చేస్తారుకదా! మధ్యలో ఆదేబిరింపు (అధారిటి అంటారులెండి) ఎందుకు. అత్తింటిసొమ్ముకోసరం ఎందుకు అంతగా ఆశపడ్తారో ఈ అల్లుళ్ళు.

కుమారి శ్రీ లక్ష్మి, వై. మీనాక్షి (కావలి)

కొంతమంది అల్లుళ్ళు మామగారు ఇవ్వలేదని భార్యని బాధపెడ్తారు. ఇటుతండ్రిని అడుగలేక అటు భర్తబాధ పడలేక నలిగిపోతున్న మధ్యతరగతి ఇల్లాండ్రను చూస్తూనేడున్నాము.

జె. స్వరాజ్యలక్ష్మి, (గుంటూరు)

వంటలు

'గులాబ్ జాన్'

కావలసిన వస్తువులు

పాలు	...	మూప్పావు శేరు
పంచదార	...	200 గ్రాములు
మైదాపిండి	...	1 పెద్ద చెంచా
నేరు	...	2 పెద్దచంచాలు
కుంకుమపువ్వు....		ఒక చిటికె


పాలు చిక్కగా మరగబెట్టి పంచదారలో సగం కలిపిన తర్వాత బాగా గట్టిపడే వరకూ మరగబెట్టాలి. దిన్చి తినేసి మైదాపిండి కలపాలి. తర్వాత 'గులాబ్ జాన్' ఆకారం వచ్చేట్టు చేసుకోవాలి. మిగతా పంచదారను పాకంగా తయారుచేసి, కుంకుమపువ్వు చేర్చి ఉంచుకోవాలి. సెండిముద్దలు నేతిలో వేయించి పాకంలోనికి మార్చుకోవాలి. 'గులాబ్ జాన్' వడ్డించటానికి తయారు!

గమనిక

4-5-62 తేదీ సంచికలో 'మీవయస్సు ఎంత అనే వ్యాసం వ్రాసిన జయశ్రీగారి పూర్తిపేరు జయశ్రీ సారథి అని గమనించ ప్రార్థన.

ఎప్పుడూ ఇంతే—

శంకర్



డాక్టర్ రాజు

బొమ్మల కథ

దేవిక

28



వనితాలోకం

పరరాష్ట్రాలలో ఆంధ్రవనితలు

పంచాళి శుభరత్నం

పరరాష్ట్రము అంటే జ్ఞాపకమువచ్చింది. పూర్వము మా ఆయన ఒకసారి రైల్వేలో చిన్న స్టేషనుమాష్టరుగా, మా ఊరుకు 75 మైళ్ల దూరములో పని చేయడానికి ఆర్డర్లు వచ్చాయట. ఒక ఇంట్లో నిండుప్రాణముపోయిన మనిషిని పట్టుకుని ఏడ్చేటట్లు అంతమంది అతనిని పట్టుకు ఏడ్చారట. మరెందుకు కాదండోయ్! వాళ్లకు 75 మైళ్లదూరము అయిపోతారట. అలాంటిది ఇప్పుడు మన ఆంధ్రులు 75 మైళ్లు కాదుకదా, 750 మైళ్లు, ఇంకా 7,500 మైళ్లు దూరమైనసరే వెళ్లడానికి సిద్ధమే.

నాకుకూడా పూర్వులవలెనే ఒక్కొక్కప్పుడు అగే భావము కలుగుతుంది. ఇంతదూరములో ఉండి, తల్లితండ్రులను, అత్తమామలను విడిచి, ఇచ్చట యెంత సంపాదించినసరే, వాళ్లమొహం చూడడానికి వాచిపోయి, యేమి ఈ కర్మమా? అనిపిస్తుంది. కాని మావారు ఒకప్పుడు ఇది విని, "పిచ్చిపిల్లా! ఆ పల్లెలలో కొంతమంది రైతులు కూడా గంజినీరుత్రాగి తమ జీవితయాత్ర చాలి స్తారు. ఈ పట్నాలలో ఉండేవాళ్లకూడా కొంత మంది రాజభోగాలతో తమ జీవితయాత్ర చాలి స్తారు. కాని మానవుడై పుట్టినతరువాత లోక మంటే యేమిటి? లోకంలో యే యే వింతలున్నాయి అని తెలుసుకుని, సంతోషముతో జీవితం చాలిం చాలి" అని ఉపన్యాసాన్ని వేదాంతముతో కలుపుతూ ముగించారు.

ఇంతకీ, ఈ "భిలై" జీవితముగూర్చి కొంచెము వ్రాయాలని తలంచి, వేరేత్రోవ తొక్కినట్లు న్నాను. "ఈ భిలై" అంటే నానాజాతిసమితి అన్నిరకముల భాషలకు, మతస్థులకు కూడలి స్థలమా? అని అనిపిస్తుంది. మా క్వార్టరుకు ఒక ప్రక్క హిందీవారు, మరియొకప్రక్క మళయాళము వారు ఉంటూవున్నారు. దేవుని పుణ్యమా! అంటూ మా క్వార్టరుకు యెదురుగా ఒక తెలుగు కుటుం బముకూడా ఉంది. ఒకప్పుడు యేదో మాట్లా డుతూ, యెదురుగున్న తెలుగువాళ్లను "రండీ— కూర్చొని మాట్లాడుకుందాము" అని అన్నా. "మీరే రండి" అంటూ, ఆవిడ జవాబిచ్చారు. "మీరే రండి — రండి" అంటూ మాటలు దొర్లుతున్న సమయములో ఒక అధునాతనపు హిందీజంట మా ఇంటిముందు రోడ్డుమీదుగా పోతున్నవాళ్లు "చప్"న ఆగిపోయి, మా ఇంటికి వచ్చారు. వాళ్లు మా ఆయనదగ్గరకు వచ్చారుగాబోలునని, "ఏమం డోయ్! ఎవరో మీ గూర్చి వచ్చారు" అని అన్నా. ఆ హిందీఅతను మా ఆయనతో మొహం యెర్ర కలువపువ్వులాపెట్టి, హిందీలో ఏదో చెప్పి వెళ్ళి పోయాడు. "ఏంటండి?" అని మా వారిని అడుగగా, "హిందీలో, "రండీ" అంటే "లంజ" అని అర్థము. మీ సంభాషణలో "రండీ—రండీ" అంటే వాళ్లను తిడుతున్నారని తలచి, వచ్చి నన్నడిగారు. దానికి నేను సమాధానము చెప్పానులే" అన్నారు. ఆ దినమునుంచి పీధితలుపుతీస్తే ఒట్టు.

ఇది, మన ఆంధ్రమహిళల పరరాష్ట్రములోని అవస్థ. ఆలాంటివి మనము వినడానికి వికృతార్థా లిచ్చే హిందీపదాలెన్నో ఉన్నాయిలెండి. అందుకే, హిందీలో ఒక సామెతఉన్నది. ఏక్ దేశ్ కా బోలీ, ఏక్ దేశ్ కా గాలీ" అంటే ఒకదేశపుభాష మరొక దేశపు తిట్టు" అని అర్థము. ఇచ్చటవాళ్ల భాషలు, ఆచారవ్యవహారములు అన్నియు మనకు వికృతము గానే ఉంటాయి. ఇచ్చట మళయాళపుస్త్రీలు ఇంట్లో ఉన్నంతసేపు (వాళ్ల మగవారు, పిల్ల లున్నసరే) లుంగీ, జాకట్టుతో ఉంటారు. కొబ్బరినూనె తాలింపులు వేసుకుంటారు. కొంత మంది హిందీవాళ్లు ఆవాలునూనె తాలింపు పెట్టుకొని వంటలు వండుకుంటారు. అందుకే మా ఆయన గారి స్నేహితులు నాకు, తనకు పండుగలలో భోజ నానికి రమ్మంటే ఆవేళ నేను (మందరగారి పెట్) తలనొప్పని ముసుగుతన్నేదాన్ని. ఇచ్చట క్వార్టర్సులో వంటగదికి యెదురుగా, స్నానాలగదికి ప్రక్కగా "లెట్రిన్లు" కట్టారు. మా బామ్మ అయితే ఈ ఆచార వ్యవహారములుచూచి, మూడుదినములుండలేక ట్రయినుకు టిక్కట్టుతీసి పారిపోయింది. మొదట నాకుకూడా యెబ్బెట్టుగా ఉన్నా, మా బామ్మగారిలా పారిపోలేకపోయాను యెందుకో!

తీరుబడికాలములో మా ఇంటిప్రక్క హిందీ ఆవిడ మా క్వార్టరుకువచ్చి ఆప్యాయతతో వంట, భోజనములు అయ్యాయా? అంటూ సైగతో అడి గేది. అప్పుడు నేను సైగతో చెప్పిన జవాబులు చిన్నప్పుడు చూచిన మూగసినిమాలు జ్ఞాపకము వచ్చేవి. తన మీసముమీద చేయివేసి, తన కింతమంది మగపిల్లలని, తను బొట్టు పెట్టుకున్నట్లు నటించి, తన కింతమంది ఆడపిల్లలని తన చేతివ్రేళ్లు చూపెడు తుండేదిది. హిందీస్త్రీ అయిన ఆమె నాకు ఇప్పుడు ఆప్తురాలు. ఇంతకీ తెలుసుకున్న విషయమేమంటే "తన వారు మంచిదైతే ఎదుటివారుకూడా మంచి వారే." అందుచే ఏలాటి భాషలనైనను, యేలాటి మనుష్యులనైననూ జయించవచ్చును.

ఇంకా ఇచ్చట మరికొన్ని అలవాట్లు, కట్టు, బొట్టుతీరు, వాళ్లు మన ఆంధ్రులను ఏ విధముగా చూస్తారు మొదలగునవి వ్రాయాలనిఉంది కాని, ఎడిటర్‌గారు "పరీక్ష విద్యార్థిముందు కూర్చొని టైము అయింది మరి వ్రాయడానికి వీల్లేదు అన్సి యన్‌విజిలేటరు" లాగున్నారు గాబోలు. ★

కేశ శృంగారమునకు తగిన హేర్ ఆయిల్



ప్రతీ రోజూ శిరస్సునకు నూనె పూసి ఇనికేటట్లు మర్దన చేయుటవల్ల భారతీయ పురుషుల కేశములు ఒత్తుగా పెరుగుటయు మరియు నలుపుగాను వుంటాయి.

నూనె ధారాళంగా మొదలంట చేరుచుండుటవల్ల శిరోజములు ఒత్తుగా పెరుగుతాయి. అందుచేతనే పుష్టియందుగల సహజసారమును హెచ్చించే నిమిత్తం వాడే నూనెను ఎన్నుకొనుటకు మానవునికి చాలాముఖ్యాంశం.

టాటావారి హేర్ ఆయిల్స్ మీ శిరోజములకు పోషక సారముల నిచ్చి, వాటిని ఒత్తుగా పెరుగుటకును, ఆరోగ్యముగా నుండుటకును సహాయ పడును. ఇవి కేశములకు ప్రకాశమునిచ్చి నున్నగా అణచివుంచుతాయి.

టాటావారి కోకొనట్ మరియు కేస్టర్ హేర్ ఆయిల్స్ మనోహరమైన పరిమళంగలవి. మూడు సైజులలో లభించుచున్నవి.

టాటావారి హేర్ ఆయిల్స్



THOY-11-TEL



జరిగిన కథ

ఐదు వాటాల లోగిలియిల్లుగలావిడ నరసమ్మగారు మనుమడు సూర్యానికి తల్లి తండ్రీతానే అయి పెంచింది. శంకరం గారు హెడ్గా ర్క్గా వున్న కంపెనీలో చేరిన సూర్యానికి ఆయనంటే గురి. ఆ ఐదు వాటాల లోగిలిలో రకరకాల కుటుంబాలున్నాయి. అందులో సాంబశివంలలితాంబా వాళ్ళ రాజ్యలక్ష్మికి నరసమ్మగారంటే చనువూ, భక్తీ. ఆపిల్లకి సూర్యం బావంటే పిచ్చీ, నిర్మలంటే స్నేహం. సాంబశివం గారికి గతం గాయం. సూర్యానికి నిర్మలంటే సానుభూతి. అదివరకు తెలియని మేనమామ జయరావు రాక, పరిచయం సూర్యానికి గతమంటే భయాందోళనలను కలిగిస్తుంది. నిర్మలకి ట్యుటోరియల్ కాలేజీలో అవమానం జరుగుతుంది. పైగా లోగిలిలో కుతూహలం పెరుగుతుంది. సూర్యం బామ్మని గతం గురించి అడుగుతాడు. ఆమె చెప్పదు. అతనిలో మనస్తాపాటు కలుగుతుంది.

21

నరసమ్మగారికి నిద్రపట్టలేదు. ఆమె తలపోసింది. సాకా పర్యశక్తులూ ఉడిగిపోయేయి. వీడిని ఇంతవాడిని చేసేను..... ఇక వీడిదగ్గర దాచవల్సింది ఏముంది....అన్నీ ఇక్కట్లేనూ వున్నాయి. ముళ్ళులూ, మర్మాలూ తనయింటా ఉన్నాయి..... వాటిని తలచుకుని తను కుమిలిపోయిందికాని, ఈ కలిని మారిన యుగంలో ఫర్వాలేదు. వీడికి తన తండ్రి గురించి తెలియడం అవసరం. నే నాయితో కన్నుమూసేకా, యేమో వాడు రాకూడదా?...

44-వ పేజీ చూడండి

చదువుల్రావు



హాయవాతా అద్భుతగాథ



మూలం: లాంగ్‌ఫెలో

అనుసరణ: పి. గణపతిశాస్త్రి

జరిగిన కథ

హాబిల్లి చిన్నారి భార్య నోకోమిస్ ముద్దులమనుమరాలు వెనోనా. పడమటిగాలి అనే తుంటరివాడు వెనోనాను మోసగించి మటుమాయమవుతాడు. వెనోనా హాయవాతాను కని దిగులుతో మరణిస్తుంది. నోకోమిస్ మనుమణ్ణి చేరదీస్తుంది. ఒకరోజు సాయంత్రం వాడికెక్కడనుంచో ఒకపాట వినిపిస్తుంది. నోకోమిస్ వాణ్ణి ఎత్తుకుని ఆ పాట వినవచ్చిన అడవి వైపు తీసుకుని వెడుతుంది. ఇంతలో ఒక పెద్దపులి వచ్చి నోకోమిస్ మీద దూకుతుంది. ఆమె ఎలాగో తప్పించుకుని బయటపడుతుంది కాని, హాయవాతా జాడ తెలియక దుఃఖిస్తుంది. కొన్నాళ్ళకు ఒక భూత వైద్యుడు చెప్పిన అమాకీ ఆధారంగా నోకోమిస్ మనుమణ్ణి తెచ్చుకొనడానికి బ్రహ్మరాక్షసి ఉన్న గుహకు వెడుతుంది. అక్కడ ఉయ్యాలలో నిద్రపోతున్న హాయవాతాను ఎత్తుకుని తీసుకువస్తుండగా నోకోమిస్‌ను ఒకదీపం అడ్డగిస్తుంది

నోకోమిస్ దాన్ని బ్రతిమాలుకుంటున్నట్లు నటిస్తూ అదను కనిపెట్టి ఉఫ్ అని ఊదేస్తుంది. దీపం గావుకేక పెట్టి ఆరిపోతుంది. నోకోమిస్ మనుమణ్ణి గుండె కదుముకుని రెండు అంగల్లో గుహ ద్వారం దగ్గరకు వెడుతుంది. ద్వారం అవతలవైపునఉన్న బ్రహ్మరాక్షసి నోకోమిస్ ఎందుకు వచ్చిందో కనుక్కొని మండిపడుతుంది. నోకోమిస్ హాయవాతాను దా... అప్పగించినట్లే అప్పగించి, మళ్లీ తీసుకుని రివ్వున పరుగు తీస్తుంది. రాక్షసి ఆమెను వెంబడిస్తుంది కాని నోకోమిస్ పఠిస్తున్న మంత్రప్రభావంవల్ల కొంతదూరం వెళ్లాక ఒకచోట కూలబడిపోయింది. నోకోమిస్ సురక్షితంగా తనభవంతికి చేరుకుంటుంది.


రాక్షసిపీడ వదలిన తరువాత అవ్వ, మనుమడు సుఖంగా ఉంటారు. హాయవాతా పెరిగి పెద్దవాడై వీరోచిత విద్యలన్నీ నేర్చుకుని ఆ ప్రాంతంలో అంతటి బలవంతుడు లేడని పేరు తెచ్చుకుంటాడు.

హాయవాతా ఒకనాటి సాయం కాలం గుడ్లగూబల కూతలు విని ంచాయి. ఎంతో దూరంనుంచి వినిపించే ఆ ధ్వనులు చెవినిపడగానే హాయవాతాగుండెల్లో గుబులు బయలుదేరింది! తొందరతొందరగా నోకోమిస్‌దగ్గిరికి వెళ్లి 'అవేమిటి అమ్మమ్మా! అలాగకూస్తున్నాయి?' అని అడిగాడు. నోకోమిస్ అవి గుడ్లగూబలనీ తమ స్వంతభాషలో ఏమేమో మాట్లాడుకుంటున్నాయనీ చెప్పింది.

ఆనాటినుంచి హాయవాతా అడివిలో ఉన్న పక్షుల భాషలు, పుట్టుపూర్వోత్తరాలు అన్నీ తెలుసుకొన్నాడు. అలాగే లేళ్లు, జింకలు, కుందేళ్లు, పెద్దపులులు, సింహాలు మొదలయిన మృగాలుండే ప్రదేశాలు, వాటి అనుపానులు, భాషలు అన్నీ తెలుసుకున్నాడు. అన్నదమ్ములతో మాట్లాడేటట్టు ఎంతో ఆత్మీయంగా వాటితో ప్రసంగించడం నేర్చుకున్నాడు.

నోకోమిస్ మేడకి అల్లంత దూరంలో 'ఇయాగూ' అని ఒక విచిత్రమయిన వ్యక్తి ఉన్నాడు. అతనికి వింతవింత కథ లెన్నెన్నో వచ్చును. ఎన్నో అత్యద్భుతవిచి

41-వ పేజీ చూడండి



నల్లి దండకము

శ్రీ మన్మహా నల్లినిన్ నాదు మంచంబునం గానకే నేను నిశ్చింత నిద్రా మహాదేవినిం జేరగా నీవు నావీపు రమ్యంబుగానెక్కి హృద్యంబుగాగుట్టి రక్తంబునుం ద్రావితే దేవి నేనేమి పాపంబునుం జేసితిన్ తల్లి నాపైన నీకింత కోపం బదేలా మహాసాధ్వి నన్నీ దినం బాదిగానైన బాధింపకే తల్లి నీ భక్తుడన్‌గాన నీపైన నందంబుగా దండకం బొక్కటూహించెదన్ కల్పవల్లీ! మహాతల్లి! నల్లీ! నినుం గొల్చువారింక సౌఖ్యాల నుయ్యాలలం దూగుచుం జక్కగా నుండరే! దేవి! మంచాలు కుర్చీలు బెంచీలు నీగోపురంబుల్ కదే యెర్రగా బుర్రగా సంఖ్య కోటాను కోట్లైన నీ పుత్రపౌత్రాది రత్నంబులం జూడ పాపంబు లుండంగ నెట్లోపునే! నీదు సంతాన భాగ్యంబునుం జూడగాలేక నీచుల్ భవత్సంతతిన్ జంప కోపంబుతో వారల న్నీవు భస్మంబుగాజేయవే! నిత్యమున్ కుర్చి బెంచీలలో నీకు వాసంబు గల్పించు పుణ్యాత్ములం గాఫి హోటళ్ళ పిక్చర్ల నిర్మాతలం జూడవే ప్రేమతో! నీ మహాత్మ్యంబునుం జక్కవర్ణింపలేనట్టి యల్పున్ ననున్ జూడు మా చల్లగా దేవి నల్లీమతల్లీ! మహాతల్లి కారుణ్యవల్లీ. నమస్తే నమస్తే నమస్తే నమః.

పి. వి. ఎస్. ఎన్. రావు (బందరు)

* * *

చెప్పలేను మరి!


నేనేకాని సినిమాలో హీరోనై
విలన్‌ని బ్యారేజీ మీదపెట్టి కొట్టి
నాయికను మ్యారేజి చేసికొని హాయిగ
ఉంటే
నాకోసం బ్యారేజీలెక్కి ఎంతమందివస్తారో
చెప్పలేను మరి!

* * *

నేనేకానొక ఫేమస్ రైటర్‌నై
అనేక రచనలు వ్రాసేసి
సన్మానాలతో సతమత మవుతుంటే
నాఎద ఎంత "బిజీ"గా వుంటుందో
చెప్పలేను మరి!

రమణ్ (కాకినాడ)

* * *



దేనికదే!

ఈరోజు పోస్టు చూడగా [illegible] పోయిన ప్రాణం లేచివచ్చింది. కా[illegible] 'ఉత్తరాలు' చూడగనే తలనొప్పి[illegible] వేసింది. వెంటనే "మంచికాఫీ" తి[illegible] కొన్నాను. భలే హుషారుకలిగి[illegible] "చదువులాపు" తో కబుర్లాడాను చేతిలోని పావురంతో వున్న జానకి[illegible] చూసి "సరాగమాల"లోని రాగ[illegible] లాపన చేశాను. కాసేపలా "పడ[illegible] ప్రయాణంలో ప్రణయకలాపం[illegible] సాగించి "ప్రేమసమాజం" స్థాపి[illegible] చాను. కాని అంతలో "డాక్టర్[illegible] రాజు"గారు "మనమూ-మన దేవ[illegible] స్థితి"పై "విడీవిడని చిక్కులు" తెచ్చి[illegible] పెట్టారు. యువతినిగాబట్టి "యు[illegible] ప్రపంచాన్న"లా పరికిస్తూ "వనిత[illegible] వాణి" కెళ్ళి "అల్లుని అలుకలు[illegible] చూసి మన "వారఫలాలె"ల[illegible] వున్నాయో చూసుకుంటూ "సినిమా వార్తలు" ఏమైనా వుంట[illegible] యేమోనని "చిత్రసమీక్ష" చూసి[illegible] విసుగుపుట్టి "న్యూఢిల్లీ లేఖ" చూ[illegible] నీరుగారిపోతూ అలా "ఊమెన్[illegible] కార్టూన్" చూసుకుంటూ యి[illegible] రోజల్లా "హామేషా తమాషా" గ[illegible] గడిపాను సుమండీ! మెదడుక[illegible] మేతకై "గళ్ళనుడికట్టు" చూస్తూ[illegible] "పావులాకోసం" పాటుబడితే ప[illegible] లోని ప్రతిభ తెలుసుకోవచ్చు నను[illegible]

కొన్నాను సుమండి! మరండి ఇక వుంటా. టా! టా!

కుమారి పాతూరి సుమతి, (కూచిపూడి)

* * *

టెలివిజన్ వ్యాపారి ఓ పెద్దమనిషితో "అయ్యా! ఈ టెలివిజన్ సెట్టు ఈ హోటలులో పెట్టుకోవచ్చు. అలా మీట నొక్కారంటే, ఓ అందమైన అమ్మాయి మీముందుంటుందనుకోండి" అంటూ ఊదరపెట్టాడు.

ఆ పెద్దమనిషి తాపీగా విని "ఆమాత్రం భాగ్యం టెలివిజన్ సెట్ కొనకుండానే దక్కుతుందిలే!" అన్నాడు.

విజయ, (నెల్లూరు)

* * *

అసలు సంగతి

"మా అమ్మాయిని చేసుకోవాలని సంబర పడుతున్నావు బాగానే ఉంది కాని, నీ రాబడి ఎంతో చెప్పావు కాదేం?" కుటుంబరావుగారు ఆ యువకుణ్ణి నిర్మొహమాటంగా అడిగారు.

"ఏటా ఓ పదివేలు వస్తుందండీ." అతడు ముక్తసరిగా సమాధానం చెప్పాడు.

"అయితే సరే. దానికితోడు అమ్మాయికే నేనిచ్చే పొలం మీద మరో పదివేలు..."

"ఆ పదివేలు కలుపుకునే చెప్పాను మీకు" యువకుడు మధ్యలో అడ్డువచ్చి అసలు సంగతి నసిగాడు.

మనిమాల (మద్రాసు)


* * *

వైమానిక దళానికి అభ్యర్థుల్ని ఎన్నుకునేందుకు ఒక పోటీ పరీక్ష పెట్టారు. పరీక్షా పత్రంలో ఒక ప్రశ్న ఇలా వుంది: "నువ్వు నడుపుతున్న విమానం వెనుక సీటులో ఉన్న ప్రధానమంత్రి జారి క్రింద పడితే ఏం చేస్తావ్?

ఈ ప్రశ్నకు రకరకాల సమాధానాలు వచ్చాయి. జారిపోతున్న ప్రధానమంత్రిని పట్టుకుంటానని ఒకరు, ఆత్మహత్య చేసుకుంటానని మరొకరు, ఇలాగే ఎవరికితోచినట్టు వాళ్లు రాశారు.

అసలు రాయవలసిన సమాధానం ఇది: వెనకసీటులో బరువు హఠాత్తుగా తగ్గిపోయినప్పుడు, విమానం ఒక వైపుకు ఒరిగిపోకుండా జాగ్రత్త పడాలి.

టి. నరసింహారావు, (అనంతపురం) ★





దైవజ్ఞపాతూరి శ్రీరామమూర్తి

8-6-1962 శుక్రవారము మొదలు
14-6-1962 గురువారము వరకు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

ఈశ్వరానుగ్రహం బాగున్న సమయం. ఖర్చు చేసిన డబ్బుకు ప్రయోజనం కనుపిస్తుంది. ఎప్పుడూ పదిమంది మంచివారి స్నేహము, వృత్తికి సంబంధించిన పనులలో అనుకూలత లభిస్తవి. మిమ్ములను అనుసరిస్తున్నవారిలో ఒకరిద్దరు తమ అభిప్రాయాన్ని మార్చుకొంటారు. మీకు రావలసిన ధనం సకాలంలో వస్తుంది. విద్యార్థులకు ప్రోత్సాహం లభిస్తుంది. వ్యవహారరంగంలో పోటీని నిగ్రహించుకొని నిలబడగల అవకాశాలు, మానసికంగా ధైర్యము లభిస్తవి. సాధారణంగా ఆహారవిహారాలలో కలిగే మార్పులవల్ల సుఖం లోపించవచ్చు. ఈ సమయంలో ఫలితం చేతికి అందేవరకూ ఆందోళనగా ఉంటుంది. కాని, ఏవిధమైన లోపము రాదు. బంధువులకు సలహా చెప్పడమువంటి విషయాలలో ముందుజాగ్రత్త అవసరం.

*　　*　　*

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ధనము, గౌరవము బాగానే ఉంటవి అయితే ఎదుటివారి పొగడ్తలకు మోసపోకుండా జాగ్రత్త పడటం అవసరం. శుభ సంతోష కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరుతవి. వృత్తిలో మీరు అనుకొన్నంత విశేషం కనుపించకపోయినా అనుభవము, మనశ్శాంతి లభిస్తవి. క్రొత్తపనులను గురించిన నిర్ణయాలు సులభంగా చేస్తారు. ప్రయాణాలు వాయిదావేసుకొనవలసి వస్తుంది. డబ్బుకు సంబంధించిన లావాదేవీలలో లెక్కపొరపొట్లు వస్తూ ఉంటవి. స్వల్పకారణాలకుకూడా అకస్మాత్తుగా ఉద్రేకం వస్తూ ఉంటుంది. వారాంతంలో ఆదాయం పెరుగుతుంది. కుటుంబంలోని వారికి అనారోగ్యం చేస్తుంది. పడమరదిక్కునుంచి లాభవార్తలు వింటారు.

గ్రహ స్థితి

మేషంలో అంగారకుడు, వృషభంలో సూర్య బుధులు, మిధున కర్కాటకాలలో శుక్రుడు, కర్కాటకంలో రాహువు, మకరంలో శని కేతువులు, కుంభంలో గురువు, కర్కాటక సింహ కన్య తులలలో చంద్రుడు.

*　　*　　*

మిధునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

తోటివారిని సంప్రదించుకొంటు జాగ్రత్తగా వ్యవహారాలను సాగించగలుగుతారు. మీరు చేసిన ఆలోచనలన్నీ ఫలించవు. కాని, జరిగినంతవరకు ఫలితం బాగా ఉంటుంది. రాజకీయాలలో వచ్చిన చిక్కులు తొలగిపోయి మీమాట చలామణి అవుతుంది. స్థిరాస్తులమీదా, భారీయంత్రాలు మొదలయినవాటిమీదా డబ్బును వినియోగించటం జరుగుతుంది. మీ క్రిందిహోదాలో ఉండే మనుష్యులతో కీచులాటలు వస్తవి. విలాస, వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉత్తరదిక్కునుంచి లాభవార్తలు తెలుస్తవి. వారం రెండవభాగంలో ముందు వెనుకలు ఆలోచించకుండా ఇతరులకు మాట ఇచ్చి బాధపడవలసివస్తుంది.

*　　*　　*

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

బాహ్యవిషయాలలో ఉత్తమ కాలం. అధికారం పెరుగుతుంది ఎక్కడికి వెళ్లినా గౌరవం లభిస్తుంది. తరచు ఏదో ఒక అసౌఖ్యం కనుపిస్తూ ఉంటుంది. తలవనితలంపుగా శుభవార్తలు తెలుస్తవి. ప్రయాసపడి స్నేహితులకు సహాయం చేయగలుగుతారు. మీ మంచితనాన్ని ఆధారం చేసుకొని తమపని సాధించుకొనేవా రుంటారు. క్రొత్తవారితో ఒప్పందాలు కుదుర్చుకొనటం, భారీగా పెట్టుబడి పెట్టి క్రొత్త వ్యాపారాలు ఆరంభించటం ఇవి సలక్షణంగా జరుగుతవి. నరముల బలహీనతవల్ల బాధ కనుపిస్తుంది. పిల్లల మూలంగా ఖర్చులు పెరుగుతవి.

*　　*　　*

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

స్వశక్తితో బాగా ప్రకాశించతగిన సమయం. అంతరంగంలో ఉంటున్న ఆందోళన తగ్గిపోతుంది. ఇంతకుముందు కాదనుకొన్నవారితోనే తిరిగి లావాదేవీలు ఆరంభిస్తారు. కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండదు. ఎదురుచూస్తున్న వార్తలు అనుకూలంగా తెలుస్తవి. ఈసమయంలో డబ్బుయొక్క అవసరం పెరగవచ్చు. వ్యవహారవిషయాలలో రాజీమార్గాన్ని అనుసరించటంవల్ల సుఖము, ధనము పొందగలుగుతారు. వృత్తి ఉద్యోగాలలో రహస్యం అవసరం. దూర ప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రులు మీ మాటను గౌరవిస్తారు.

*　　*　　*

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా)

తరచు సందేహాలు వస్తూ ఉంటవి. డబ్బు ఖర్చు పెట్టి ఆరంభించిన పనులు మధ్యలో నిలుపవలసి వస్తుంది. అదృష్టవశాత్తు వృత్తిలో మంచి మార్పులు వస్తవి. ఒకరిద్దరు స్నేహితులు అనవసరవిషయాలతో మిమ్ములను చీకాకుపరుస్తారు. అధికారులవల్ల మాట రాకుండా చూచుకొనవలసిన సమయం. మొత్తంమీద ధనవిషయంలో చిక్కురాకుండా సర్దుబాటు చేసుకోగలుగుతారు. పిల్లలమూలంగా ఖర్చులు అధికం అవుతవి. వారాంతంలో కష్టవార్తలు తెలుస్తవి. బాధ్యతగల పనులలో ప్రవేశించతగిన సమయం కాదు.

* * *

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఓర్పుతో మీ ధర్మాన్ని నిర్వహించవలసిన సమయం. వృత్తిలో పోటీ, ఇతరులవల్ల మోసము తరచు కనుపిస్తుంటవి. మంచి మాట్లాడినా వ్యతిరేకం అవుతూ ఉంటుంది. ధనవృద్ధితోబాటు కార్యభారంకూడా పెరుగుతూ వస్తుంది. సంఘంలో పలుకుబడి వృద్ధి అవుతుంది. కుటుంబంలో మామూలుగా చేస్తున్న పనులుకూడా చికాకును కలిగిస్తవి. తీర్థయాత్రలవంటి పుణ్యకార్యాలు అనుకూలిస్తవి. విద్యా, వినోద విషయాలలో కొంతవరకు ప్రోత్సాహం లభిస్తుంది. యంత్రకార్యాలు, ఆయుధాలు ఉపయోగించటం మొదలయిన విషయాలలో జాగ్రత్త అవసరం. ప్రతి పని ఒకటికి రెండుసార్లు ప్రయత్నించవలసివస్తూ ఉంటుంది.

* * *

వృశ్చికం :

(విశాఖ 4—వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

మీ పనులు అన్నీ ఒకదారికి వస్తవి. ప్రయాణాలు చేస్తారు. అంచనాకుమించిన ఖర్చులు. మీ అశ్రద్ధవల్ల అనారోగ్యం చేయగల సమయం. కుటుంబంలో శాంతి, సుఖము లభిస్తవి. బంధుమిత్రుల రాకపోక లెక్కువ. ముందు ఎప్పుడో ఆరంభమైన సమస్యలు, తగాదాలు ఈ సమయంలో తీరిపోతవి. తరచు విలువగల వస్తువులు పోగొట్టుకుంటారు. వృత్తిఉద్యోగాలలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఒకప్రక్క శుభసూచనలు కనిపిస్తున్నా కారణం తెలియని ఆందోళనమాత్రం మిమ్ములను వేధిస్తూ ఉంటుంది.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

గతవారంకన్నా మీ స్థితి చాలా బాగుంటుంది. ఏ సమయంలో జరుపవలసిన పనిని ఆ సమయంలో నిర్వర్తించగలుగుతారు. అన్ని రకాలవారికి సంతృప్తికలిగేటట్లుగా నచ్చచెప్పగలుగుతారు. పిల్లలమూలంగా సుఖము, సంతోషము లభిస్తవి. భాగస్తులవంటివారితో తగాదాలు రాగల అవకాశాలున్నవి. ఎదురుచూడని మార్గాలలో ధనలాభం కనిపిస్తుంది. చట్టావ్యాపారంవంటి సాహసకార్యాలమీద ఆశ పెట్టుకోవద్దు. కుటుంబంలో శుభసంతోషాలవల్ల ఖర్చులు పెరుగుతవి. వారాంతంలో గౌరవప్రాప్తి, సంఘంలో ఘనమైన పనులను సాధించగలుగుతారు.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

పరిస్థితులు ఎలా ఉన్నా ధైర్యంతో ముందుకు పోగలుగుతారు. ధనసంబంధమైన చిక్కులు తొలగిపోతవి. సాటివారితో చేసిన ఆలోచనలు ఒక రూపానికి వస్తవి. తలవనితలంపుగా కష్టవార్తలు తెలియవచ్చు. వృత్తిలో మీ సందేహాలు తొలగిపోయి నిర్భయంగా ఒక పద్ధతిని అనుసరించగలుగుతారు. ఇతరుల మాటలలో గాని, పనులలో గాని జోక్యం పెట్టుకొనతగిన సమయంకాదు. వారం రెండవభాగంలో విశ్రాంతి లభిస్తుంది. ప్రతి విషయము మరొకరు జ్ఞాపకంచేస్తూ ఉండవలసిన అవసరం కలుగుతుంది. విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు సాగవు.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఏవిషయంలోనూ కొరత ఉండదు. గ్రంథపఠనం, విద్యావ్యాసంగం మొదలయినవి బాగా సాగుతవి వృత్తిలో ప్రశాంతత, ఇతరుల ప్రోత్సాహము లభిస్తవి. కొన్నిసమయాలలో మీ సందేహాలను తొలగించి కార్యం నిర్వహించగల స్నేహితులు లభిస్తారు. కోర్టు కచేరీలలో మీ మాట చెలామణి అవుతుంది. శుభసంతోషాలతో కాలం గడుస్తుంది. బంధువులవల్ల నిష్ఠురాలు వస్తవి. మీ అజాగ్రత్తవల్ల వస్తువులు నష్టపోతారు. ముందుగా శ్రమచేసి ఫలితంనిమిత్తం ఎదురుచూడవలసిరావటంవల్ల చికాకు కలుగుతుంది.

* * *

—ఈ వారము ధరలు—

బంగారుధర ఈవారం రెండవభాగంలో తేజీ వస్తుంది. వెండిధర గతవారంమాదిరిగానే ఉంటుంది. పసుపుధరలో మందీ రాగల అవకాశా లున్నవి. వేరుశనగపప్పు ధర 9, 10 తేదులలో మందీ వస్తుంది. నూనె ధర వారం చివరలో పెరుగుతుంది. నూవుల ధర మామూలుగానే ఉంటుంది. మిర్చి ధర బాగా పెరుగుతుంది. ధనియాలధరలో మందీసూచన లున్నవి. చింతపండుకు గిరాకీ వస్తుంది.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

ఎదటివారి మనస్సును గ్రహించి నడచుకొనవలసిన సమయం. ధారాళంగా డబ్బు వచ్చినా సుఖంమాత్రం తక్కువ. ఎదురుచూస్తున్న వార్తలు సకాలంలో వచ్చినా అనుకున్నంత ఉపయోగం ఉండదు. ఇతరుల మాటలు నమ్మి వ్యవహారరంగంలో నిర్లక్ష్యంగా ఉండవద్దు. ఎప్పటికప్పుడు కార్యభంగసూచనలు కనిపిస్తూ ఉంటవి. కాని, మొత్తంమీద సాధించగలుగుతారు. వృత్తిలో శ్రమ అధికంగా ఉంటుంది. కుటుంబంలోనివారితో అభిప్రాయభేదాలు రాగల అవకాశాలున్నవి. రుద్రాభిషేకం చేసుకొనటంవల్ల వ్యవహారజయము, మనోధైర్యము లభిస్తవి.

★

లక్షలార్జించిన వర్తకుడు రాత్రింబగళ్ళు అలా కష్టపడి పని చేయుటం అందరికీ ఆశ్చర్యం కలిగించింది.

"మీరెందుకండీ ఈ శ్రమ! హాయిగా విశ్రాంతి తీసుకోక" డాక్టరుగారు అయాచితంగా సలహా పారేశాడు.

"మీ సలహా బాగానే ఉంది కాని, మరి మా ఆవిడ దుబారాకు అంతు ఎక్కడో తెలుసుకునేదెట్లా?" వర్తకుడు తన సందేహం బయటపెట్టాడు.

ప్రమీలారాణి, (నెల్లూరు)

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది!





రోజంతా హాయిగా వుండేటందుకు

హిమాలయా బుకే

టాల్కం పౌడరు

పూల కౌగిటిలో సోలిపోండి .... స్నానం చేసినవెంటనే .... హిమాలయా బుకే టాల్కం పౌడరు వాడితే .... అప్పుడే స్నానం చేసిన తాజాతనం రోజంతా మీతో వుంటుంది .... దాని సువాసన మిమ్మ వీడదు. కుటుంబంలో అందరికీ ఇది అత్యుత్తమ టాల్కం.

కుటుంబంలో అందరికీ ఇది అత్యుత్తమమైన టాల్కం

ఇపుడు సొగసైన కొత్త డబ్బాలో

లండన్‌లోని ఇరాస్‌మిక్ తరఫున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్‌చేత భారతదేశంలో తయారు చేయబడింది. HBP. 5-X52 TL

డా॥ గాలి బాలసుందరరావు

గత వ్యాసములలో జీవకణము ఒక చిన్న కర్మాగారమనీ, అందులో అతి సంక్లిష్ట కార్యక్రమము జరుగుతూ ఉంటుందనీ తెలుసుకున్నాము. కొన్ని రసాయనికవస్తువులు నీటిలో కరిగినప్పుడు అయానులుగా మారిపోతవనీ, వాటిలోనుండి విద్యుచ్ఛక్తి రాగితీగలోనుంచి ప్రవహించినట్లే అయానులద్వారా ప్రవహిస్తుందనీ తెలుసుకున్నాము. జీవకణము, రసాయనికవికృతులతో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసి ఆ శక్తితో తన సంక్లిష్ట కార్యక్రమమును నడిపించే చిన్న బేటరీవంటిదని చెప్పవచ్చును.

అణువు వెలుపలిభాగములలో ఉండే ఎలెక్ట్రానులు ఉండినందున, అణువులో స్వస్థత చెడి విద్యుచ్ఛక్తి ఒక అణువునుండి మరొక అణువుకు పోతుందని ఇదివరకే తెలుసుకున్నాము. అల్లాగే లవణముల (Salts) వంటి సంయుక్తవస్తువులలో అయానులు విద్యుచ్ఛక్తిని ప్రవహింపజేస్తవి. అయితే ఈ విద్యుత్ప్రవాహానికి ఒక పాజిటివు, ఒక నెగెటివు కావాలికదా ? అందుకు విద్యుచ్ఛక్తి కావాలికదా ? ఇవి జీవకణంలో ఎక్కడ ఎల్లా ఏర్పడుతున్నవో తెలుసుకోడం అవసరం.

టిష్యూఫ్లూయిడ్‌లో నానుతున్న జీవకణములలోకి రక్తంద్వారా వచ్చిన ఆహారపదార్థములూ, ప్రాణవాయువువంటి వస్తువులు అనేక రకములుగా జీవకణంలోకి మారిపోయి మళ్లీ బయటికి వస్తూ ఉంటవి.


ఉలిపిరికాగితానికి ఒకప్రక్కన చమురు అంటితే మరొక ప్రక్కకు ఆ చమురు ఇంకుతుంది. అందుకు ఉలిపిరి కాగితంలో ఈ చమురు కణములు దాటిపోగల సూక్ష్మరంధ్రములు ఉండడం ఒక కారణం. నైసర్గికంగానే వస్తు కణములమధ్య ఒకరకమైన ఆకర్షణ ఉండడం మరొక కారణం. సన్నని గాజుగొట్టం నీళ్ల గ్లాసులో ఉంచితే ఆ గాజుగొట్టంలో నీటిమట్టం గ్లాసులో ఉన్న నీటిమట్టానికన్నా అధికంగా ఉంటుంది. దీనిని "నాళికాలక్షణం" (Capillary Action) అనవచ్చును. జీవకణం పైపొరలో నుంచి కొన్నివస్తువులు ఈవిధంగా జీవకణంలో లోపలికి పోతవి.

ఉలిపిరికాగితానికి, జీవకణం పైపొరకూ రంధ్రములలో పోలిక ఉన్నా ఉలిపిరికాగితానికి లేని గుణం ఒకటి జీవకణం పైపొరకు ఉన్నది. అదే విచక్షణాగుణం.

ఒక పాత్రను జీవకణంపొరవంటి పొర రెండు భాగములుగా విభజించి, ఆ రెండుభాగములలోనూ సాంద్రతలలో వ్యత్యాసంఉన్న ద్రావణములను పోస్తే అధిద్రావణం లోపలికి అల్పద్రావణంలో ఉన్న నీరు, పొరద్వారా ప్రవహించి, కొంతసేపటికి రెండు ద్రావణములూ సమానము లవుతవి. ఉదాహరణంగా 8 ఔన్సుల నీటిలో నాలుగు తులముల ఉప్పు కరిగించి ఒక ద్రావణం తయారుచేశాము. మరొక గ్లాసులో 8 ఔన్సుల నీటిలో రెండు తులముల ఉప్పే కరిగించి మరొక ద్రావణం తయారుచేశాము. మొదటిది రెండవదానితో పోలిస్తే అధిద్రావణం అవుతుంది. ఇటువంటి 'బలభేదము' ఉన్న ద్రావణములు జీవకణం పైపొరవంటి పొరతో విభాగించబడినప్పుడు బలం ఎక్కువ ఉన్న ద్రావణంలోకి బలం తక్కువఉన్న ద్రావణంలో నీరు ప్రవహించి కొంతసేపటికి రెండు సమబలవంతము లవుతవి. ఈ సంఘటనను ఇంగ్లీషులో "ఆస్మొసిస్" అంటారు. ఈమాట "ఆస్మోస్" (Osmos) అన్న మాట నుంచి పుట్టింది. ఆస్మోస్ అంటే చలనహేతువైన తాకిడి. అంటే (Impulse) చలనమును ప్రేరేపించేది అని అర్థము. ఇక్కడ ద్రావణములలో ఉన్న వస్తువుల చలనానికి ఇది హేతువగుతున్నది. ఈ సంఘటన, శరీర కార్యక్రమంలో, జీవకణ కార్యక్రమంలో అతి ముఖ్యమయినది. సన్నిహితములయిన వస్తువులకు ఒకదానిలోనుండి మరొకదానిలోకి పోయే "వ్యాపన లక్షణం" (Diffusion) ఉన్నదని ఇదివరకే తెలుసుకున్నాము. కొన్ని పొరలకు అన్ని వస్తువులను సమానంగానే వ్యాపింపజేసే గుణం ఉంటుంది. కొన్నింటికి కొన్ని వస్తువులను మాత్రమే తమలో నుంచి వ్యాపింపజేసే గుణం ఉంటుంది. ఈ గుణమును "అర్ధవ్యాపన" అంటారు. (Semi—Permeability) జీవకణం పైపొర అర్ధవ్యాపన శక్తిగల పొర. ఈ అర్ధవ్యాపనకూడా ఒక విచక్షణ గుణంతో కూడినదే. నీటిలో యీదేవాడి శరీరంలో ఉన్న ద్రావణములు నీటికంటె అధిద్రావణములు. అందుచేత నీరు శరీరంలోకి పోయి శరీరం ఉబ్బిపోవాలికదా ? కాని ఆ శరీరం అల్లా ఉబ్బిపోదు. ఇక్కడ శరీరంలో ఉన్న జీవకణములపై పొరలు అర్ధవ్యాపనములైనా విచక్షణ ప్రదర్శించి నీటిని శరీరంలోకి పోనివ్వవు. కట్టెముక్కగానీ, ఒక శవం కానీ నీటిలో ఉంటే నీటిని పీల్చుకుని ఉబ్బిపోతుంది. కారణం శవశరీరంలో జీవకణముల పైపొరలకు ఈ విచక్షణశక్తి లేకపోవడమే. ఈ విచక్షణశక్తి ప్రాణశక్తికి లక్షణం. ప్రాణం పోగానే ఆ విచక్షణశక్తీ పోతుంది. రక్తనాళములలో ప్రవహించే రక్తం అనేక వస్తువులు కరిగి ఏర్పడ్డ అధిద్రావణము. టిష్యూ ఫ్లూయిడ్ కూడా, అనేక వస్తువుల కలయికతో యేర్పడిన ద్రావణమే. దాని ఆధిక్యతనుబట్టి అల్పత్వమునుబట్టీ రక్తంలో నుంచి పదార్థములు, టిష్యూఫ్లూయిడ్‌లోకీ దాని ద్వారా జీవకణములలోకీ పోవడం జరుగుతున్నది. అల్లాగే జీవకణంలోనుంచి టిష్యూఫ్లూయిడ్ ద్వారా వెయినులలోకి రావడమూ జరుగుతున్నది. అంటే అధిద్రావణంలో ఉన్న వస్తువులు అల్పద్రావణంలోఉన్న ద్రావణక వస్తువును (Solvent) కొంత శక్తితో తమలోకి గుంజుకుంటవన్నమాట. ఆ శక్తి ఒక పీడనశక్తి (Pressure). ఆశక్తిని "వ్యాపనశక్తి (Osmotic pressure) అంటారు. కేవలం ద్రావణీయత (Solubility) మీదనే యీ వస్తుచలనం ఆధారపడదు. తనకు విలువైన పదార్థములను జీవకణం తనలోనించి పోనీయదు. ఇక్కడే దాని విచక్షణశక్తి, వ్యక్తిత్వమూ, స్వతంత్రత ప్రదర్శితము లౌతున్నవి. వ్యాపనశక్తివలన నీటిలో కరిగే వస్తువులు జీవకణంలోనుంచి పరిసర ద్రవంలోకీ, పరిసరద్రవంలోనుంచి జీవకణంలోకీ పోతూవుంటవి. కాని శరీరంలో ఉండే వస్తువులన్నీ నీటిలో కరిగేవి కావు. కొవ్వుపదార్థములు నీటిలో కరగవు. అటువంటి పదార్థములు, జీవకణంపొర లోపలివైపున ఉండే కొవ్వుపొరలో కరగి ద్రావణీయత పొంది, తరవాత వ్యాపనశక్తివల్ల జీవకణంలోకి ప్రవేశిస్తవి. నీటికణములు, కొన్ని వాయుకణములు, కొన్ని వస్తుకణములు, జీవకణం పైపొరలో ఉన్న రంధ్రములలో నుంచి పోగలవైనా, ఆ పొరలోపలి కొవ్వు పూతలో కరగలేనికారణం చేత లోపలికిపోవు. జీవకణం పొరకు, ఈ గుణమే లేకపోతే దుర్గంధభూయిష్టములయిన ప్రదేశములలో పనిచేసేవారి శరీరరంధ్రములద్వారా వాయురూపంలో ఉన్న ఆ దుర్గంధ వస్తుకణములు ప్రవేశించి, శరీరాన్నే విషమయం చేయగలవు. కుండెడు నీరు బలవంతంగా తాగితే అదంతా జీవకణములలో ప్రవేశించి, శరీరం ఉబ్బిపోవచ్చు. కాని శరీరంలో నీరు తగ్గినప్పుడు దాహం వేస్తుంది. అప్పుడు శరీరానికి కావలసిన నీటిని జీవకణంపర తనలోనించి పోనిస్తుంది. అప్పుడు ఆ పొరలో కొవ్వు భాగం కుంచుకుని రంధ్రాలను పెద్దదిచేసి, ఆ నీటిని కావలసినంతవరకు పోని

—41 వ పేజీ చూడండి





వెండిమబ్బు

వెమోహన్ బస్సుదిగిన వెంట నే అ
చుట్టుముట్టారు.

"ఎక్కడికి వెళ్ళాలి? నేను తెస్తానుసా

మోహన్‌కు బస్సుప్రయాణం చాలా
ముందురోజు మైసూరునుండి కడూరు వెళ్ళి, అక
బస్సులో బయలుదేరి వచ్చాడు. చిక్‌మగళూ
అతనికి కొత్తఊళ్ళే. అందులోనూ ఎప్పుడు బ
కొంతదూరం వెళ్ళేసరికి కడుపులో త్రిప్పి వాంతిఅ
బస్సుప్రయాణమంటేనే భయపడేవాడు మోహ
విధిలేక కడూరునుండి చిక్‌మగళూరు వెళ్లాల్సి వచ్చి
బస్సుఎక్కి కిటికీదగ్గర కూర్చున్నాడు. కపుడులో త్రిప్పినప్పు
బయటికిపెట్టేవాడు. అతనిబాధ చూడలేక ప్రక్కనకూర్చు
తనదగ్గరున్న వక్కపొడి సీసానుండి కాస్తవక్కపొడితీసి, "ఇది
వేసుకోండి సార్. అంత బాధగా ఉండదు" అనా



వెండి మబ్బు

మోహన్ ఎప్పుడూ వక్కపొడి నోట్లోవేసుకున్న వాడుకాదు. ఇప్పుడు డొబాధ తట్టుకోలేక నసుగుతూనే వక్కపొడి నోట్లో వేసుకున్నాడు. కొంచెం బాధ తగ్గినట్లనిపించింది. అతడికి ఎప్పటికి ఊరు చేరుకుందామా అనిపిస్తూంది. ఇంత బాధలోనూ అతనికళ్ళు ప్రకృతిసౌందర్యాన్ని చూరగొంటూనే ఉన్నాయి. పచ్చనిచెట్లమధ్యనున్న ఎర్రని దుమ్ము రోడ్డు పోనుపోను పైకిపోతూఉండటం గమనిస్తూనే ఉన్నాడు. ఊరు ఇంకా నాలుగు ఫర్లాంగులు ఉందనగానే కాఫీగింజలు శుభ్రపరిచే కట్టడం కనిపించింది. "అమ్మయ్య! ఇంక వచ్చేశాము" అనుకున్నాడు. బజారుగుండావెళ్ళి బస్సు తన మామూలుస్థానంలో నిలిచింది. మోహన్ క్రిందికిదిగి, హాయిగా గాలి పీల్చకమునుపే కూలీగొడవ మొదలయింది.

మోహన్ కోపంతో, "నా సామాన్లేమీలేవు. ఉన్న ఒక్క సూటుకేసు నేనే పట్టుకుంటాను. అరవకండి" అన్నాడు.

"రెండణాలు ఇవ్వండిబాబూ! నేను తెస్తాను. ఎక్కడికి వెళ్ళాలి?" అన్నాడు.

"సద శివరావుగారి కాఫీ ప్లాంటేషన్‌కు వెళ్ళాలి. ఇక్కడనుంచి ఎన్ని మైళ్ళుంటుంది?"

"సుమారు ఏడెనిమిది మైళ్ళుంటుంది. టాక్సీ చేసుకొని వెడితే మంచిది."

"అంతదూరమా! ఏ రెండు మైళ్ళో ఉంటుందనుకున్నా. మళ్ళీ కార్లో కూర్చోవాలా?" అనుకున్నాడు మోహన్.

"జటకా చేసుకొని కూడా వెళ్ళవచ్చుసార్!" అన్నాడుకూలీ.

"అంతా ఒకటే జటకాలో ఎక్కువసేపు కుదుపులతో బాధపడేకంటె, టాక్సీయే నయం" అనుకున్నాడు మోహన్.

టాక్సీని కేకేసి కుదుర్చుకున్నాడు.

"మళ్ళీ మిమ్మల్ని వెనక్కి తీసుకురావాలా?" అన్నాడు డ్రైవర్.

"అక్కర్లేదు. నేను ఈరోజు అక్కడే ఉంటాను" అన్నాడు.

గొప్పవాళ్ళఇంటికి వెళ్ళేటప్పుడు ప్రయాణంలో రంగుమారిపోయిన గుడ్డలు వేసుకుని వెళ్ళటమా?" మోహన్ విసుగ్గా, తన గుడ్డలవైపు చూసుకొన్నాడు.

"కారు ఎక్కండి బాబు" అన్నాడు డ్రైవర్.

"గుడ్డలంతా మురికిగా ఉన్నాయి. ఇక్కడెక్కడన్నా బట్టలు మార్చుకోడానికి వీలుంటే....." అన్నాడు మోహన్.

డ్రైవర్‌నవ్వి, "రోడ్డు ఎలావుందో మీకు తెలీదు బాబూ. అక్కడికివెళ్ళేటప్పటికి ఎర్రటిదుమ్ముతో స్నానమై పోదూ!" అన్నాడు.

"అంటే రోడ్డు బాగా లేదా?" అన్నాడు మోహన్.

"ఓమోస్తరుగాఉంది. వేరే గుడ్డలు వేసుకుంటే మట్టుకు తప్పక పాడవుతాయి."

మోహన్ ఇక గుడ్డలు మార్చేయోచన వదలుకొని, "కాఫీ తాగివస్తా" నని అక్కడేవున్న హోటల్‌కి వెళ్ళాడు.

ఆ కాఫీ తాగేసరికి అతనికి డోకు వచ్చింది.

"ఏం కాఫీఅయ్యా ఇది? ఇక్కడివాళ్ళకు కాఫీ పండించటం తెలుసేగాని, కాఫీ చేయటం చేత గాదల్లేఉంది" అంటూ సర్వర్‌ని కసురుకున్నాడు. సర్వర్ నవ్వి, ఊరుకున్నాడు. అసలే చిరాగ్గా ఉన్న మోహనుడు నీళ్ళకాఫీతో మరింత చికాగ్గా బయటి కొచ్చాడు.

కారు బయల్దేరింది. రెండుమైళ్ళు పోగానే జన సంచారం తగ్గింది.

"కొండకు వెళ్ళరా బాబూ?"

"ఏ కొండ?"

"అదే కనిపిస్తోంది చూడండి. ముళ్ళయ్యన గిరి"

"ఆకొండేనా? నాకు ఇక్కడికే కనిపిస్తోంది. అంతే చాల్లే."

"అయితే మీరు కొండ చూడడానికివచ్చినవారు కాదన్నమాట" డ్రైవర్ నవ్వుతూ అన్నాడు.

"మా ఊళ్ళోనూ కొండ ఉందిగా. కొండచూడ టానికి ఇంతదూరం, ఇంత అవస్థపడి రావాలా!"

"మీఊళ్ళోవుండేది చాముండికొండకదూ! అదెక్కడ, ఇదెక్కడ? సూర్యుడిముందు దీపిటీలాగ!"

డ్రైవర్ స్వాభిమానాన్ని మెచ్చుకున్నాడు మోహన్. తల, గుడ్డలు అంతటా ఎర్రటిదుమ్ము క్రమ్ముకుంటూ ఉంది.

ఐదు మైళ్ళు వెళ్ళాక ఒక్కటొక్కటిగా కాఫీ తోటలు కన్పించసాగాయి.

"ఇది వీరభద్రయ్యగారి తోట."

"ఇది మల్లయ్యగారి తోట."

డ్రైవర్ చెప్పుకుపోతున్నాడు.

మోహనుడికి ఆ విషయాలేమీ పట్టలేదు. "ఎప్పటికి వాళ్ళిల్లుచేరి, వేన్నీళ్ళతో స్నానంచేసి విశ్రాంతి తీసుకుంటానా' అనుకుంటున్నాడు. కొండమీదగా పోతున్న వంకర దోవగాని, ఎదురుగా అచలంగా నిల్చిఉన్న ధీర గంభీరమైన కొండవైపు గాని పచ్చపీతాంబరం కట్టుకున్న వనదేవినికాని అతను చూడటంలేదు.

సౌందర్యానికి మారుపోని జ్ఞానిలాగా దుమ్ము ప్రవాహానికి భయపడి, జేబురుమాలుతో గట్టిగా ముక్కు మూసుకొని సీటువెనక్కి చేరగిలబడ్డాడు మోహన్.

అద్దంలో మోహన్‌నిచూసి, అతని ముఖభావాన్ని గ్రహించిన డ్రైవర్, ఇంకేం ఫరవాలేదన్నట్టుగా, "ఇక రెండుమైళ్ళుంటుందిబాబూ 'వెండిమబ్బు'

"వెండిమబ్బు" సంగతేమిటోగాని, ఈ దుమ్ము మబ్బుకి తట్టుకోలేకుండా ఉన్నాను."

డ్రైవర్ నవ్వుతూ,

"ఈ ప్రాంతాల్లో 'వెండిమబ్బు' లాంటితోట మరొకటి లేదనుకోండి. తోటలంటే అదే తోట. ఒకటికాదు, రెండుకాదు. మూటవనభై ఎకరాలు న్నాయి. తోటలోనే రాజప్రాసాదం లాంటి ఇల్లు కట్టించారు. ఆయన మీకేమవుతారు బాబూ! చుట్టాలా?"

"ఉహుం. కాదు. మా స్వజనులు అంతే! ఏదో సహాయంకోసం వచ్చాను. మా తండ్రిస్నేహితులు వీరి స్నేహితులట. ఓ ఉత్తరం ఇచ్చారు......"

అంటూ మాట పూర్తిచేయకుండానే వెనక్కి చేరగిలపడ్డాడు మోహన్.

"నేను వచ్చినపని జరిగితే ఎంత బాగుంటుంది! పై చదువులకు అమెరికా! స్కాలర్‌షిప్‌తో చదువు పూర్తిచేసి, చేతినిండా డబ్బు దొరికేపని......!"

"చూడండి బాబూ! ఇక్కడనుంచే సదాశివరావు గారితోట మొదలు. ఈతోటలో ఆయన రూపాయలు చల్లి, బంగారం పండిస్తున్నారు. కొందరు మలయాళంనుండి ఎవరో మంత్రగాడువచ్చి, కాఫీ పిళ్ళలోని విత్తనాలను వజ్రాలు, కెంపులుగా మార్చడం నేర్పాడనీ, అందుకే వాళ్ళంత శ్రీమంతులుగా ఉన్నారనీ చెబుతారు."

ఆ మాట విని నవ్వాడు మోహన్.

"ఎందుకుబాబూ నవ్వుతారు? నా మాటల్లో నమ్మకం లేదా?"

"అది కాదు. ప్రజల నమ్మకంచూసి నవ్వాను. వాళ్ళు ఇంకా ఏం చెపుతారు?"

మోహనుడి మాటల్లోని వ్యంగ్యాన్ని గ్రహించలేదు డ్రైవర్. ఉత్సాహంగా చెప్పుకుపోతున్నాడు.

"రావుగారు తాము నేర్చుకున్న విద్యను కూతురుకుకూడా నేర్పారట. ఇప్పుడా పిల్లగూడా...."

"ఏం! కొడుకుకు నేర్పలేదా?"

"ఉంటే కూతురుకు నేర్పవలసిన అవసరమేముంది బాబూ? ఉన్నదల్లా ఒక్కకూతురు. ఆ అమ్మాయిని చేపట్టేవా డెంత అదృష్టవంతుడో మరి!"

"ఆ అమ్మాయి కింకా పెళ్ళికాలేదేమిటి?" మోహనుడు కుతూహలంతో అడిగాడు.

"లేదు. చిక్కమగళూరు కాన్వెంటులో ఉండి చదువుకుంది. అక్కడ చదువు అయిపోయిందనుకుంటాను. ఇపుడా పిల్ల కూడా ఇంట్లోనే ఉంది."

"వాళ్ళింటి సంగతంతా బాగా తెలుసా నీకు?" అంటూ నవ్వాడు మోహనుడు.

"ఏభై ఏళ్ళుగా ఈ ఊరిలో ఉన్నాను. ఆమాత్రం తెలియదా బాబూ? ఈ చిక్కమగళూరు ప్రాంతంలో నాకు తెలియనివారే లేరనుకోండి!" కాస్త గర్వంగానే చెప్పాడు డ్రైవర్.

"రావుగారి చేతనైనంతవరకూ ఫరవాలేదు. తరువాత తోట ఎవరు చూసుకొంటారు?"

"కూతురుందిగా!"

"ఉంటేమాత్రం పెళ్ళయ్యాక ఈ అడివిలోనే కూర్చుంటుందా! భర్తవెంట వెళ్ళిపోదూ?"

"అయ్యో! ఆ సంగతేమి చెప్తారు? తండ్రిలాగానే కూతురుకికూడ తోట అంటె ప్రాణం. అది రక్తంలోనే ఉందేమోబాబూ! అస్తమానం కత్తి పట్టుకొని తిరుగుతూ ఉంటుందిట!"

"చాముండేశ్వరి అవతారమన్నమాట!" నవ్వాడు మోహన్.

"ఆహా! అలాకాదు తోట ఇంట్లోపుట్టి, తోట గాలిలో పెరిగి, ఆతోటనీళ్ళుతాగి పెరిగిన పిల్లవాళ్ళకు కొండ నీడ నిచ్చే తల్లయితే తోట గడించే తండ్రి. తల్లిమీదఉండే ప్రేమ కొండమీదఉంది. తండ్రిమీద గల వాత్సల్యం తోటమీదఉంది."

"మీ చిక్కమగళూరు వారంతా ఇంత బాగా మాట్లాడగలరా ఏమిటి? ఏమో అనుకున్నాను.

ని కార్లో కూడా వాళ్ళింటివాళ్ళు ఎప్పుడైనా....."

"నా కార్లో ఎందుకువస్తారు బాబూ? వాళ్ళకో పక్కటికారుంది. డ్రైవరున్నాడు...అదిగో చూడండి. బోర్డు కనిపిస్తోంది. అదే 'వెండిమబ్బు.'

మోహనుడు వంగి బోర్డువైపు చూశాడు.

పచ్చటి సింహద్వారానికి తెల్లటి తోరణంలాగ అలంకారప్రాయంగాఉన్న బోర్డుమీద నల్లటి అక్షరాలతో "వెండిమబ్బు" అని చెక్కారు.

రెండడుగులు ముందుకు వెయ్యగానే పచ్చని పచ్చికమధ్య మెరుస్తున్న వజ్రంలాగ కనిపించింది భవ్యమైన మహలు.

ఇంటివెనుకభాగంలో రక్షాదేవతలాగ నిలిచింది ధీర, గంభీర, అచలమైన ముళ్ళయనగిరి. కొండ వాను కొని పడుకున్నట్టుగా ఉంది ఇల్లు.

ఇంటి ముందు వెళ్ళి నిలచింది కారు. డ్రైవరు రెండుమార్లు హారన్ వేశాడు. ఇంట్లోనుండి కాస్త వయస్సుమళ్ళిన వ్యక్తి ఒకడు బయటకు వచ్చి, మెట్లమీద నిలబడి, "ఎవరది?" అన్నాడు.

మోహనుడిపరంగా డ్రైవర్ జవాబిచ్చాడు.

"ఎవరో అయ్యగార్ని వెతుక్కుంటూ వచ్చారు."

"ఆయన లేరు. విత్తనాలు తేవటానికి బాళె హొన్నూరు వెళ్ళారు."

మోహనుడు నిరాశతో క్రుంగిపోయాడు.

"అమ్మగారు?"

"బ్యాంకునుండి డబ్బు తేవటానికి చిక్కమగళూరు వెళ్ళారు."

"ఎప్పుడొస్తారు?" నిరాశతోనే అడిగాడు మోహన్.

"అమ్మగారు సాయంకాలం వచ్చేస్తారు. అయ్యగారు ఎప్పుడొస్తారో చెప్పలేము" అంటూ మోహనుడి చేతిలోని సూట్‌కేస్ చూసి.

"మరేం ఫరవాలేదు. చిన్నమ్మగారున్నారు. మీరు లోపలికిరండి. అయ్యగారు రేపేవచ్చినా రావచ్చు. మీ రెక్కడనుండి వచ్చారు?"

"మైసూరునుండి. ఒక్క ఉత్తరముక్కరాసి వస్తే బాగుండేదేమో! రావుగారి స్నేహితులు రామారావుగారు పంపించారు. నన్ను......" సంతోషంగా ఆహ్వానించాడు ఆ వ్యక్తి.

"రావుగారు, అమ్మగారు లేరంటున్నారుగా అనవసరంగా నేనెందుకు ఉండటం......" సంశయిస్తూనే అన్నాడు మోహన్.

"అలా అనకండి. చిన్నమ్మగా రున్నారు. ఆమె ఉంటే రావుగారు, అమ్మగారు ఉన్నట్టే మాకంతా."

"అయితే ఆమెతో చెప్పి నేను వెడతాను. మళ్ళీ రేపో ఎల్లుండో రావచ్చు."

ఇంట్లోనుండి వస్తున్న పనిమనిషిని పిలచి,ఆయన, "చిన్నమ్మగా రేరి? కాస్త పిలు" అన్నాడు.

"తోటలోకి వెళ్ళారుగా."

"భోజనానికి కూడా రాలేదేమిటి?"

"లేదు. ప్రొద్దున్న కత్తిపట్టుకుని వెళ్ళినవారు ఇంకా రాలేదు."

"అదొక పిచ్చిపిల్ల" అన్నా డతడు ప్రేమగా. వాత్సల్యపూరితమైన అతని కళ్ళు మెరిశాయి.

"నంజీ! నువ్వు వెళ్ళి ఆమెను తీసుకొనిరా."

"ఒద్దు. మనమే అక్కడికి వెడదాం పదండి" మోహనుడన్నాడు.

వెండిమబ్బు

"మీరు ప్రయాణంచేత బాగా అలసిపోయారు"

"ఫరవాలేదు" అంటూ మోహనుడు డ్రైవరుతో, "నువ్వు ఇక్కడే ఉండు. నేను ఇపుడే వచ్చేస్తాను" అని ఆయనతో బయల్దేరాడు.

"మీ రెవరో తెలియలేదు?" అన్నాడు మోహన్.

"నేను ఇక్కడ గుమాస్తాని. రావుగారి డబ్బు వ్యవహారమంతా నేనే చూస్తూ ఉంటాను. ఇరవయి సంవత్సరాలుగా నే నిక్కడే ఉన్నాను. నేను వచ్చిన రెండేళ్ళకు ఇందిర పుట్టింది."

"ఇందిర ఎవరు?"

"చిన్నమ్మగారు. నేనూ ఈ ఇంట్లో ఒకణ్ణిగా అయిపోయాను చూడండి. ఇదేదో ఋణానుబంధం కాకపోతే....అంటూ అక్కడే పంపులో నీళ్ళుపడుతున్న కూలితో—

"మీ కింత డబ్బు ఎలా సంపాదించారు?"

"ఏముంది! ఒకరితో కలిసి వ్యాపారం చేశాను; నాకు అనుభవం ఉంది. అతడికి డబ్బుఉంది."

"సరే, సరే ఆ తరవాత?"

"ఆ తరువాత అతడికి అనుభవం దక్కింది; నాకు డబ్బు దక్కింది! అంతే"

ఎ. రమేష్‌బాబు (ఆదోని)

"చిన్నమ్మగారేరి?" అన్నాడు. ఆమె చేత్తో ఒకవైపు చూపించింది. పుట్టయ్య సులువుగా దిబ్బలను ఎక్కి దిగుతూ, నడుస్తున్నాడు. ఇదంతా అలవాటులేని మోహనుడు అపుడపుడు జారిపడుతూ, లేస్తూ నడుస్తున్నాడు. మోహనుని అవస్థ గమనించిన పుట్టయ్య, "నా చేయి పట్టుకొని నడవండి" అన్నాడు.

"వద్దు" అన్నాడు మోహన్ తన కేదో అవమానం జరిగినట్లుగా.

"మీరంతా మైదానప్రదేశంలో ఉండేవాళ్ళు. ప్రభుత్వంవారు మీ కోసం తారురోడ్లు వేయించారు. మీరు సుఖపడటానికి పెట్టిపుట్టారు......" అంటూ ఉండగానే మోహన్ వెనక్కి జారాడు. పుట్టయ్య అతను పడకుండా పట్టుకొని,

"కాస్త నిమ్మళంగా రండి. ఇలా ఎక్కడం,దిగటం మీ కలవాటులేదు. అయినా మా ఇందిరలాగ ఎక్కడం, దిగటం మా కెవరికి చేతకాదు బాబూ! చిన్నపిల్లప్పటి నుంచి అంతే. తోటలోకి వెళ్ళిందంటే, నీటిలో పడిన చేపే! మళ్ళీ ఇంటికి తీసుకుని రావాలంటే తల ప్రాణం తోకకొచ్చేది. పట్టుకొనేందుకు పోతే లేడిపిల్లలా వెంగు వెంగున దూకి, తప్పించుకొనిపోయేది",

"ఒరే రంగా! అమ్మగా రేరిరా?" అన్నారు పుట్టయ్య.

"స్ప్రే చేస్తున్నచోట ఉన్నారు బాబూ!" అన్నాడా కూలీ.

"రోడ్ ఇంజిన్‌లాగా శబ్దం వస్తున్నవైపు తిరిగాడు పుట్టయ్య.

"అక్కడ పంపు కట్టేస్తున్న కూలీని, "ఎందుకురా పంపు కట్టేస్తున్నావు?" అని అడిగారు.

"చిన్నమ్మగారు చెప్పారు—'ఈ రోజు వర్షం వచ్చేలాగుంది. టాంకులోని నీళ్ళంతా అనవసరంగా పాడవ్వ'ని అందుకని కట్టేశానండి."

'చిన్నమ్మగారి అనుజ్ఞ లేకుండా ఈ తోటలో గాలికూడా వీచదేమో!' అనుకున్నాడు మోహనుడు.

మళ్ళీ ఒక దిబ్బ ఎక్కారు. వారికి సుమారు అర ఫర్లాంగుదూరంలో రోడ్డుఇంజిన్‌లాంటి యంత్రమొకటి శబ్దం చేస్తూ నిలబడిఉంది. అందులో ఖాకీ షర్టు, నిక్కరు, చినిగిన హేటు వేసుకున్నవ్యక్తి ఒకడు నిలుచున్నాడు. ఇంజన్ వెనకభాగంలోఉన్న ఏడు రబ్బరుగొట్టాలను ఏడుగురు మనుష్యులు చేతితో పట్టుకొని అందులోనుండి వస్తున్న మైలుతుత్తం, సున్నం, సల్ఫర్ కలసిన నీటిని కాఫీచెట్ల మీదకు చల్లుతున్నారు.

"ఏదో పనిచేయిస్తున్నట్టున్నారు. నేను వచ్చి ఆటంకం కలిగించిన ట్లవుతుందేమో!"

"ఏమీ లేదు. ట్రాక్టరులోంచి సున్నపునీళ్ళు వేయిస్తున్నారు కాఫీచెట్లకు. లేకపోతే 'బోరిల్' వచ్చేస్తుంది. ప్రతి ఒక్క ఆకుకూ, ఈ నీళ్ళు తగగాలాల్సిందే. ఈ పనులు చాల కష్టం బాబూ. కాని శ్రమకు తగిన ఫలితం ఉంటుంది."

చిన్న దిబ్బమీద, కానుగచెట్లనీడలో నడుస్తున్న వీళ్ళవైపు వీపుతిప్పి, సుమారు ఐదు అడుగులు పొడవుగానున్న అమ్మాయొకతె నిల్చున్నది. కట్టుకున్న తెల్లటి నూలుచీరెకొంగు గాలితో ఆటలాడుతూ ఉంది. చుట్టూ పనిచేస్తున్న ఆడవాళ్ళు కట్టుకున్నంత వెలగలచేరే కట్టుకున్నా, ఆమే "చిన్నమ్మగారు" అయిఉంటుందనుకున్నాడు మోహన్. కారణమేమిటంటే, ఆమె కట్టుకున్నచీరె మంచులా శుభ్రంగా ఉంది. తొడుక్కున్న జాకెట్ దూరాన కనిపించే కొండరంగులోఉంది. లేత ఆకాశపురంగులోనున్న చేనేతగుడ్డ ఆ చీరకు ఎంతో పొందికగాఉంది. నల్లటి పొడవైన జడ వీపుమీద అప్పుడప్పుడూ కదులుతూంది.

ఆమె చుట్టూ, ఎత్తుగా పచ్చటి గొడుగుల్లాగు నెమలిపింఛాల్లాగ పెరిగిన కాఫీచెట్లు, కానుగ నేరేడు చెట్ల నీడలో, సూర్య కిరణాలనుండి దూరమై తల్లిఒడిలో నిశ్చింతగా ఆడుకొనే బిడ్డలాగ పడుకొని ఉన్నాయి. చాలా ఎత్తుగా కాకుండా, అల్లుకుంటూ పెరిగిన రెమ్మ రెమ్మకూ పచ్చటికాయలు కనిపిస్తున్నాయి. కొండమీదినుండి వీచే పరిశుద్ధమైన గాలి, కొండ చరియలలోనుండి ప్రవహించే నిర్మలమైన నీరు వీటితో చెట్లు పుష్టిగా, ఆరోగ్యంగా ఉన్నాయి.

నీలంగాఉన్న కొండముందు, ఆకాశంలో తేలుతున్న తెల్లటి మబ్బులు, భూదేవత పరచిన పచ్చటి

వెండి మబ్బు

తివాసి, వీటిమధ్య శుభ్ర వస్త్రధారిణియై నిలచిన ఆ అమ్మాయి తపస్సుకోసం గిరికందరాలను ఆశ్రయించిన విరాగిణిలాగ కనిపించింది.

పుట్టయ్యగారిని, మోహనుణ్ణి చూసిన ఖాకీ నిక్కరు వేసుకొన్నతను ఇందిరతో ఏమో చెప్పాడు. వెంటనే వెనుదిరిగి రెండడుగులు ముందుకు వేసిందామె. కుడిచేతిని ఎండకు అడ్డంగా పెట్టుకొని, ఎడంచేతితో కత్తి పట్టుకొన్నది, పట్టుకొన్నట్టుగానే మరి రెండడుగులు ముందుకు వచ్చిందామె.

ఆమెను చూసినవెంటనే మోహనుడు చాలా నిరాశ చెందాడు. అందమైన పొడుగాటిజడ, సుందరమైన అంగసౌష్ఠవంగల ఆ అమ్మాయి ఇంత అతి సామాన్యమైన రూపం కలిగిఉంటుందని మోహనుడు కలలోకూడ ఊహించలేదు. వెనుకనుండి చూసి, కుతూహలంతో ముందుకువచ్చిన మోహనుడు, ముఖదర్శనమయిన వెంటనే పూర్తిగా క్రుంగిపోయాడు. అతని ఊహల గాలి మేడ కూలిపోయింది.

"ఈ పిల్లేనా?" అనుకున్నాడు తాత్సారంగా.

ఎగుడుదిగుడు ప్రాంతంలో నడిచిరావటంవల్ల అసలే అలసిపోయిన మోహనుడు ఇప్పుడు మరింత నీరసపడిపోయాడు. అతనిలోఉన్న కొద్దిపాటి ఉత్సాహం కూడా హరించిపోయింది.

"ఏం బాబూ! బాగా అలసిపోయారా?" అన్నారు పుట్టయ్య.

"లేదు. లేదు"

ఇందిర గిరికి అధిదేవతలాగ దిబ్బమీద నిల్చుని వీళ్ళవైపు చూచింది. ఎడంచేతిలో కత్తితో సొమ్యంగా నిలబడిన చాముండేశ్వరిలా కనిపించింది.

పుట్టయ్య ఇందిరను కొంటెగా చూస్తూ, "కష్టపడి కొండ ఎక్కితేగాని, దేవి దర్శనంకాదు" అన్నాడు.

ఇందిర కొత్తవాళ్ళముందు ఏమిటీ పరిహాసం అన్నట్టు చూస్తూ, ముందుకు వచ్చింది.

"వీరు అయ్యగార్ని చూడాలని వచ్చారు."

తృప్తి, శాంతి, గాంభీర్యాలకు నిలయాలైన కళ్ళతో చూస్తూ, చిఱునవ్వు నవ్వి, "మీరాక మాకు ముందే తెలుసు" అంది.

మోహనుడు ఆశ్చర్యంతో, "ఎలా?" అన్నాడు.

"మీ నాన్నగారి స్నేహితులు మా నాన్నగారికి ఉత్తరం రాశారు. కాని, ఆయన అనివార్యంగా బొంబాయి వెళ్ళాల్సివచ్చింది. క్షమించవలసిందిగా మీతో చెప్పమన్నారు."

"ఎప్పుడు వస్తారు?"

"రెండు మూడురోజులు పట్టవచ్చు."

"అయితే......." అని మోహను డేదో చెప్పబోతూండగానే, "మిమ్మల్ని సత్కరించే బాధ్యత నాది. ఆయన వచ్చేవరకు మీ రిక్కడ ఉండాలని ఆయన కోరిక. రండి, వెడదాం."

ఇందిర మాటల్లో కపటంగాని, అతి వినయంగాని లేదు. స్పష్టంగా అతి సహజంగా ఇంటికి వచ్చిన అతిథిని ఆహ్వానించింది.

మోహనుడు ఏం చెప్పాలో తోచక సందిగ్ధావస్థలో పడ్డాడు. కొంచెం సంకోచంతో తల పైకెత్తి ఇందిరవైపు చూశాడు. సూటిగా అతనివే చూస్తున్న ఇందిర అతని మనసులోని ఆరాటా ఇట్టే గ్రహించేసింది. ఆమె చూపుల్లో సంకోచ సిగ్గు, వయ్యారం, ఏమీలేను. పసిబిడ్డలా ము మైన చూపు, జ్ఞానిలా స్థిరమైన చూపులవుం మోహనుడు అధీరుడయ్యాడు. స్వచ్ఛమైన ఆ సూటిచూపులు అతని అంతరంగాన్ని కె వేశాయి. సహజమైన ఆమెపలుకులవుం అతడు నాటకంలో పాత్రధారిలాగ కనపడ్డాడ

ఇందిర పుట్టయ్యతో, "మీరు ఇక్కడే ఉండండి మేము వెడతాం" అంటూ ముందుకు వచ్చింది అంతలో ఎండిపోయిన కాఫీమొక్క ఒకటి ఆమెకంట బడ్డది. ఇందిర దానివద్దకువెళ్ళి మొక్కను మట్టి నుండి తీసి, తలక్రిందులుగా నాటి,

"శంఖూ! ఇది గుర్తుంచుకో. రేపే ఇక్క క్రొత్త మొక్కనాటేసేయ్" అంది.

"అలాగేనమ్మా!"

కాఫీచెట్లమధ్యనున్న త్రోవగుండా నడిచింది ఇందిర. మోహనుడు ఆమెను అనుసరించాడు. ఎగుడు దిగుడు ప్రదేశం వచ్చినపుడుమాత్రం వెనుదిరిగి, "నిమ్మళంగారండి" అనేది.

ఇంటిముందు చిరాగ్గా తిరుగుతున్న డ్రైవరు మోహనుణ్ణి చూసిన వెంటనే,

"ఏం బాబూ! ఇంత ఆలస్యం చేశారు?" అన్నాడు కొంచెం విసుగ్గా.

ఇందిర తలెత్తిచూసింది. డ్రైవరు కొంచెం గొంతు తగ్గించి, "నమస్కారం" అమ్మగారూ బాబుగారు చాలా ఆలస్యం చేశారు" అన్నాడు

"మరేం ఫరవాలేదులే! ఇక్కడే భోంచేసి కాస్త విశ్రాంతి తీసుకొని వెళ్ళు." అన్నది ఇందిర.

ఆకలితో అలమటిస్తున్న డ్రైవర్ మొహం ఈ మాటలతో వికసించింది.

"మీకు శ్రమ ఇస్తున్నాను అమ్మా!" అన్నాడు కృతజ్ఞతాపూరిత స్వరంతో.

ఇందిర పనిమనిషిని పిల్చి, "సుబ్బీ! డ్రైవర్‌కు కాళ్ళు కడుక్కునేందుకు నీళ్ళివ్వు" అని మోహనుని వైపు తిరిగి, "రండి" అంది.

మోహనుడు తల పైకెత్తి, భవనంమీద నల్లటి అక్షరాలతో వ్రాసిన ఇంటిపేరు చదివాడు. 'మెఱుపుతార.'

"పేరు చాలా బాగుంది" మోహను డన్నాడు.

ఇందిర ఇంటికి పైభాగంలోఉన్న పెద్ద దీపాన్ని చూపిస్తూ, "రాత్రిపూట కటికచీకట్లో ఈ దీపం మాత్రం మెరుస్తూ ఉంటుంది. చుట్టుప్రక్కల పల్లెలకంతా కనిపిస్తుంది ఈ దీపం. అందుకే ఈ ఇంటికి ఆ పేరు వచ్చింది."

ఇందిర ఇంటిలోకి నడిచింది. మోహనుడు సూటుకేసులోంచి కావలసిన గుడ్డలూ, సబ్బు తీసికొన్నాడు. ఇందిర నీళ్ళగది చూపించింది.

స్నానం భోజనం అయ్యేసరికి గదిలో శుభ్రంగా పక్కపరిచి సిద్ధంగాఉంది.

"ప్రయాణంతో చాలా అలసిపోయారు. సుఖంగా నిద్రపొండి" అని వెళ్ళిపోయింది ఇందిర.

మోహనుడు పడుకున్నాడేగాని నిద్రపట్టలా. ఆ ఇంటి అందచందాలను, వైభవాన్నిచూసి ముగ్ధు

డయ్యాడు. తాను వచ్చిన పనేమవుతుందో అన్న బెంగ కూడా బాధపెడుతూ ఉంది.

డ్రైవర్, పుట్టయ్యగారు ఇందిరనుగురించి చెప్పినదానినిబట్టి మోహనుడు ఆమె రూపాన్ని ఒక విధంగా తన మనసులో చిత్రించుకొన్నాడు.

ఇందిర అందాలరాశిఅని, ఆ సౌందర్యబలంతోనే అందరినీ ఏలుతోందనీ అనుకున్నాడు. కాని, తన కల్పనాసుందరిముందు ఇందిర చాలా సాదాగా కనిపించిందతనికి.

బహుశః వ్యక్తికన్నా, వ్యక్తిత్వానికే ఎక్కువ విలువ వుండొచ్చు. ఆ విషయంలో తన కేమీ తెలియనిమాట నిజం అనుకున్నాడు. మనసులో కలవరంగానే ఉంది. ఇలా ఆలోచిస్తూ, ఎప్పుడో నిద్రపోయాడు మోహన్.

మెలకువ వచ్చేసరికి ఐదు గంటలయింది. గదిబయట కొచ్చేసరికి, పుట్టయ్యగారితో మాటలాడుతూ, మధ్యవయస్సురాలొకతె నిల్చుని ఉంది.

"బాగా నిద్రపట్టిందా?" అన్నాడు పుట్టయ్య.

"ఆ!"

"వీరు పెద్దమ్మగారు" అంటూ పరిచయం చేశాడు.

అతని సంగతంతా ముందే విననందువల్ల ఎక్కువ కుతూహలం చూపించకుండా, మృదువుగా,

"వారు ఊళ్లోలేనందువల్ల మీకు చాలా ఇబ్బంది కలిగిందనుకుంటాను."

"లేదు, లేదు. పైగా నావల్లే మీకు శ్రమ....." అంటూండగానే ఆమె నవ్వి,

"ఇది శ్రమకాదు. ఇలాంటి శ్రమ ఎప్పుడూ కలుగుతూండాలనే మాకోరిక" అన్నారు.

మాట్లాడుతున్నంతసేపూ ఆమె అతన్ని పరిక్షిస్తున్నట్టుగా చూస్తూఉంది. మోహనుడికి చాలా సంకోచమనిపించింది.

ఇందిర ఫలహారం పట్టుకొచ్చింది. మోహనుడు పళ్లెం అందుకుంటూ, "రావుగారు ఎప్పుడు వస్తారు?" అన్నాడు.

"రేపు తప్పితే, ఎల్లుండి వస్తారు"

"అయితే నేను ఈరోజు చిక్కమగళూరువెళ్ళి మళ్ళీవస్తాను. అక్కడ నా స్నేహితుని ఇల్లు ఉంది."

"ఏం? ఇక్కడ మీకు ఇబ్బందిగా ఉందా?"

లలితమ్మగారి ఈ ప్రశ్న సూటిగా తగిలింది. మోహనునిమొహం ఎఱ్ఱబారింది.

"అలాకాదు. అనవసరంగా మీకు....."

తలుపుదగ్గర నిల్చున్న ఇందిర చిన్నగా నవ్వింది. మోహనుడి అవస్థను చూసి, ఆమెకు నవ్వువచ్చింది. ఎప్పుడోగాని, నవ్వదు ఇందిర. వయస్సుకుమించిన గాంభీర్యం ఆమెముఖంలో ఉట్టిపడుతూ ఉండేది. అందులో సీతాకోకచిలుక చంచలత్వం మచ్చుకైనా కనిపించదు. మధువుకోసం పువ్వునుండి పువ్వుకు ఎగిరే సీతాకోకచిలుకను పట్టుకోవాలని ఉవ్విళ్ళూరే బాలుని చిన్నిచేతులు గంభీర సాగరంముందు నిశ్చలమైపోయినట్టు, ఇందిరముందు మోహనుడు నిశ్చలంగా ఉండిపోయాడు. ఈ పిల్లతో స్నేహం, చనువు అసాధ్యమనిపించిందతనికి. ఇప్పుడు ఇందిర నవ్వుతూండడం గమనించి మోహనుడు,

"ఓ! ఈమెకునవ్వడంకూడా వచ్చా?" అనుకున్నాడు.

తల్లీ, కూతుళ్ళ ఉపచారంతో, టిఫిన్ తిన్నాడు మోహన్. "ఇందిర ఎక్కువ మాట్లాడకపోయినా, ఎక్కువ ఉపచారం చేసింది" అనుకున్నాడు మోహన్. లలితమ్మగారు మోహనుని కుటుంబవిషయాలను గురించి కనుక్కున్నారు.

"మీ అమ్మా, నాన్నా కులాసాయా ?"

"ఆఁ"

"మీనాన్నగారి కెంతమంది పిల్లలు."

"నేనే పెద్దవాణ్ణి. నాకు నలుగురు తమ్ముళ్ళు, ముగ్గురు చెల్లెళ్ళు ఉన్నారు."

"అందరూ చదువుకుంటున్నారా?"

"ఊఁ"

"చెల్లెళ్ళకి పెళ్ళిళ్ళయాయా?"

"పెద్ద చెల్లాయికి పెళ్ళయింది. మిగిలినవాళ్ళు ఇంకా చిన్నవాళ్ళు."

ఏభై అయిదేళ్ళ సాంబశివరావుగారు తనమనవళ్ళను ఒకచోట పోగదేస్తున్నారు.

'సాంబశివరావుగారూ వారి ద్దరి వయస్సు ఎంత?' అని అడిగాడు ప్రసాదరావు,

"ఎంతో లేదులెండి డాక్టర్ వయస్సు నాలుగు; లాయర్ కేమో ఆరేళ్లుంటాయి..."

పి. వి. శర్మ (విజయవాడ)

"నాన్నగారు పనిలో ఉన్నారా, రిటైరు అయ్యారా?"

"పనిలోనే ఉన్నారు. ఇంకా నాలుగేళ్ళలో రిటైరు అయిపోతారు."

లలితమ్మగారు మృదువుగా నవ్వి, "కోడలిని తెచ్చుకోవాలనుకుంటున్నారేమో?" అన్నారు.

సిగ్గుతో మోహనుని మొహం ఎఱ్ఱబారింది. ఇందిర అక్కడుండకపోతే అంత సిగ్గుపడేవాడు కాదేమో!

"లేదు, లేదు. నే నిప్పు డప్పుడే పెళ్ళి చేసుకోను"

"ఎందువల్ల? చదువు అయిపోయింది. పెళ్ళి చేసుకొని......"

మోహనుడు కొంచెం ఆవేశంతోనే, "ఉహూఁ. నేను అమెరికావెళ్ళి చదువు పూర్తిచేసుకొనేదాకా పెళ్ళి చేసుకోకూడదనుకుంటున్నాను."

"ఇక్కడలేని చదువులు అక్కడేమున్నాయి?" అన్నారు లలితమ్మగారు నవ్వుతూ.

"తప్పకుండా ఉన్నాయి. అందులో సందేహమే లేదు. నాగరికత, విజ్ఞానం, డబ్బు అన్నిటిలోనూ అమెరికా చాలా అభివృద్ధిచెందింది." అంటూ తాను అమెరికాలో పుట్టి పెరిగినట్టే మాట్లాడాడు మోహన్.

లలితమ్మగారు, "మాటల్లో మీరు సరిగ్గా తిన్నారో లేదో? ఇందిరా ఇంకాస్త........"

"ఒద్దు.......నాకింకేమీ ఒద్దు" అంటూ చేయి కడుక్కున్నాడు మోహన్.

లలితమ్మగారు పుట్టయ్యతో, "వీరికి మన ఎస్టేటంతా చూపించుకురండి" అన్నారు.

పుట్టయ్య నవ్వుతూ, "అంతా అప్పుడే చూసేశారమ్మా" అన్నాడు.

ఆమె విస్మయంతో, "ఎప్పుడు?" అన్నారు.

"ఉదయం ఇందిరను చూడటానికి తోటంతా ఒక ప్రదక్షిణం చెయ్యాల్సొచ్చింది."

"ఇందిర అప్పుడు ఇంట్లోలేదా?"

"ఇందిర ఇంట్లో ఎప్పుడుంటుందమ్మా. తోటే తన ఇల్లు"

"ఇందిరా, ఇందిరా" పిలిచారు లలితమ్మగారు. చేతిలో కత్తి పట్టుకొని ప్రవేశించింది ఇందిర.

"అప్పుడే తోటలోకి బయల్దేరావా ఏమిటి?"

"అవునమ్మా. నీళ్ళట్యాంకుదగ్గర చెట్లకు నీడ చాలా ఎక్కువైపోయిందమ్మా. అందుకే అక్కడ చెట్లు బాగా పెరగలేదు. కాయి కూడ వెయ్యలా. కానుగచెట్లుకొమ్మలు కొన్ని నరికించి వస్తాను"

"అలాగే ఉల్లిపాయి ఏమయిందో చూసిరా!"

"సరే" అంటూ చెప్పులు తొడుక్కుంది ఇందిర.

పుట్టయ్య మోహన్‌తో, "రండి! మనమూ ఒక చుట్టు తిరిగివద్దాం. ఇంట్లో కూర్చుని చేసేదేముంది?" అన్నాడు.

మోహనుడు "పదండి" అన్నాడు ఉత్సాహంగా.

మోహనుడూ, ఇందిర, పుట్టయ్య కలసి వెడుతూండటం చూస్తూ నిల్చున్నారు లలితమ్మగారు. ఆమె కళ్ళలో ఏదో ఆశారేఖ మెరిసి మాయమయింది. వాళ్ళు కనిపించేవరకు అలాగే చూస్తూ ఉండి, తరువాత లోపలికి వెళ్ళారామె.

దారిపొడుగునా మరీ పెరిగిన కాఫీచెట్ల కొమ్మలను నఱుకుతూ, నడుస్తోంది ఇందిర. చేతిలో కత్తి ఉన్నా కూడా, పుట్టయ్య చెట్లజోలికి పోకుండా మోహనునితో మాట్లాడుతూ నడుస్తున్నాడు. స్వభావతః మాటకారి ఐనా మోహనుడు ఇందిరముందు మౌనంగా ఉండిపోయాడు. ఆడపిల్లలతో మాట్లాడటం క్రొత్తేమీ కాదతనికి. కాలేజిలో తనతో చదువుకునే అమ్మాయిలతో బాగానే మాట్లాడేవాడు. కాని, ఇందిరతో చనువుగా మాట్లాడటంమాత్రం అతనికి చేతకాలా. ఆమె గాంభీర్యం, క్లుప్తమైన మాటలతీరు, ఎప్పుడూ ఒంటరిగా ఉండాలనుకునే ఆమె స్వభావం–అన్నీ కలసి అతనిని ఆమెతో మాట్లాడనివ్వకుండా దూరంగా ఉంచాయి. కాని ఒక్కమాటు కూడా మాట్లాడకుండా ఉండటం ఏం బాగులేదనిపించింది. కొంచెంసేపాగి.

"చెట్ల చిగురంతా ఇలా నఱికేస్తే చెట్లు వాడిపోవూ?" అని అడిగాడు.

ఇందిర అతనివేపు తిరగకుండానే పొడుగ్గా పెరిగిన చిన్న చిన్న కొమ్మలను నరుకుతూ, "కాఫీచెట్లు

వెండిమబ్బు

పొడుగ్గా పెరగకూడదు. వెడల్పుగా, గొడుగులా పెరిగిన చెట్లే బాగా కాస్తాయి. చెట్లను పొడుగ్గా పెరగనిస్తే చిగురు కొమ్మలు చెట్లలోని సారమంతా పీల్చేస్తాయి. అందుకే చిగురు కొమ్మలను నరికేస్తాం. అంతమాత్రాన చెట్లు ఎండిపోవు" అంది.

పుట్టయ్య పొడుం పీలుస్తూ, "కాఫీచెట్లు మా రంగడిలాగా అడ్డంగా పెరగాలి. కల్లు తాగి, తాగి వాడి పొట్ట ఎలా పెరిగిందంటారు! అసలు అలాంటి పొట్ట మీరు ఎక్కడా చూసిఉండరు. అసలు ఈ చుట్టుపక్కల అంత వింతవస్తువు మరొకటి లేదనుకోండి. ఉండండి. వాడిని పిలుస్తాను" అంటూ, "రంగా, రంగా" అని పిల్చారు.

కొంచెం దూరంలో చెట్లదగ్గర కూర్చుని పనిచేసుకుంటున్న వాళ్లలో ఒకడు లేచి నిల్చుని.

"ఏం బాబూ?" అన్నాడు.

"కొంచెం ఇలారా."

రంగడు ఏనుగులా నడుస్తూ వచ్చాడు. అడుగడక్కూ అతని పొట్ట అదురుతూ ఉంది. బొజ్జ భారానికి వీపు వంగిపోయి ఉంది. త్వరగా రావాలనే కంగారులో తాయి కాలికి తగిలి పడబోయాడు.

పుట్టయ్య, "తొందరేమీ లేదు. నిమ్మళంగా రా అంటూ మోహనుడితో,

"అతనికి నేల కనబడదు. అతడికీ నేలకూ మధ్య బొజ్జ అడ్డంగా పెరిగిపోయింది." అని నవ్వారు.

రంగడు దగ్గరగా వచ్చాడు. పుట్టయ్య మోహనుడితో, "చూడండి బాగా! ఇలాంటి బొజ్జ ఎప్పుడూ చూసిఉండరు. ఇకముందుకూడా ఇంకెక్కడా చూడలేరేమో!" అన్నాడు.

వీళ్లమాటలు అర్థంకాక నిల్చున్న రంగణ్ణి జాలిగా చూస్తున్న ఇందిర

"నువ్వు వెళ్ళి నీ పని చూసుకో!" అంది. వాడు వెళ్ళిపోయాడు.

"ఇదేం పరిహాసం ! నాకేం నచ్చలేదు," అంటూ మోహం చిట్లించుకుంది.

"అదికాదమ్మా! మనింటికి వచ్చినవారికి ఇక్కడి వింతలన్నీ చూపించవద్దూ! ఇలాంటివి వారు ఎప్పుడు చూస్తారు మరి? చెప్పు" అన్నారు.

ఇందిర చిఱునవ్వుతో, "అయితే నేనుకూడా ఒక వింతవస్తువును చూపించనా? నా దృష్టిలో అది అద్వితీయం," అంది.

"చూపించు తల్లీ" అన్నా డతడు తన ఎఱ్ఱటి పళ్ళు కనిపించేటట్లు నవ్వుతూ.

"మీకన్నా వింత వస్తువు ఏముంది? అందరూ నోటిగుండా అన్నంతిని కడుపు నింపుకుంటారు. మీరు ముక్కుతో పొడుంపీల్చి కడుపు నింపుకుంటారు." అంది ఇందిర కచ్చగా.

మోహనుడు నవ్వాడు.

పుట్టయ్య నింపాదిగా పొడుం ఎక్కించి,

"తల్లీ దీనిరుచి నాకు తెలుసుగాని నీకేం తెలుసు చెప్పు? అయినా ఒక్కపట్టు పీల్చిచూడు. తరువాత పొడుం పీల్చటంలో నాకంటే గొప్పదానివి అయిపోతావు," అన్నారు.

"నా కొద్దు బాబోయ్. మీరే ఉంచుకోండి," అంది ఇందిర.

"మోహనరావుగారూ ! ఇంకొక అపూర్వ వస్తువును చూపించనా మీకు?"

"ఆహా! చూపించండి. అన్నీ చూసి వెళ్ళటమే మంచిది."

పుట్టయ్య ఆప్యాయంగా ఇందిరవైపు చూస్తూ, "మా "వెండిమబ్బు"లోని "మెరుపుతార" ఇదిగో ఈపిల్లే చూడండి!" అన్నాడు.

"చాల్లెండి మీ పరిహాసం." అని ఆయన్ని వారించినా ఆమెమొహం సిగ్గుతో ఎరుపెక్కింది.

ఆ క్షణంలో అతిసామాన్యరూపం కల ఇందిర అందాలరాణిగా కనిపించింది మోహనుని కళ్ళకు. ఆమెమొహంమీద ఒకక్షణం మెరసి మాయమయిన ఉజ్వల కాంతిరేఖ మోహనుని కళ్ళను మిరుమిట్లుగొలిపింది.

ఇందిర సిగ్గుపడటం చూసి తెల్లబోయాడు పుట్టయ్య. ఇందిర ప్రవర్తన చాలా క్రొత్తగా కనిపించిం దతడికి.

"ఇందిర మెఱుపుతార" అయితే నేను "మబ్బుని" అంటూ అందర్నీ నవ్వించాడతడు.

నీళ్ళట్యాంకుదగ్గరకు వచ్చారందరూ. అక్కడ దట్టంగా పెరిగిన కానుగచెట్లలోని ఏవీ కొమ్మలు నఱికించాలో ఇందిర, పుట్టయ్య కాస్సేపు చర్చించుకున్నారు.

"ఇంత నీడగా ఉంటే చెట్లు ఎలా పెరుగుతాయి." అంటూ నీడనిస్తున్న కొన్ని కొమ్మలను చూపించి, నఱికివేయమన్నారు కూలీలతో, వాళ్ళు పని మొదలుపెట్టగానే—

"మనం వెడదాం తల్లీ! రేపువచ్చి పని సరిగ్గా జరిగిందో లేదో చూడవచ్చు. మోహనరావుగారికి విసుగ్గా ఉందేమో!" అన్నారు పుట్టయ్య.

"నాకేం విసుగ్గాలేదు," వెంటనే అన్నాడు మోహన్ ఆత్రంగా.

"ఉంటేమాత్రం మీరు చెపుతారా ఏమిటి? రండి వెడదాం," అన్నారు పుట్టయ్య.

"మీరు వెళ్ళండి. కాస్సేపాగి నేను వస్తాను," అంది ఇందిర.

వెడదామా, ఒద్దా అని తటపటాయించింది మోహనుని మనస్సు.

కాఫీచెట్టుమీద చిన్నకొమ్మ పడటం గమనించిన ఇందిర పైకిచూసి కసిరింది.

"జాగ్రత్తగా పనిచెయ్యి. ఎక్కడపడితే అక్కడ కొమ్మ పడనివ్వకు."

ఇందిర తనపనిలో లీనమైనట్లు కనిపించింది. ఇక్కడ ఉండటంకన్నా పుట్టయ్యతో వెళ్ళటమే మంచిదనుకొన్నాడు మోహన్. మెల్లిగా అడుగులు వేసుకుంటూ పుట్టయ్యగారిని అనుసరించాడు.

మోహనుడు వెళ్ళిపోయినతరువాత వెనుదిరిగి చుట్టూ కలియజూసింది ఇందిర.

(సశేషం)

మనమూ—మనదేహస్థితి

31—వ పేజీ తరువాయి

స్తుంది. మిగతా నీరు, చెమటగానూ, మూత్రంగానూ, ఇతర మార్గములద్వారానూ బయటికి పోతుంది. ఈ గుణమే యీ పొరకు లేకపోతే, త్రాగే వారు త్రాగిన పారాయములు, బీరూ జీవకణములలో చేరి ప్రాణోపద్రవము కలిగిస్తవి. సముద్రంలో మొదటిమారు స్నానంచేసినవారికి నోరు పిడచగట్టుకుపోతుంది. సముద్రపునీరు అధిద్రావణం. అందువల్ల శరీరంలో నీరు సముద్రపునీటిలోకి ప్రవహించి దాహం ఏర్పడుతుంది. కాని సముద్ర స్నానం అభ్యాసం అయినవారికి ఈవిధమయిన దాహం ఏర్పడదు. అటువంటివారిలో జీవకణం పొర విచక్షణను ప్రదర్శించి, శరీరంలో నీటిని బయటకు పోనివ్వదు. బయటనీటిని లోనికి రానివ్వదు. జీవకణం పై పొరలో ఉన్న కొవ్వు భాగంలో కలిగే వస్తువులన్నీ అందులో కరిగి, దాని ద్వారానే జీవకణంలో ప్రవేశిస్తవి. పారాయం ఇటువంటి వస్తువు. జీవకణం విచక్షణశక్తి తట్టుకోలేనంతగా తాగినప్పుడు శరీరం విషమయమై మరణం సంభవించడానికి కారణాలలో ఇది ఒకటి.

లవణములు నీటిలో కరగంగానే "కేటయానులు" గానూ "ఏనయానులు" గానూ మారి, విద్యుచ్ఛక్తిని ఒకచోటనుండి మరొకచోటికి తీసుకుపోతవిగదా ? జీవకణమును చుట్టిఉండే టిష్యూఫ్లూయిడ్‌లోనూ, జీవకణం గుజ్జులోనూ యీ అయానుల సంఖ్య విరివిగా ఉంటవిగదా ? వాటి చలనమునుబట్టి అయానులు అటూ ఇటూ ప్రవహించాలిగదా? ఈ అయాను చలనానికి కావలసిన విద్యుచ్ఛక్తి ఎక్కడ ఏర్పడుతుంది? అవిషయం వచ్చేవారం చర్చిస్తాను. ★

హాయవాతా
అద్భుతగాథ

25-వ పేజీ తరువాయి

యాలు తెలుసును. వాటిని గోరంతలు కొండంతలుచేసి చెబుతూంటాడు ఇయాగూ. అతగాడు చూడని దేశం లేదు! ఎక్కనికొండ లేదు! దాటని ఏరులేదు! నోకోమిస్‌కి అతడెంతో ఆత్మీయబంధువు.

ఒకనాడు ఇయాగూ ఎంతో కష్టపడి ఒక పెద్దవిల్లు, ఎన్నో అమ్ములు తయారుచేశాడు. ఎంతో ఉత్సాహంగా అవి పైకెత్తిపట్టుకుని హాయవాతాదగ్గరికి వెళ్ళి బహూకరించి ప్రోత్సహించాడు:

'హాయవాతా! సాముగరిడీలలో, బలంలో, విలువిద్యలో నీ విప్పుడు అందరిలోను సాటిలేని మేటివయినావు! అయితే నీ చాకచక్యం ఎలాంటిదో ఇప్పుడు మాకందరికి వెల్లడి చెయ్యవలసిన సమయంవచ్చింది. మన మేడకల్లంతదూరంలో కీకారణ్యంలో ఎర్రని జింకలగుంపొకటి ఉన్నది. వాటిలో పొడుగాటి కొమ్ములున్న జింక మహచెడ్డది. అది ఇట్టేకనబడి ఇట్టే మాయమైపోతుంది! ఇంతకాలం నించి ఎంతగా ప్రయత్నించినా అది మా కెవ్వరికి దొరకలేదు. ఇదిగో! ఈ విల్లమ్ములు తీసుకుని ఆ అడివిలోకి వెళ్ళి నువ్వా జింకని కొట్టాలి. దాన్ని కొట్టావంటే మాలో అందరికన్న గొప్పవాడవన్నమాటే!'

ఇయాగూ హెచ్చరిక విన్నీ వినగానే హాయవాతా ఉప్పొంగిపఉత్సాహంతో ఒక్కసారిగా ఎగిరి గంతేశాడు! ఇయాగూచేతిలోఉన్న విల్లమ్ములందుకొని తానొక్కడే ఆ అడివిలోకి బయలుదేరాడు. అతనిఘోరణి చూసి చుట్టూరాఉన్న పక్షులన్నీ హడలిపోయి చెట్లకొమ్మల్లో గూళ్ళలోదాక్కొని మొరపెట్టుకొన్నాయి:

'హాయవాతా! మేమంతా నీ అన్నదమ్ములం కామా! మమ్మల్ని వేటాడడం న్యాయమేనా! నీకే దయతప్పితే మరి మా గతేంకావాలి! మేము నీకేం అపకారం చేశాము! అడివిలోదొరికే ఆహారంతో కాలక్షేపం చేస్తున్నాము! చెట్లకొమ్మల్లో గూళ్ళుకట్టుకొని మా మానాన మేము బతుకుతున్నాము. ఎప్పటికయినా నీకు మావల్ల ఉపకారమే జరుగుతుందిగాని అపకారం జరుగదులే! అయ్యో! మేం చనిపోతే మరిపిల్లల గతి ఏంకావాలి?'

అంతలోనే అతని కెదురుగా ఉన్న మర్రిరెమ్మల్లో ఒక బంగారు ఉడత కిచకిచమంటూ గబగబా అటు ఇటు పరిగెత్తింది. వెనకకాళ్ళమీద లేచి నిలబడి 'హాయవాతా! నీకెప్పుడయినా తియ్యని పళ్ళు తెచ్చి ఇస్తానులే! దయతలిచి నా మీద బాణం విడిచిపెట్టకు!' అని ఎంతో దీనంగా బతిమాలుకుంది. అపైన ఒక తెల్లనికుందేలు చెంగు చెంగున ఎగిరి అతని కెదురుగావచ్చి 'నేస్తం! నీకు, నాకు జతకాదూ! మరి పొరబాటు నయినాసరే, నా మీదమాత్రం బాణం విడిచిపెట్టకు సుమా!' అని ప్రాధేయపడింది.

హాయవాతా వాటి మాటలేవి వినిపించుకోలేదు! చిట్టచివరికి వాటి వైపయినా చూడలేదు! అతని మనస్సంతా ఆ పొడుగాటి కొమ్ముల ఎఱ్ఱజింకమీదే ఉంది. పట్టరాని ఉత్సాహంతో ఉప్పొంగిపోతూ అలాగే ముమ్ముందుకుసాగిపోయాడు. ఎంతదూరం వెళ్ళినా అతని కెంత సేపటికీ జింకల జాడలే పొడగట్టలేదు. ఆపైన హాయవాతా కొంత నిరుత్సాహపడ్డాడుగాని సాయంకాలవేళ ఒక నది ఇసకతిన్నెలో అతనికి గజిబిజిగా ఉన్న జింకల మందల అడుగులజాడలు కనిపించాయి! అమ్మయ్యా, అనుకున్నాడు హాయవాతా!

మళ్ళీ అమ్ములపొది గట్టిగా బిగించి కట్టుకుని విల్లెక్కుపెట్టి ఆ అడుగుల జాడలమ్మటే అడివి లోలోపలికి వెళ్ళి పోయాడు హాయవాతా!

హాయవాతా అద్భుతగాథ

అప్పటికప్పుడే సూర్యుడు బాగా వాలిపోయాడు. ఆకాశంలో పడమటి వైపున మబ్బు లన్నిటిమీద చిక్కగా కావిరంగు అలుముకుంది. కీకారణ్యం మధ్యంలో మాత్రం ఎక్కడ నీరెండపొడకూడా పడ లేదు. బాగా చీకటి పడ్డట్టుంది. అప్పుడప్పుడు కీచురాళ్ల మోతలు కూడా సన్నసన్నగా వినిపించాయి. నిశ్చలదృష్టితో హాయవాతా అలాగే ముందుకు సాగిపోయాడు.

అంతలోనే అతన్నెవరో గొంతెత్తి గట్టిగా పిలిచినట్టు వినిపించింది. మొట్టమొదట "ఈ మహారణ్య మధ్యంలో నన్నెవరు పిలుస్తారు!" అనుకున్నాడు హాయవాతా! మళ్ళీ ఆ పిలుపలాగే వినిపించింది. హాయవాతా నాలుగువైపుల బాగా పరకాయించి చూశాడు. ఒకచోట కొమ్మలగుబురులో బ్రహ్మరాక్షసి కనిపించింది. హాయవాతా నిలువునా నిర్ఘాంతపడ్డాడు! మరుక్షణంలోనే ఆ రాక్షసి ఎలుగెత్తి హెచ్చరించింది.

'నాయనా! హాయవాతా! నీ కింకా ముక్కుపచ్చలారలేదు! ఎంతో ఉత్సాహంతో ఆ జింకను కొట్టాలని ఉరకల వేస్తున్నావు! కాని మీదికురికిందంటే అది కొమ్ములతో నీ ఒళ్ళు చీరేస్తుంది జాగ్రత్త!'

హాయవాతా మెడలో ఆ రక్షరేకింకా వేళ్ళాడుతూంది. అందుచేతనే ఆ రాక్షసి తన సమీపానికికూడా రాలేకపోయిందని అనుకున్నాడు. అయితే తనమీద మమకారం కొద్దీ అలాగ హెచ్చరించిందని కూడా నిశ్చయించుకున్నాడు.

అందుచేత ఆ బ్రహ్మరాక్షసినే ఆ జింకని చంపే ఉపాయం అడిగి తెలుసుకోవాలని నిశ్చయించుకున్నాడు.

'అయితే మరి దాన్ని చంపడమెలాగ?'

'గొప్పయోధుడవు కదా! నీకామాత్రం తెలియదా?'

'తెలియకేం! ముందుగా దాని ముందరి కాళ్లు రెండు నా బాణాలతో నరికివేస్తాను. దానితో అది కుప్పగా కూలిపోతుంది. ఆపైన దాన్ని చంపడం బాగా తేలిక!'

'లాభం లేదు! ముందరి కాళ్ళు నరికినా ఒక్క ఎగురు ఎగిరి అది కొమ్ములతో నీ కళ్ళు రెండు పొడిచివేస్తుంది!'

'అయితే మొట్టమొదట దాని కంఠమే నా బాణంతో నరికివేస్తాను!'

'అది మంచి ఉపాయమే గాని అనుకున్నంత తేలిక కాదు!'

'అయితే మరి ఏం చెయ్యాలి?'

'మొట్టమొదటే ఒకేసారిగా రెండుకళ్ళు చీల్చివెయ్యాలి! దాన్ని చంపడానికింతకంటె వేరే మార్గం లేదు!'

'ఓహో! అలాగా అయితే సరే!' అని ఎంతో ధీమాగా మళ్లీ అడివిలోలోపలికి చొచ్చుకుపోయాడు హాయవాతా! మరికొంతసేపటికతనికి కొంచందూరంలో ఎఱ్ఱని లేళ్ళ మందలు, జింకలగుంపులు కనిపించాయి. హాయవాతా ఆ మందలో పొడుగాటి కొమ్ములున్న జింకఉన్నదేమో అని బాగా జాగ్రత్తగా పరిశీలించాడు. ఎదురుగా పొదలమాటున రెండు పెద్దపెద్ద చింతనిప్పులు కనిపించాయి! 'ఇక్కడ ఈ నిప్పులేమిటి?' అని అనుకుని హాయవాతా మళ్ళీ జాగ్రత్తగా పరకాయించాడు. నిజానికవి నిప్పులుకావు! ఆజింక కళ్ళు! అది కోపంతో బుసకొట్టినప్పుడల్లా దాని ముక్కుపుటాలలోనించి సన్నని అగ్నిజ్వాలలు పైకిలేచాయి! క్షణకాలం అది హాయవాతాకేసి చూసింది. మరుక్షణంలోనే రివ్వుమని పైకెగిరి అతనిమీదికి దూకింది!

అయినా హాయవాతా భయపడలేదు! జాగ్రత్తగా గురిచూసి దాని రెండుకళ్ళమీద రెండు వాడి వాడి బాణాలు ప్రయోగించాడు. కాని వాటిలో ఒకటిమాత్రమే దాని కుడికంటిలో గుచ్చుకుంది. రక్తం ధారకట్టి ప్రవహించింది. రెండోకంటికేమి దెబ్బతగలలేదు. అందుచేత అది తిన్నగా శత్రువుమీదికి వెళ్ళి కొమ్ములతో ఒక్కవిసురు విసిరింది! దానితో హాయవాతా తుత్తునియలై నేలమీద కూలిపోవలసిందే! కాని ఎంతో మెళుకువగా ఒకచెట్టువెనక్కి వెళ్ళి తప్పించుకున్నాడు.

మరుక్షణంలోనే ఇంకొకబాణం ప్రయోగించి దాని రెండోకన్ను కూడా చీల్చివేశాడు. అది నేలమీద పడి గిలగిల తన్నుకుంటూంటే తటాలున ఒరలోనించి కత్తిలాగి కంఠం ఖండించాడు! పట్టరాని ఆనందంతో దానికొమ్ముల చిలవలుకొన్ని విరిచి చేజిక్కించుకుని తిన్నగా ఇంటిముఖం పట్టాడు.

ఇంకా సగందూరంలో ఉండగానే ఇయాగూ అతనికెదురుగావచ్చి గాఢంగా కౌగలించుకుని 'నాయనా! నువ్వు ఇంత తేలికగా ఆ ఎర్రజింకని చంపగలవనుకోలేదుసుమా! మరి నీవంటిమహావీరుడీ పృథివిలో లేడు!' అని అభినందించాడు.

ఇంకా ఉంది

ఏదో తెలియని...

"ఉత్పల"

పసిపాపల నవ్వుల్లో
గలగలమను గాజుల్లో
ముద్దరాళ్ళ సిగ్గుల్లో
ఏదో తెలియని అందం!

కోయిలమ్మ పాటల్లో
మాతృదేవి మాటల్లో
మల్లెపూల తావుల్లో
ఏదో తెలియని చల్లన!

పాలు త్రాగు లేగల్లో
విచ్చారే మొగ్గల్లో
పొంగులెత్తు పాలల్లో
ఏదో తెలియని లాస్యం!

నిప్పులొలుకు కళ్ళల్లో
జలపాతపు వేగంలో
సుడులు తిరుగు వాగుల్లో
ఏదో తెలియని రోషం!

బిచ్చగత్తె కళ్ళల్లో
బీడువారిన పొలాల్లో
బానిస నిట్టూర్పుల్లో
ఏదో తెలియని ఆశ!

శరత్కాల చంద్రికలో
మలయానిలచలనంలో
మంచివారి మనసులో
ఏదో తెలియని శాంతి!

ఉముకుంధి.

ఆవిడగారు కొడుకు నుద్దేశించి ... మనసులోనే "నాయనా! చంద్రం ఎంతపని చేసేవురా..నీదేముందిలే వెర్రిబాగులాడివి! అంతా ఆ పాడుముండ సంజీవి చేసింది" అని గొణుక్కుంది.

ఆమెకి ఇరవైయేళ్ళనాటి సంగతులు కళ్ళకు కట్టినట్లగుపించేయి. "రామయ్యతండ్రీ! నీ కొక్కడు వంశాకురం .... సూర్యనారాయణ గారంటే పెద్దపేరు .... పండితుడనీ, పెద్ద మనిషని బ్రహ్మరథం పట్టించుకున్నారు.....ఆయన పేరు నిలబెట్టాలి వీడు ...." అని భర్తని తలపోసింది.

జయరావు కూతురు "ఏదో చదివిందన్నాడు. నేను చూసేసరికి దాని కింకా అక్షరాభ్యాసమేలేదూ... దాన్ని వీడికి చేసుగోడం భావ్యమా? ...... ఏమో వీడితల్లి దేవత దానిప్రాణం అలాగేనా శాంతిస్తుందేమో!" నని తలపోసింది.

అలాగ ఆమెకి ఆలోచనలు పరిపరివిధాల పోయేయి.

తెల్లవార్లూ ఆలోచిస్తూనేవుంది. జయరావుతో వియ్యం పొందకపోతే, తన గుట్టు, తన కుటుంబ ప్రతిష్ఠ బట్టబయలు అవుతుందని, ఆవిధంగా సూర్యానికి మంచి సంప్రదాయంవున్నవాళ్ళ పిల్ల నివ్వరారేమోనని ఆమె బెంగపడింది.

22

"రాధసంగతికేంగాని బాబూ! ఈ కాంతాన్ని ఈ ఏడాది హైస్కూల్లో పారెయ్యాలి...... ఈ ఎలిమెంటరీ ఒళ్ళో.....అవ్వ! ఎంత అప్రదిష్ట.... ఇది గోళీలాడడం నేర్చుగుంది చూడు......." ఆవిడ నొచ్చుకోలులో కాస్తంత నవ్వుకూడా మిళాయించింది జానకమ్మగారు.

"అసలు మా 'జానమ్మకి తెలుగు మాటాడ్డమే రాదూ!......" అని, 'గోళీలు కాకపోతే మరి యేమిటి నేర్చుకోమంటావు......' అన్నట్లు చూసింది కాంతం. జానకమ్మ వాళ్ళ పంతులమ్మపేరు.

సూర్యం ఆ పిల్లని ఫస్టుఫారం క్లాసుకి తయారు చెయ్యడానికి ఒప్పుకున్నాడు. నిత్యమూ కాకపోయినా రెండురోజుల కొకపర్యాయమైనా కాంతానికి లెక్కలు, సామాన్యవిజ్ఞానం బోధించాలనుకున్నాడు.

'జానమ్మకి తెలుగు మాటాడుదామంటే యాస తప్ప, మరోభాష రాదు. సూర్యమైతే తెలుగు మాటాడ గలడుగాని, ఇంగ్లీషు అడుగడుగునా అడ్డుపడడమే.

కాంతం పుస్తకాలు మొదట తాను చదివి, కొన్ని కొన్ని పదాలు ఇంగ్లీషులోకి అనువదించుకొని తిరిగి తెలుగులో అర్థంచేసుకుని దానికి బోధపర్చాలి.

ఈలోగా రాధ సాయంతోసహా అది యక్షప్రశ్నలు వేసేది. సూర్యం ఆ పరీక్షలో నెగ్గేడా! సరేసరి! లేకపోతే లోపల్నించికూడా నవ్వులు వినవచ్చేవి.

"ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్" సూర్యం చెప్పేడు.

"ప్రెసిడెంటు అంటే?" కాంతం బిక్క మొహం పెట్టింది.

"అధ్యక్షుడు......"

"ఉహూ"......ఇది మరీ అఘోరంగా కని పించింది, దాని లేతమెదడుకి.

ఇడీ ఇడని చిక్కులు

23-వ పేజీ తరువాయి

"ప్రైమ్ మినిస్టర్ నెహ్రూ"

"అంటే......?"

"అంటే......ప్రధానమంత్రి, పండిట్ నెహ్రూ అని......"

"ఓహో..........అయితే అధ్యక్షుడు అంటే రాజా అన్నమాట?"

నిజమే మరి! రాజేంద్రప్రసాద్, పండిత నెహ్రూ పేర్లే అలాంటివి.

"అబ్బే.....రాజుల్లేరు మనకి......ఆ కాలం వెళ్ళి పోయింది.......అధ్యక్షుడంటే పెద్ద.....పేద్దవాడన్న మాట......!"

"రాజుల్లేరూ......? మరి మంత్రులెలా ఉంటారు....?" మాష్టారు పూర్తిగా అబద్ధాలు చెబుతున్నారు.

రాధ అనేసింది, "మావయ్య మాష్టారు అబద్ధాలు చెబుతున్నారే" అని.

"ఇది విన్నారా, వెంకటా మయ్యగారు బూట్ పాలిష్ కుర్ర వాడుగా ప్రారంభించి నేడు పది లక్షల రూపాయలు ఆస్తి విలువ చేస్తున్నారట!" అన్నది శ్రీమతి శ్యామలక్ష్మి.

"పదిలక్షలే? అయితే ఎక్కువ పాలిష్ వాడి ఉండడే?" అన్నాడు ఆవిడ భర్త మూర్తి గారు.

కమల యం. వి. (చోడవరం)

సూర్యం, దాని బుగ్గలు "చిక్కేద్దునా" అను కున్నాడు. మనమే రాజులం అంటే ఇది ప్రజారాజ్యం...

"మరి మనకి కిరీటాల్లేవేం?......"

ఇదీ సాలాల ధోరణి......లెక్కలు చెప్పడం తేలిక అనుకున్నాడు సూర్యం. కాని. పిల్లలకి కలిగే సందేహాలని స్టడీ చేయడం చాల కష్టం......వాళ్ళకి అద్భుతమయిన అనుమానా లొస్తాయి.

పాఠం చెపుతూవుండగా, సూర్యం ఆ గదిలోకి కొత్తవెలుతురు వచ్చినట్లు ఉలిక్కిపడ్డాడు.

కమల కాఫీ తెచ్చి అక్కడపెట్టి వెళ్ళిపోయింది.

"నిర్మలంతుందా.....వూహూఁ ఇంకా చిన్నదే... నాజూగ్గా వుంది.....ఈపిల్లే కాబోలు ఇంటర్మీడియట్?" సూర్యం కాఫీ సిప్ చేసేడు అతనికళ్ళు మాత్రం కమల వెళ్ళిపోయిన గుమ్మంకేసే వున్నాయి.

"మా పెద్దక్కయ్య......"

అలా చూస్తావేం? అన్నట్లూ, సూర్యంసందేహం గ్రహించినట్లూ, చెప్పింది కాంతం.

చదువూ అందం అన్నీ వున్నా కమలకి పెళ్ళి అవకపోవడమేమిటి!' అని తలపోశాడు తిరుగుదలలో సూర్యం.

"బొత్తిగా ప్రపంచం తెలీదోయ్" అన్నట్లయ్యింది అతనిగుండెల్లో శంకరంగారి గొంతు.

23

తెల్లని దవ్వభిళ్ళలాంటి దొరసాని టపటప టయిపు కొడుతున్నది. సూర్యం ఆశ్చర్యం ప్రకటించకుండా వుండలేకపోయేడు.

కొత్త టయిపిస్టు కాబోలు ననుకున్నాడు. తన సీటులో చతికిలబడ్డాడు. రకరకాలుగా మెలికలు తిప్పి, పిన్నులతో అష్టబంధనలుచేసి జుట్టు తీర్చి దిద్దుకుంది. చేతుల్లోని గవును, ఎర్రపూలది తొడుక్కుంది. పాలరాతి తయారీలాగ నున్నని జెబ్బలు మెరుస్తున్నాయి.

సూర్యాన్ని అరక్షణం కనుబొమ లెగరేసి వీక్షించి తిరిగి, 'కీబోర్డు, ఫెడీలువుని లాగి తన పనిలో మునిగి పోయింది కొత్తపిల్ల.

* * *

శంకరంగారు సూర్యాన్ని పరిచయంచేసేరు. "దిసీజ్ మిస్ రీటా... ఆవర్ టయిపిస్ట్ గర్ల్" అని సూర్యానికి చెప్పేరు.

ఎర్రని లిప్‌స్టిక్ పెదవులు విప్పి, తెల్ల మల్లెల్లాంటి పళ్ళతో నవ్వింది రీటా.

"గ్లాడ్ టూ మీట్యూ" అని అన్నాడుగాని సూర్యం అదేమిటి నాతో పనిచేసే తోడి టయిపిస్టుని ఇలా పరిచయంచేసికోడం అని ఊరుకున్నాడు.

మంగపతి రూపాయణాపైస లంటే నిద్దట్లో కూడా లెక్కలువేసి చెప్పగలడుగాని ఇంగ్లీషంటే మాత్రం గుటకలు మింగుతాడు.

ఆఫీసుకాగితాల్లో రాసే ఇంగ్లీషా? అదయితే కొట్టినపిండే! కాని వెధవది యెంతేనా సూర్యం కుర్రాడాయిరి? అంచేతనే వాడికేసి అలా నవ్వింది పింజారీది అని లోపల గొణుక్కుని వెళ్ళిపోయేడు తన సీట్లోకి.

"ఏది ఏమయినా ఉన్నమాటనుకోండం! ఇది వరకు టయిపిష్టులేడూ?.....యెవరూ మన లింగరాజు, అనుభవజ్ఞుడు....కాని....ప్చ్......ఏం చేస్తాం? ఆ హయ్యర్ కట్టేడుకాదు......ఈ కర్మ్బాజా పూరా గొప్పేగాని, ఏం చేస్తుందో....నాకు నమ్మకంలేదు .." కళ్ళజోడుతీసి తుడిచిపెట్టుగున్నాడు, నిజంగా రీటా పనివాడితనం పరిశీలించడానికా అన్నట్లు.

సూర్యం మాటాడలేదు.

రీటా బొత్తిగా సిగ్గులేకండా చూసింది మంగపతిని. మునుకులమీది గవును సర్దుకుంది.

నైలాను పల్చని మేజోళ్ళలోనించి ఆమె కాళ్ళు మెరుస్తూన్నాయి. మంగపతికి కూడికలు తీసివేతలు రెండుసార్లు చేస్తేగాని కుదరటంలేదు.

* * *

సూర్యం ఆవేళ శంకరంగారింటికి వెళ్ళలేదు. హుటాహుటీ ఇంటికి వచ్చేశాడు.

తిన్నగా డాబామీదికి వెళ్ళి కూచున్నాడు.

సూర్యం పడక్కుర్చీ తీసుగుని డాబామీదికి వెళ్ళడం చూసి, నరసమ్మగారు "భద్రం! జాగ్ర

క్కగా చూసుకోరా బాబూ!" అంది......అటు తర్వాత ఆమె మడికట్టుగుని తన 'ఏకాశి'ఫలహారం చేసు కోడంలో మునిగిపోయింది.

విశ్రాంతిగా సిగరెట్ కాల్చుకుంటూవున్నాడు సూర్యం.

"మంగవతి మునలిపేనుగ—రీటాకేసి తాగు కున్నట్లే చూస్తాడేం?......పాపం......అయినా వాంతో ఇంగ్లీషు దడదడా మాటాడాలికదా..... అంచేత చూపులవరకేలే, వీడి తాపత్రయం అను కున్నాడు.

అయినా తనకెందుకు? మధ్యని అని, ఆకాశంకేసి పరిశీలనగా చూసేడు.

మువ్వల పింజువాలువిని ఉలిక్కిపడ్డాడు. సిగరెట్టు అమాంతం తీసి చేతిలో నలిపేసుగుని, కుర్చీలో అటు కేసి తిరిగి, ఆ సిగరెట్టు పీక వలాగే జేబులో తోసేసు కున్నాడు.

రాజ్యలక్ష్మి చూడలేదంటే అబద్ధం...... అయితే ఆ పిల్ల చూడకండా ఉండాలని ప్రయ త్నించింది.

సూర్యం తలయెత్తి చూసేడు రాజ్యలక్ష్మికేసి. గభీక్కున ఆశ్చర్యపోయేడు. "అమ్మ దొంగా" అన్నాడు. అప్రయత్నంగా రాజ్యలక్ష్మి సిగ్గు దొంతర్ల మధ్య యిలా నవ్వేసి, అటు తిరిగిపోయింది. వెన్నెల విరిసినట్టుందాపిల్ల నవ్వు.

రెండుజెడలు వేసుగుంది. జెడ లొకదానిలో మల్లెలు తురుముకుంది.

రెండుజడలమధ్యనూ మొగలిఛాయ శంఖు లాంటి మెడ సూర్యానికి తన్మయత్వాన్ని ప్రసా దించింది.

"ఎంత బాగుందో తెలుసా? నీ రెండు జెడలు!"

"అమ్మొమ్మా, మీరు వీధిలోకి వెడతారా? అండీ?" అనడిగింది.

"వెళ్తానా? ఎలా వెళ్తాను....?....ఎలా అన కొందాం అమ్మమ్మ? ఈ అందాల భరిణ ఈ రెండు జడలరాజు నెవడు సేవిస్తాడిక్కడ?" అనడి గేడు సూర్యం జవాబుగా.

రాజ్యలక్ష్మికి ఒళ్ళంత గిలిగింతలు పుట్టి నట్టు పరిగెత్తింది.

"ఏయ్! పిల్లా!" గొంతు నొక్కుకొని కేక వేసేడు........."వెళితే అంత ఒట్టే......" నన్నాడు.

మంత్రంవేసినట్టు ఆగిపోయింది...... గుసగుసా వెనుదిరిగి వచ్చింది.

సంధ్యాకాంతులలో సమ్మోహనంగావున్న ఆ దిన దినప్రవర్ధమాన ముగ్ధరూపాన్ని తదేకంగా చూసి, సూర్యం "రాజా! నువ్వేం అడిగినా ఇచ్చేస్తా" నన్నాడు. ఆనందపారవశ్యం అణుచుకుంటూ.

"మరేం......" పెదవులువిప్పి ఊరుకుంది రాజ్య లక్ష్మి.

"నిజం రాజా! నన్ను నమ్మ......" రాజ్యలక్ష్మి తనను శంకించడం చాల చిన్నతనమనిపించినట్టుం దతగాడి జవాబు.

"మరేమో....నిర్మలక్కయ్యకి పాఠంచెప్పండి..."

సూర్యం ఉత్సాహమంతా తోడి, తీసేసినట్లయి పోయాడు. రాజ్యలక్ష్మి కోరవల్సిన కోర్కెలలో ఆఖరికి "నక్షత్రాలు కోసి ఇయ్యి" మొదలు "నన్ను పెళ్ళి చేసుకోవూ!" అన్నంతవరకూ ఏ ఒక్కటి వున్నా తర్వాలేదనుకొన్నాడు. కాని ఈ కోరిక అతన్ని ఆశ్చర్యంలో ముంచేసింది.

"ఒక్కగంట లాపోతే అరగంట" అనడిగి రాజ్యలక్ష్మి "ఇంతేనా నీ ధీరత" అన్నట్టు చూసింది.

ఆమె బేలకనులలోకి చూసి, "అయితే నిర్మ లకి కాలేజి లేదూ!" అడిగేడు.

"మానేసింది"........రాజ్యలక్ష్మి చెప్పింది.

"ఎందుకూ?".......

"మాస్టార్లు మంచివాళ్ళుకారు."

"అంటే?...."

రాజ్యలక్ష్మికి సూర్యంమీద దాచుకోలేనంత కోపం వచ్చింది.

"అంటే మీ మగాళ్ళు, మీ మగాళ్ళు........."

పూర్తి చేయకండగానే పారిపోయింది.

సూర్యానికి ఉక్కిరిబిక్కిరిగావుంది ఆ సంఘటన.

"అలాగే రాజా! చెబుతాగా" నన్నాడు ఓటమి స్వీకరించడం యిష్టంలేక.

ప్రఖ్యాత అమెరికన్ రచయిత జాన్ స్టెయిన్ బెక్ ఒకసారి ఇటలీ వెళ్ళినప్పుడు రోమ్‌లో ఒక 'బేకరీ' వారు ఆయన నవలల అట్టలరూపంలో కేక్‌లు తయారు చేసి ఇచ్చారు. స్టెయిన్ బెక్ 'ది వేవార్డ్ బస్' అనే 'నవల అట్ట' కొని ఆ రోజునే తిన్నాడు.

'ఒక రచయిత తనమాటలు మింగగా చూడడం ఇది మొదటి సారి' అన్నాడొక పెద్దమనిషి.

కె. వి. ఎస్. రావు (మద్రాసు)

24

సూర్యానికి తనమీద తనకే జాలివేసింది. కోపం వచ్చింది. నిర్మలకి పాఠం చెప్పడానికి తనకి అధైర్య మెందుకో అర్థం అవలేదు. పాఠాలు రావనా? రావడం ఏముంది? కావల్సినన్ని గైడ్లూ 'మాదిరి పత్రాలూ' యూనివర్శిటీ పాత పరీక్షాపత్రాలూ ఉన్నాయి. అదీగాక కేవలం నిర్మలకి కొంత సాయమూ, ప్రోత్సాహమూ ఇచ్చి తప్పులు దిద్ద డమే గాని తను చేయవల్సిం దేమిటి?

చెప్పలేకపోవడం కానేకాదు. అది బలహీనత. ఎవరేనా ఏమేనా అనుకుంటారనీ, నరసమ్మగారు దెబ్బలాడు తుందని భయం.

సూర్యం జుట్టుపీక్కున్నాడు. రాజ్యలక్ష్మికి మాట ఇచ్చింతర్వాత తిరుగు లేదనుకున్నాడు.

"వెధవ ఆ ప్రిన్సిపాలు యేదో అన్నాడట .... లెక్చరర్లు అదోలా మాటాడేవారట .... వాళ్ళని అనలేరేం?" నిర్మలకి పాఠం చెప్పడానికే నిశ్చ యించుకున్నాడు.

నరసమ్మగారు "నీకు తెలీదురా! ఆ కుర్రముండ అడిగిందని గుర్రమంత ఆడపిల్లకి పాఠం చెబుతా నంటావుట్రా .... నాకు కిట్టదబ్బీ" అంది మంత లింపుగా.

సూర్యం బామ్మకి బోధపర్చడం విప్రయోజన మని యెరుగును. ప్రతిమాలేడు. "పాపం ఆపిల్లని చూస్తే జాలివేస్తుందే .... నీమీద ఒట్టు .... నాలుగు రోజులు చెప్పి ఆనక మానేస్తానులే ..." ఏదో నోరు జారిపోయింది .... అదీగాక అనాథ పిల్లని మనంగాపోతే ఎవరుచెప్పు గౌరవిస్తారు?

"బాగానే ఉంది .... మాటలు నేర్చేవు .... దాని యింటి కెడితే యీ లోగిలి, లోగిలి అంతా విరు చుకుపడుతుంది .... మన డాబామీదికి తగలడ మను" మని అటు మొహం తిప్పుగుని వెళ్ళి పోయింది.

"ఏమిటో .... పాపం. ఆ పిల్లదాని బ్రతు కేమిటో? పోనీ .... చెప్పుకోకూడదూ వాడగ్గ రేనా?" అని తనలో తాను నిర్మలమీద సాను భూతి ప్రకటించుగుంది.

తన కొడుకు—తన మనుమరాలు— వీళ్ళెక్క డున్నారో. "బ్రతికివుంటే రామయ్య తండ్రీ వాళ్ళని అవమానం రంపపుకోత పెట్టకు .... ఈ నిర్మల యెంత చరిత్రహీన అవనీ నేను ఆదరిస్తాను" అని దేవుడిదీపం వెలిగించి అనుకోకుండా తలపోసింది ఆవిడ.

నిర్మలకి చెప్పవల్సినది సాగ అంటూ ఏమీలేదు. ఆపిల్ల రాసిన వ్యాసాలను తప్పులున్నవేమో చూడడం .... కంఠోపాఠంచేసినవాటిని అప్ప జెప్పుకోడం అంతే .... అదీ, నిత్యమూ అయ్యేది కాదు.

నిర్మలమీద జాలితోబాటు గౌరవంకూడా పెరిగింది సూర్యానికి.

రాజ్యలక్ష్మికూడా ఒచ్చి కూచుని సూర్యాన్ని ఆరమోడ్పు కనులతోనూ, అప్పుడప్పుడు కుతూహలంతోనూ గమనిస్తూ ఉండేది. "నాకేం కావలా యేమిటి నువ్వు? నువ్వూ చదువు .... మెట్రిక్‌లేషన్ కట్టవచ్చును" అనేది నిర్మల.

"అదోటే తక్కువ ...." సిగ్గుపడిపోయేది రాజ్యలక్ష్మి.

"నిజమేనండీ .... రాజా నిజంగా అద్భుతమైన తెలివితేటలున్న పిల్ల" అనేది సూర్యంతో నిర్మల.

సూర్యం ఆనందించేవాడు.

సూర్యానికి, అక్కడ శంకరంగారి పిల్లలకి పాఠాలు చెప్పడం ఇక్కడ నిర్మలనికి పాఠాలు చెప్పడం నాలుగు రోజులు బాగానేడందికాని అటుతర్వాత కాస్త బద్ధకంగానే ఉంది.

లోగిలిలో అన్ని కుటుంబాలకి కావల్సినంత కాల క్షేపం దొరికింది. నరసమ్మగారు పురాణశ్రవణం "నాలుగురోజులు చెప్పను గొంతుక పోయిందని" వాయిదావేసుకోవల్సివచ్చింది కూడాను.

25

"మొత్తానికి మీ సూర్యం పిల్లలికి మాంచి తర్ఫీదు యిచ్చేడు సుమండీ" జానకమ్మగారు

విడీ విడని చిక్కులు

భర్తకి వడ్డనచేస్తూ సూర్యం ప్రసక్తి తెచ్చింది.

"అవునవును, అచ్చివొస్తే తెల్లార్లు కన్నం వేయమన్నారుట. ఆదివారం ఉదయం కూడా రమ్మన్నావుట ?" శంకరంగారు నవ్వుతూ భార్యని వీక్షించేరు.

"అది సరేగాని .... " ఆవిడ పాలు పొంగుతూ ఉంటే క్రిందికి వెంటనే దింపి, భర్తతో ఏదో సావకాశంగా చెబుదామా అన్నట్లు వచ్చింది.

ఆయన తలయెత్తి ఏమిటన్నారు.

"మీ సూర్యానికి పెళ్లైందండీ ?" అన్నది.

"కమలానికి మొన్న పాలెం సంబంధం వద్దంటావా ?" శంకరంగారు భార్యప్రశ్న తను వినలేదన్నట్లు యింకో సంగతి అడిగేరు.

'నిన్న మనయింటికి మీ క్యాషియర్ మంగపతిగారు వచ్చేరు !"—

అదీ ఆమె చెప్పిన సమాధానం.

ఆ భార్యాభర్త లిద్దరికీ తెల్సును తాము పరిస్థితుల నుంచి తప్పించుకోలేమని. ఐనా తాత్కాలికంగానైనా ఆరుగు రాడపిల్లల గురించి బెంగని ప్రక్కకునెట్టుకోవాలని ఇరువురి తాపత్రయమూను.

"వచ్చాడూ? అప్రాచ్యుడు...." శంకరంగారు, అన్నంలోవి గులకరాళ్లు యేరి కంచం అంచున రాసేరు.

"అయ్యో ! పెద్దమనిషిని ఎదుట లేనప్పుడల్లా తిట్టడమేనా ! ఏమిటి ? ఏదో మాటాడేడు .... కాఫీ యిచ్చాను తాగేడు. పిల్లలందర్నీ పేరు పేరునా అడిగేడు. చూసేడు, వెళ్లేడు ...." ఆవిడ చారుపోసింది.

"ఊహుఁ" గంభీరంగా ఊరుకున్నారు.

"మీ ఆఫీసులో దొరసాని చేరిందటగా ?" జానికమ్మగారు ఆమాట అడిగి అవతలికిపోయి ఉప్పు మారుకొచ్చి భర్త విస్తరిచివర వేసింది.

"చేరింది .... చిన్నపిల్లే .... మా గుర్నాధంగారికి ఆఫీసంతా యూరోపియను స్టయిల్లో నడపాలనుంది మరి."

"నేను నమ్మలే దనుకోండి" జానికమ్మగారు సంకోచించింది. "మన సూర్యం దాంతో మాంచి స్నేహం చేస్తాడటకదూ .... అదివరకే క్లాసు మేటులా ఏం ?" అడిగింది తెగువచేసినట్లు.

"ఓరి ! శనిగ్రహమా ! ...."

ఉప్పు కీచు కీచుమంది పళ్లెంలో, ఆయన పళ్లు కొరికినప్పుడు.

"వాడే అన్నాడూ ? నువ్వే నమ్మావూ .... అపరింతక్కీ స్నేహంగా ఉంటే తప్పేమిటి ? .... పీసీ ఉన్నాడే .... అనుకో .... కాదనడం మంగపతి తరమా ? మనకి హక్కా ! .... కాదులే అడుగుతున్నా చెప్పు ...."

శంకరంగారి మాటలకి ఆమె చిన్నబుచ్చుకొంది.

"ఇంతకీ పెళ్లిడు రానేలేదా అతగాడికి ?" అడిగేసింది.

"వచ్చింది ...."

"ఛీ ! ఏం మనుషులమ్మా! ....' చెట్టంతలేసి పిల్ల లెదిగి ఇంట్లో కూచున్నారు. ఈయనగారి చీమేనా కుట్టదు ...." అని విసుక్కుంది.

"నాకు ఈ జీతంకంటే ప్రపంచంలో ఎక్కడా యెక్కువ ఒక్క దమ్మిడీ ఇవ్వరు ... నా ప్రయత్నలోపం లేకండా తిరుగుతున్నాను ... ఆనక ఆ పర్వేశ్వరుడి దయ ... మొన్న పాలెం ...'

"అంటూండగానే జానికమ్మగారు ఒళ్లు మండించుగుని "పాలెమో అంటారేం .... రెండో పెళ్లాడికి దీపంలాంటిబిడ్డ నెలా ఇస్తామండీ ?" అన్నది. తిరిగి మెల్లిగా అడిగింది.

"సూర్యం చాల మంచివాడు కదండీ ?" అని.

"ఔనుగాని" ఆయన ఉత్తరోపాశన పట్టేరు. "నీకు రెండోపెళ్లివాడు కాకూడదు .... చదువురానివాడు కాకూడదూ .... పోతే ఇంకోశాఖకూడా పనికిరాదు .... "

"ఎలా పనికొస్తుంది .... ఇంటా వంటా యెరుగం. మన కర్మగాలి ఈలా తెలివి మీరిపోయేముగాని, పన్నెండేళ్లు వచ్చేసరికి కన్యాధార పొయ్యేద్దూ .... శాఖాంతరం, కుండమార్పులు నే నొప్పను ...." ఆమె ఎంగిలి ఎత్తేసింది.

"అందుకే సూర్యంగురించి మరిచిపో"— బీడీ ముట్టించుకుని అవతలికి పోయేరు.

"పర్వేశ్వరుడు దయతల్చి మరో వ్యవస్థ వచ్చి .... అందులో ఆడపిల్లల తండ్రులకు ప్రత్యేక జీతాలుండాలితప్ప, నావల్లకాదు బాబూ" అని నిస్సహాయతతో అరుగుమీద కూలబడ్డారు శంకరంగారు.

జానికమ్మగారి కొండంత ఆశ డైనమైటుతో పేల్చినట్లు పోయింది. "ఉద్దైనా పోసుగుంటుంవిగాని అప్రభప్పు పనులు చేయ" నంటుందామె.

ఆరుగు రాడపిల్లలు !!!!

"పర్వేశ్వరుడా ! నాకేం దారి" అన్నది విస్తరిముందు కూచొని.

కమల తల్లికి సడ్డోద్దామని బిక్కుబిక్కుమంటూ వచ్చింది.

ఆపిల్లమొహం ముకుళించి ఉన్నది. "ఉద్యోగాలు చేసుగుంటాము" ని చెప్పబోయి ఊర్కుకుంది. ఒకవేళ బయటికిగాని అన్నదో తల్లి నెత్తిన అన్నం రుద్దేస్తుందని ఆపిల్లకి తెలుసను.

(సశేషం)

కథ అడ్డం తిరిగింది

17-వ పేజీ తరువాయి

శ్యామలరావు, ముందు తల ఊపాడు కాని, అంతలో ఏదో జ్ఞాపకమొచ్చి, "అన్ని రంగాలలోనూ ధైర్యం ఉపయోగిస్తుందని అనుకోను మామయ్యా" అన్నాడు.

"ఒరేయ్! నీ కా సంశయం ఎంతమాత్రం అక్కర్లేదు. ఉద్యోగ విషయంలోకాని, ప్రణయ రంగంలోకాని........"

"ఆ! ప్రణయరంగంలో కూడానా?"

"ఓ! తప్పకుండా! నీకో కథ చెప్పమంటావా?" అని అడిగాడు, కైలాసరావు పాత సిగరెట్టుతో కొత్తది వెలిగిస్తూ.

"చెప్పు మామయ్యా" అన్నాడు శ్యామలరావు.


"నేను కాలేజీలో చదివే రోజుల్లో ఒక సంఘటన జరిగింది. అవి నేను, ఇంటర్ సెకండియర్ చదివే రోజులు. రాజమండ్రీ ఇన్నిస్‌పేటలో ఆర్ట్సు కాలేజీ ఉండేది. ఆరోజుల్లో బహుకొద్దిమంది ఆడపిల్లలు చదువుతూండేవారు. మా క్లాసులో ఉన్న అమ్మాయిలలోకెల్లా, మిస్ మేరీ అనే అమ్మాయి చాలా అందంగా వుండేది. చాలా గర్వంగా కూడా ఉండేది. మంచి తెలివితేటలూ, పెంకితనమూ కూడా వున్నాయి. ఎవడైనా కాలేజీ కుర్రాడు ఏడ్పించాలని చూస్తే, జోడుతో బుద్ధిచెప్పేది. నేను మొదట్లో ఆ అమ్మాయిని గురించి అంతగా పట్టించుకోలేదుగాని, రాను రాను ఆమె అందాన్నిచూసి ఆకర్షింపబడి, మా మిత్రులయెదుట ఆమెను పొగడుతూండేవాణ్ణి. ఒకసారి మా స్నేహితులు నన్ను 'ధైర్యముంటే ఆమెతో మాట్లాడి, స్నేహం చెయ్య'మన్నారు. నేను పౌరుషంకొద్దీ, ఆమె ప్రేమ నెలాగయినా పొందుతానని చెప్పాను. వాళ్ళు, అది అసంభవం అన్నారు. ఆనాటినుంచీ, ఆమె బెంచీ వెనకాల కూచొని, ఆమె అందాన్ని వర్ణిస్తూ, భావ కవిత్వంరాసి, ఆమెకు వినపడేట్టు చదివేవాణ్ణి. దాని కామె మండిపడిపోయేది. అవి, అన్యాపదేశంగా ఉండడంవల్ల ఏమీ చెయ్యలేకపోయింది, కాని ఏమాత్రం అవకాశమున్నా లెక్చరరుకు రిపోర్టుచేసి వుండేది. ఇలా వారంరోజులు గడిచాయి. నన్ను చూసినప్పుడల్లా మండిపడిపోయేది. కోపంలో ఆమె ఎంత అందంగావుందో ఒక గేయం రాశాను. అది విని మరీ మండిపడేది."

"ఒకనాడు ఆమె కాలేజీగేటు దాటుతూండగా ఆమె వెనకాలే, నేను నా ఫ్రెండ్సుతో వస్తూ, "ఇన్ని గేయాలు రాసినందుకు ఆ అమ్మాయి నీకేం బహుమతిచ్చిందిరా?" అన్న నా ఫ్రెండ్సుకు, "అదేరా, చూడు కొంచెమయినా మర్యాదలేదు. ఇప్పటికి ఒక శతకం పూర్తయిందిగాని, ఒక చిన్న ప్రెజంటు... ఆఖరికి ఒక చిన్న చిరునవ్వు.....లేకపోతే ఒక లవ్ లెటరు, ఏమీలేదు" అన్నాను. ఆమె సరిగ్గా మా ముందు నడుస్తోంది. నామాటలు విని గబుక్కున వెనక్కి తిరిగి, "ఏయ్ మిస్టర్, నీకు తగిన బహుమతిదిగో!" అని తన కాలిచెప్పు ఒకటి తీసింది" అని ఆగాడు కైలాసరావు.

"జోడుతో కొట్టిందా మామయ్యా?" అనడిగాడు శ్యామలరావు, మామయ్యకు జరిగిన పరాభవానికి చింతిస్తూ.

"కాలిజోడుతో నా దవడమీద కొట్టబోయింది. నేను సరిగా, ఆ జోడు పుచ్చుకొని, 'ఇంత మంచి బహుమతి ఇచ్చినందుకు చాలా థాంక్స్' అని, ఆమెను దాటి ముందుకు గబగబా నడవసాగాను. భద్రంగా ఆ జోడును పదిలపరచి. నేను ఒక ఏభై గజాల దూరం వెళ్ళేసరికి ఆమె కోపంతగ్గి, తన స్థితి గ్రహించుకుంది. అవి ఎత్తుమడమల జోళ్ళు. ఆమె ఒక జోడుతో ఉండిపోయింది. రెండవజోడు నేను పట్టుకుపోతున్నాను. చుట్టూవున్నజనం, ముందు నన్ను చూసి హేళన చెయ్యబోయినవాళ్ళల్లా తరువాత ఆమె పరిస్థితిచూసి నవ్వసాగారు. ఆమె ముందు నన్ను, "ఏయ్ మిస్టర్!" అని పిల్చింది. "మిస్టర్!", "మిస్టర్!" అని ఆమె పిలుస్తూంటే నేను నన్ను కాదన్నట్టు ముందుకు పోసాగాను. ఆమె గట్టిగా "కైలాసరావుగారూ!" అని అరిచాక, నేను వెనక్కి వచ్చి, "నన్నేనా మీరు పిల్చారు?" అని అడిగాను. చుట్టూ చేరిన విద్యార్థులంతా ఘొల్లుమని నవ్వారు. ఆమె, "దయచేసి నా చెప్పు ఇవ్వండి" అని అడిగింది. నేను, అప్పటికే సగం ఏడుపుమొహంపెట్టిన ఆమెనింకా ఏడ్పించడం ఇష్టంలేక, ఆ చెప్పు ఇస్తూ, "ఇకనుంచి దీనిని జాగ్రత్తగా ఉంచుకుంటారనుకుంటాను" అన్నాను. ఆమె మారు మాట్లాడకుండా, చుట్టూవున్న జనం నవ్వుతూంటే, తలవంచుకొని, జోడు తొడిగేసుకుని వెళ్ళిపోయింది" అని కైలాసరావు కొత్త సిగరెట్టు వెలిగిస్తూంటే, శ్యామలరావు, "పాదరక్షప్రయోగాధ్యాయం బాగా రక్తిగట్టింది మామయ్యా" అన్నాడు.

"అప్పటినుంచీ ఆమె జోడు తియ్యడం మానేసింది. నన్నుచూసి మండిపడడం కూడా మానేసింది. ఆ తరువాత ఒకటి రెండుసార్లు నోట్సు అడిగి పుచ్చుకున్నాను. ఒకసారి రోడ్డుమీద నోట్సు అడిగాను. 'చూడండి. మీ రిలా రోడ్డుమీద అడిగితే చూసినవాళ్ళేమనుకుంటారు?' అని అడిగింది. "మనిద్దరం స్నేహితుల మనుకొంటారు" అని నేను సమాధాన మిచ్చేసరికి, మరేమీ మాట్లాడలేక నోట్సు ఇచ్చేసి వెళ్ళిపోయింది. ఆరోజునుంచీ, వీలైనంతవరకూ నన్ను తప్పించుకొని తిరగడం ప్రారంభించింది. ఆమెతో ఎలాగైనా స్నేహంచెయ్యాలని నాకు పట్టుదల ఎక్కువైంది. నేను కన్పించగానే, నాకు తనతో మాట్లాడే అవకాశం కలగకుండా తప్పించుకొనేది. అలా ఒక నెలరోజులు ఆమె నాతో మాట్లాడలేదు. మా స్నేహితులు, నాకు మాట నిలబెట్టుకునే



అవకాశం లేదనుకున్నారు. అయినా, నే నధైర్యం పొందలేదు."

"ఒకనాడు సాయంకాలం చీకటిపడ్డాక నేను గోదావరిఒడ్డున మార్కండేశ్వరస్వామి ఆలయం వద్ద నుల్చొని ఆలోచిస్తున్నాను. ఆరోజు ఆరోడ్డు మీద జనం అంతగాలేరు. మిస్ మేరీ, మరొకఅమ్మాయీ రావడం చూసాను. కొద్దిదూరంలో వస్తున్న వాళ్ళు, తొందరగా, బెరుకుగా నడవడం గమనించాను. నావద్దకు రాగానే మేరీ నన్నుచూసి చిరునవ్వు నవ్వింది. నేనూ, వారితో నడవడం ప్రారంభించాను. కొద్ది అడుగులు వేసేసరికి మా వెనకాల ఇద్దరు రౌడీలు రావడం గమనించాను. అప్పు డీ అమ్మాయిలు ఎందుకు భయపడుతున్నారో, నన్ను చూసి ఎందుకు నవ్వారో అర్థమైంది. వారి నా రౌడీలు వెంబ డిస్తున్నారు. నన్ను చూసాక మేరీకి ధైర్యం వచ్చింది. మేరీ చాలాదూరం వెళ్ళాలి. ఇన్నీస్‌పేటదాటి, రైల్వే కాలనీకి వెళ్ళాలి. నేను ఆమెను అంతవరకూ అనుసరిద్దామని నిశ్చయించుకున్నాను. ఆ రౌడీలు, నేను ఈ ఆడపిల్లలను అనుసరించడం, పలకరించడం చూసి, లాభంలేదని తప్పుకొన్నారు. ముందు మిస్ మేరీ, ఆమె స్నేహితురాలూ నడుస్తున్నారు. వెనక నేనూ నడుస్తున్నా. వాళ్ళిద్దరూ ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. నేను మౌనంగా నడుస్తున్నాను. ఇంతలో ఆ స్నేహితురాలి ఇల్లువచ్చి, ఆమె వెళ్ళిపోయింది. మేరీ ఒంటరిగా నడుస్తూంది. ప్రక్కనే నడుస్తున్న నన్ను చూసి, "మీరు పోస్ట లుకు వెడుతున్నారా?" అని అడిగింది. అంతకు ముందు నాకు మాట్లాడడానికైనా అవకాశమివ్వ కుండా తప్పించుకొన్నవ్యక్తి, తనకు తానై పలక రిస్తోంది."

"లేదు. రైల్వేకాలనీవరకు వెళ్తున్నాను."

"నేనూ రైల్వే కాలనీకే వెళ్తున్నాను."

"నేను మీతోవస్తే మీకేమైనా అభ్యంతరమా?"

"లేదు." అని చిరునవ్వు నవ్వి, "నామీద మీరు చాలా శ్రద్ధ చూపిస్తున్నారు కారణం తెలుసుకో వచ్చా?" అని అడిగింది.

"అప్పటికి మేము, జనసమూహం తక్కువగా వున్న రోడ్డుమీద నడుస్తున్నాం. అందువల్ల నే నామెతో, ఆమె అందం నన్నాకర్షించిందనీ, ఆమె కళ్ళూ, మొహం చాలా సుందరంగా వుంటాయనీ ఆమెను చూస్తూ, ఏదో అనిర్వచనీయఆనందం అనుభవిస్తాననీ, ఆమె నావైపు చూసినప్పుడల్లా నా హృదయం పరవశమౌతుందనీ, ఆమె కనికరించక పోతే, నా జీవితం దుఃఖమయమౌతుందనీ, ఇంకా ఏవేవో చాలావిషయాలు ఆమెను పొగుడుతూ చెప్పాను. ఆమెకుకూడా నామీద చాలా అభిమానం ఉందనీ, నా మాటలూ, చేష్టలూ, గేయాలూ ఆమెను చాలా ఆకర్షించాయనీ, ఆమె చెప్పింది. ఆ రాత్రి మసకచీకటిలో, నిర్జనప్రదేశాలలో తిరుగుతూ, ఒకర్ప్రేమ నొకరికి వెల్లడించుకొన్నాం. ఆరాత్రి ఆమెను ఆమె ఇంటివద్ద దిగబెట్టి, హాస్టలుకి చేరు కునేసరికి, నేను భూమిమీదే వున్నానా? లేక ఆకా శంలో తేలిపోతున్నానా? అని నాకే అనుమానం వేసింది."

"ఆ మర్నాటినుంచి మా ఇద్దరిమధ్యా ప్రేమ లేఖలు జోరుగా నడవనారంభించాయి. రోజూ

కథ అడ్డం తిరిగింది

విధిగా రైల్వేకాలనీకివెళ్ళి ఆమెను కలిసేవాణ్ణి. నాలుగు నెలలు దాటేసరికి, మేము ఇద్దరం, ఒకరిని వదలి ఒకరం జీవించలేమనుకున్నాం. ఆ విషయం కాగితం మీద చాలాసార్లు రాసుకున్నాం, ప్రేమలేఖల్లో..." అని కైలాసరావు చెబుతూంటే, శ్యామలరావు, "అయితే మామయ్యా, మరి నువ్వు ఆ అమ్మాయిని ఎందుకు పెళ్ళిచేసుకోలేదు?" అని అడిగాడు.

కైలాసరావు గట్టిగా సిగరెట్టుదమ్ములాగి మెల్లిగా పొగ వదులుతూ, "హుఁ! మీ చిన్నతాతయ్య సంగతి నీకు తెలుసుగా. మాకు మా నాన్నగారిదగ్గర కన్నా, బాబాయిదగ్గరే ఎక్కువ భయం. ఆయనకు ఈ సంగతి తెలిసింది. 'ఆ అమ్మాయితో తిరిగావంటే ఒళ్ళు చీరేస్తాను' అని కబురుపెట్టాడు. మన వాళ్ళకు చాదస్తం ఎక్కువ. మతాంతరవివాహాలకు

"క్షమించండి! నేను తొంద రగా వెళ్ళిపోవాలి. అరగంట నుంచి టెలిఫోన్ అలా పట్టుకుని కూర్చున్నారుగాని ఒక్క ముక్క అయినా మాట్లాడరు కాదు!"

"ఆపవయ్యా నీగోల! నేను మా ఆవిడతో మాట్లాడుతుంటే."

సి. జ్యోతికుమారి, (వరంగల్లు).

ఒప్పుకోరు. అందుకని, మరి బాబాయి నెదిరించి లాభంలేదని, మేరీతో 'మన వివాహం జరగడం దుర్లభం. వేర్వేరు మతాలలో పుట్టటం మనం చేసిన పాపం. అశాశ్వతమైన ఈ తనువులు దూరమైనా, మన మనసులు ఒకటేనని' కన్నీటితో పరిక్షల అనంతరం ఆమెవద్ద సెలవు తీసుకున్నాను" అని కొద్ది సేపు ఆగాడు కైలాసరావు.

శ్యామలరావు, "అయితే నువ్వు గట్టి పట్టుపట్టే, మీ వివాహానికి చిన తాతయ్య ఒప్పుకోడంటావా?" అన్నాడు.

"లాభం లేదురా. ఒకసారి నాకు కోపంవచ్చి, గోదావరిలో దూకుతానని ఉత్తరంరాస్తే, వెంటనే 'ఉట్టి డాబులుకొట్టకుండా, దూకి చూబించమని' జవాబు రాశాడు. అంతపనీ చేద్దామని గోదావరి బ్రిడ్జిదాకా వెళ్ళాను. అక్కడనుంచి, ఆ నదివైపు చూసేసరికి భయం వేసింది. అయినా, ఆత్మహత్య మహాపాతకం అన్నారు. పెద్దలని జ్ఞాపకంవచ్చి

తిరిగి పరిగెట్టి వచ్చేశాను" అని ఇంతకీ చెప్పొచ్చే దేమంటే, తైరుతో ఎలాంటివారైనా వశమవుతారు కాబట్టి మీ మేనేజరుని రోజూ తైరులో ముంచెయ్యి. ఇంటికి పళ్ళూ, గట్రా పట్టికెళ్తూవుండు. ఆయన తెలివి తేటల్ని తెగ మెచ్చుకో. ఆయన పిల్లల అందాన్ని పొగుడు. అత్యంత వినయ విధేయతల్ని ప్రకటించు. ఆయన కెదురుగా సిగరెట్టు తాగకు" అంటూ కైలాసరావు అనేక నీతుల్ని మేనల్లుడికి బోధించాడు, అతని ఉద్యోగం కాపాడడానికి.

మామయ్య మాటలమీద అతిశ్రద్ధతో, సరిగ్గా ఆయన చెప్పిన మాటల్ని తు. చ. తప్పకుండా పాటించ నిశ్చయించుకొన్నాడు యువకుడైన శ్యామలరావు. ఆనాటిరాత్రే మద్రాసుకు బయ ల్దేరాడు. మెయిల్లో సెకండుక్లాసు కంపార్టుమెం టులో ప్రయాణం చేస్తున్న పాసింజర్లు, తమ ముందున్న, సన్నగా, ఎర్రగా, పొడుగ్గావుండి, పెద్ద కళ్ళూ, ఉంగరాలజుట్టూ కలిగిన యువకుడు ఏదో ఆలోచిస్తూ, పరధ్యానంగా రాత్రంతా గడిపా డనుకున్నారేకాని, తన మేనేజర్ని తైరులో ముంచ డానికి ఒక బ్రహ్మాండమైన ప్లాను గురించి ఆలో చిస్తున్నాడని తెలుసుకోలేకపోయారు. ఎలాగైతేనేం శ్యామలరావు ఆక్షణంనుంచీ, తన మేనేజర్ని ఎలా మంచిచేసుకోవాలా? అని ఆలోచిస్తూనే వున్నాడు. నిజానికి మంచి చేసుకున్నాడు కూడా.

రెండు నెలల తరువాత కైలాసరావుకి అందిన ఉత్తరంలో ఆ విషయం స్పష్టంగాఉంది. ఆ ఉత్తరం సారాంశా లివి:

"మామయ్యా,

నేను వచ్చినదగ్గర్నుంచీ మా మేనేజరుకి విపరీతంగా తైరుకొట్టడం మొదలెట్టాను. రోజూ ఆయన తెలివి తేటల్ని మెచ్చుకోవడమేకాక, ఆయనకు అడ్డమైన చాకిరీ చేస్తున్నాను. వాళ్ళ పిల్లలికి బిస్కట్లూ, పిప్పరమెంట్లూ, వారింటికి కూరగాయలూ, పళ్ళూ ఎన్నో సమర్పించాను. అంతేకాక వాళ్ళమ్మాయికి పరిక్ష రోజులని నేను ఆఫీసుకి సెలవుపెట్టి, నెలరోజులు కష్టపడి, ట్యూషన్ చెప్పాను. నా తెలివి తేటలన్నీ ఉపయోగించి, ఆయునను మంచిచేసుకున్నాను. చివరకు నా అంత బుద్ధిమంతుడు లేడనీ, వెంటనే నా ప్రొబేషను పూర్తయ్యేట్టుచేసి, పర్మనెంటు చేస్తాననీ చెప్పారు. అలా నా గురించి రాయదల్చు కున్నారుకూడాను. కానీ, ఇంతలో ఆయన ఉద్యోగానికే మొప్పుమొచ్చింది. ఆయన్ని మేనేజరుపదవిలోంచి తీసేసారు. కారణమేమంటే, మినిష్టరు మారిపోవ డమే. పాతాయన మునుపటి మినిస్టరుగారి బంధువుట. ఆ మినిష్టరుగారు మొన్న ఎలక్షన్లలో ఓడి పోయారు. కొత్త మినిస్టరుగారువచ్చి, తమ బంధువుకు ఉద్యోగం ఇమ్మని అడగగానే, కంపెనీవారు కొత్త మేనేజర్ని వేశారు. పాత మినిష్టర్‌కీ, కొత్త మినిష్టర్‌కి బద్ధవైరం. అందుకని పాతమేనేజరంటే కొత్త మేనేజరుకి మంట. నాగురించి పాత మేనే జరు బాగా రాశాడట. అందుకని కొత్తాయన నన్ను తీసెయ్యాలని చూస్తున్నాడు....."

అంతవరకు చదివి, కైలాసరావు "డామిట్? కథ అడ్డం తిరిగిందే?" అన్నాడు. ★



స్వర్ణగౌరిలో కృష్ణకుమారి, కాంతారావు.

చిత్రసమీక్ష

నవరసజీవనవారి స్వర్ణగౌరి

జానపదచిత్రం—ఈ మాట అనగానే నాయికా నాయకుల ప్రేమ కలాపవు పానకానికి పుడకలా అడ్డుపడే ఓ (సినీ) దుష్టుడు, అతన్ని అంతమొందించేందుకు ఓ పెద్ద కత్తియుద్ధం—రూపుమార్చిన రాకెండ్రోల్ (ఓహో చందమామ డిటో) పాటలు ప్రాణేశా! వాధాలో ప్రారంభమయ్యే పెద్ద పెద్ద డవిలాగులు — వగైరా సరంజామా ఉంటాయనీ, అలాంటి వాటిపైనే ప్రజలకు మోజని అనుకుని చిత్రాలుతీయటం నిర్మాతల రివాజు. వీటన్నిటిలో ముఖ్యమైన కత్తియుద్ధాలు, రాకెండ్రోల్ పాటల బాటలు లేకుండా, అతి సరళమైన భావాలతో, అందమైన అక్కడక్కడా మందమైన సాహిత్యం, ఆనందం కలిగించే సంగీతంతో బాక్సాఫీస్ 'హిట్' చేసే చిత్రం శ్యామప్రసాద్ మూవీస్ స్వర్ణగౌరి.

యంత్రయుగపు మానవులు అంతగా పట్టించుకోనిది, అమ్మలకు, అమ్మలగన్న అమ్మలకు ఆనంద ప్రదమైందిఐన టాకీ కథ టూకీగా ఇది:

శివ శిరోభూషణమైన కళింగుడనే నాగరాజు (కాంతారావు) గానమాధురిలో కరగిన దేవకన్య మాలిని (రాజశ్రీ) వలచి, వలపించుకోలేక, విఫలమై, అతణ్ణి శంకర శాపానికి గురిచేస్తుంది. తత్ఫలింగా, కాళింగుడు మణిపుర రాజదంపతుల (ఉదయకుమార్, హేమలతల) గర్భాన జన్మించి ఐరవయ్యేళ్ళ తరువాత తనను చేరుకోవాలని శంకరు డాదేశిస్తాడు.

కాళింగుడు మణిపురరాజు ఇంట్లో చంద్రశేఖరుడనే పేరుతో పెరుగుతూ ఉంటాడు. విష్ణుసభలో అపశ్రుతికి పలికి తన ఓటమికి కారణమైన మహతిని నారదుడు (వల్లం), కష్ట నిష్టూరాలనే అపస్వరమయమైన జీవనం గడపవలసిందిగా శపిస్తాడు. తన స్వరాలను సరిచేసే బాధ్యత అతని నెత్తినేసి మహతి (కృష్ణకుమారి) మణిపురంలో సంగీత విద్వాంసుడు విప్రదాను (కె. వి. యస్.) ఇంట్లో పుట్టి గౌరి అను పేరుతో పెరుగుతుంది.

చంద్రశేఖరుని వేణుస్వనం గౌరి హృదయవీణ మీటి అను'రాగాన్ని' ధ్వనింపజేస్తుంది. ఫలితం గౌరి చంద్రశేఖరుల వివాహం.

చంద్రశేఖరుని వచ్చ ఓర్వలేని మాలిని (రాజశ్రీ) సతీ పతులను విడదీయాలని ప్రయత్నిస్తుంది. కథలో నుంత మార్కండేయోపాఖ్యానం, ఎంతో సావిత్రీ సత్యవంతం వంతుగా నడవగా నారదుని దయవల్ల శివ పార్వతులకు పోటీ ఏర్పడి వారు తమ భక్తుల ప్రాణ భక్షణకు, ప్రాణరక్షణకు ఆధ్వర్యం వహించినా, ముక్కోటి దేవతల మొర ఫలితంగా వారిద్దరికీ రాజీ కుదిరి, గౌరి, చంద్రశేఖరులకు భూలోక సౌఖ్యాలు, తప్పుచేసిన మాలిని శాపం లభిస్తాయి.

చాలామంది మేం 'హల్లం' అంటున్నా, నటనకు తా 'హల్లకపోయేదేమీ లేదని నారద పాత్రధారి వల్లం నరసింహారావు మరొకసారి నిరూపించుకున్నాడు. రాజపత్నిగా హేమలత, ఇటీవల చిత్రాలన్నిటిలోకన్న విప్రదాసుగా కె. వి. యస్, ప్రేక్షకుల సానుభూతిని పొందుతారు. 'జానపద జంట' (కాంతారావు కృష్ణకుమారి) యథాశక్తి, కథాశక్తితో కైజోడించి నటించినా, ఏదో ఎన్నడూలేని వెలితి ఒకటి కన్పిస్తుంది. స్వరాన్ని సరిచేసుకుంటే ఏ పాత్రకైనా రాజశ్రీ రాణింపు కల్పించవచ్చు.

లోకానుకరణలో విచిత్రమే హాస్యం అన్నారెవరో. అగ్రనటానుకరణం కూడా హాస్యాన్ని కల్గిస్తుందని గణపతిగా పద్మనాభం ఋజువు చేశాడు. కొత్త హాస్య నటుడు రాజ్ బాబుసమర్థుడనే అనిపించుకున్నా, వీలైనంతవరకు అనుకరణ ఛాయను తగ్గించుకోటం మంచిది.

ఈ చిత్రానికి ప్రత్యేకాకర్షణలు సంగీతం(యం. వెంకటరాజు), సాహిత్యం(వీటూరి). మితిమీరి ధ్వని ప్రమాదం కలిగించకుండా ప్రమోదం కలిగించటంతో ఈ రెండు 'రసమయ జీవనం' చేసి, నవరస వాహినిని కలిపించాయి. అయితే ఏవో ఒకటి రెండు మినహాగా మిగిలినవన్నీ మళ్ళీ మళ్ళీ వింటానికి తప్ప ముమ్మంటానికి వంటబట్టవికావు. (ఇటీవలి) వండి

తోపు పసబడి సారములుడిగిన పాతంటాయి మళ్ళీ మంగళగీతంగా బాలమురళీకృష్ణ గానంవిని బలం పుంజుకోవచ్చు.

దర్శకత్వం ఎంతో బిగువుగా నడిచినా, ఒకటి రెండు సన్నివేశాలలో కొద్దిగా పడలింది. గౌరి, చంద్రశేఖరుల తొలి ప్రేమలు మరికొంత విపులంగా చిత్రీకరిస్తే బాగుండేది. నాయికా, నాయకులకు పూర్వ పరిచయమున్నట్టు కన్పించే ఈ సన్నివేశంలో

చిత్రసమీక్ష

నోటితో లేదన్నా, భావ ప్రకటనలో ఔనన్నట్టు ఉన్నందువల్ల 'తొలి చూపులలోనే తొలకరించు నతి ఘాటు ప్రేమ' అనో, (సినిమా) 'ఆడువారి మాటలకు అర్థాలే వేరులే' అనో అనుకోవాల్సివస్తుంది. ఇది తప్ప మిగతావన్నీ ఒప్పులనే అనుకోవచ్చు.

భారీ తరాగణముంటే భాగ్యరేఖ ఖచ్చితంగా విర్ణయించుకోగల ఈచిత్రం నిర్మాతలు కోరేదిఇది: మంచి నటనతో, మహ మంచి సంగీత సాహిత్యాలతో ఎంచదగ్గ ఛాయగ్రహణం (ఆర్. మధు)తో ఎంత లేదన్నా "ఏడు వారాల" సొమ్ములు పెట్టుకొనేందుకు తయారైన ఈ చిత్రంలో భారీ నటులులేరని

"నవ్వకోయ్ సుందరా (మమ్ము)
నవ్వించోయ్"

★


నాగరాజ్.



తెలుగు చిత్రవార్తలు

మహామంత్రి తిమ్మరుసు

విద్యానగర సామ్రాజ్య మహామంత్రి తిమ్మరుసు సంరక్షణలో రహస్యంగా పెరుగుతున్న కృష్ణదేవ రాయలు చిన్నా అనే నాట్యకత్తెను తిమ్మరసుకు తెలియకుండా వివాహం చేసుకుంటాడు. కానీ, రాజకీయ సంబంధాలదృష్ట్యా మహామంత్రి తిమ్మరుసు చేసిన తంత్రాంగంకు లోబడి మైసూరు మండలాధిపతి శ్యామరాయుల కుమార్తె తిరుమల దేవిని కృష్ణదేవరాయలు వివాహం చేసుకుంటాడు.



"సిరిసంపదలు"లో గుమ్మడి.

పట్టాభిషిక్తుడైన రాయలు కళింగ దిగ్విజయ యాత్రకు అప్పాజీ అనుమతి లేకుండానే బయల్దేరగా సమయానికి అప్పాజీ అక్కడకువచ్చి, ఆదుకోటం జరుగుతుంది. ప్రతాపరుద్ర గజపతి కుమారుడు కొండవీడు దుర్గాధీశుడు వీరభద్రగజపతి బందీగావటం, ప్రతాపరుద్రునికి సాయం వచ్చిన పదునార్గురు పాత్రులు తిమ్మరసు తంత్రాంగానికి బలికాగా, ప్రతాపరుద్రుడు సంధికొడంబడడం జరుగుతుంది. గజపతి కుమార్తె అన్నపూర్ణను వలచి, వలపించుకున్న రాయలు అన్నపూర్ణను వివాహం చేసుకుంటాడు. రాయలను హత్య చేయమని ప్రోత్సహించే తండ్రిమాటను వినక అన్నపూర్ణ రాయలతో వెళ్ళిపోతుంది.

పగ సాధించుకునేందుకుకుగాను ప్రతాపరుద్రుని సోదరుడు హంవీరుడు విద్యానగరంకు రావటం, రాయల కుమారునికి విషంపెట్టి చంపి, ఆ నేరం తిమ్మరసుపై వేయ ప్రయత్నించటం జరుగుతుంది. అనుమానపిశాచం ఆవరించిన రాయలు ముగ్గురు రాణుల ప్రార్థనలను పౌరుల అభ్యర్థనలను మన్నించకుండా, విద్యానగర సామ్రాజ్యపు పట్టుకొమ్మ, అపూర్వ ప్రజ్ఞానిధి ఐన అప్పాజీ......కళ్ళు పెరికివేయవలసిందిగా శిక్ష విధిస్తాడు—ఇది చరిత్రలో వచ్చే కథ. చిత్ర కావ్యాని కనుకూలంగా ఉండేటట్లు కొద్ది మార్పులతో గౌతమీ ప్రొడక్షన్స్‌వారు మహామంత్రి తిమ్మరసు పేరిట నిర్మిస్తున్నారు.



"మంచిమనసులు"లో వాసంతి.

అప్పాజీగా గుమ్మడి, రాయలుగా రామారావు, చిన్నా, తిరుమల, అన్నపూర్ణలుగా విజయలక్ష్మి, యస్ వరలక్ష్మి, దేవిక, ఇంకా ధూళిపాళ, మిక్కిలినేని, శోభన్‌బాబు,(జూ), ఎ. వి. సుబ్బారావు ప్రభృతులు పాల్గొంటున్న ఈ భారీ చారిత్రాత్మక చిత్రాన్ని విద్యానగర సామ్రాజ్య కమనీయ సర్వ కళావైభవ ధారులలో ముంచెత్తాలని నిర్మాతల తాపత్రయం. అతిత్వరలో విడుదలకాబోయే ఈ చిత్రం కథ, మాటలు, పాటలు : పింగళి, సంగీతం: పెండ్యాల, కళ: గోఖలే, ఛాయ: అన్నయ్య (డి. యల్. నారాయణ), దర్శకత్వం: కె. కామేశ్వరరావు, నిర్మాణం: పుండరీకాక్షయ్య, రామబ్రహ్మం.

ఆత్మబంధువు

మనసే మమతకు కారణం. మనుషులు దూరానున్నా, మనసులు దగ్గిరిగానేవుంటాయి. మనసతికని మనుషులు మనసెరుగని మనుషులు బంధువులై దగ్గిరున్నా దూరానున్నట్లే. అందుకే దగ్గి

ఆమె సౌందర్యవతి...ఆమె పాండ్స్ ఉపయోగిస్తుంది




రోజంతా సహజ సౌందర్యముతో మనోహరముగా ఉండుటకు
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్, పాండ్స్ ఫేస్ పౌడరు, రెండిటినీ ఉపయోగించండి


మెత్తని పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మరియు నాజూకైన పాండ్స్ ఫేస్ పౌడరు వాడితే మీ ముఖ వర్చస్సు తేజోవంతముగా మరియు యవ్వనపు శోభతో కలకలలాడుతూ ఉండుటను చూడగలరు!

సౌందర్యమును పెంపొందించే యీ సులభమైన పద్ధతిని ప్రతి రోజూ అనుసరించండి:

మొదట: మీ ముఖముమీద పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్‌ను తేలికగా రాసుకోండి. మంచువంటి యీ క్రీమ్ రాసుకొన్న వెంటనే కనపడకుండా పోతుంది. జిడ్డుగా ఉండదు మరియు పౌడరును అంటుకొని ఉండేలా చేస్తుంది! ఈ క్రీమ్ చర్మము మీద చిన్నచిన్న కళంకములను కనపడనీయకుండా చేసి మీ ముఖమును మృదువుగా ఉండేలా చేస్తుంది...పౌడరును గంటలతరబడి బాగుగా అంటుకొని ఉండేలా ఉంచుతుంది.

తరువాత: మీ ముఖముమీద పాండ్స్ ఫేస్ పౌడరును పైపైన రాసుకోండి. మీరు ఎంతో మనోహరముగా మరియు సొగసుగా కనబడతారు. మీ చర్మపు రంగుతో కలిసేలా ఎన్నో నాజూకైన, తేలికైన రంగులలో లభించే యీ పౌడరు గంటలతరబడి బాగుగా అంటుకొని ఉంటుంది.





చీస్‌బ్రొ-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ.లో స్థాపించబడినది)

తెలుగుచిత్ర వార్తలు

రున్న కుమారులు కూడా మమతంటే తెలియక పోవటంచేత దూరమౌతారు. ఏ బంధువుకాకపోయినా, ఏదో కారణంచేత కొంతమంది మమతాబంధం పెంచుకుని, అంతస్థులకుమించి ఆత్మకు ఆప్తులౌతారు. ఇదో వేదాంతం. చెప్పుకోటంతప్ప, అర్థమయ్యేది కాదు. అర్థంకావాలంటే మనకంటికన్పడాలి. అలా కనపడేటట్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో తయారవుతున్నచిత్రం సారధి స్టూడియోస్ 'ఆత్మబంధువు'

మమత బంధంకు పట్టుగొమ్మలుగా రంగారావు, కన్నాంబ, దాన్ని ఆలంబనం చేసుకొన్న ఆత్మబంధువుగ యన్. టి. రామారావు పాల్గొంటున్న ఈ చిత్రంలో సావిత్రి, మీనాకుమారి, మోహన, శారద, పద్మనాభం ఇంకా పలువురు పాల్గొంటున్నారు. జులైలో విడుదల కాగల ఈ చిత్రం దర్శకత్వం రామకృష్ణ (భానుసారి.)

తోబుట్టువులు

సీ. వి. రంగనాధదాస్ స్వయంగా దర్శకత్వం వహించి, నిర్మిస్తున్న ఈ చిత్రం సగానికిపైగా పూర్తయింది.

అనిసెట్టి సాహిత్యం సమకూరుస్తున్న ఈ చిత్రంలో సావిత్రి, జమున, జగ్గయ్య, శారద, బాలయ్య, చలం, రంగారావు పాల్గొంటున్నారు.

యన్. టి. రామారావుకు పుత్రవియోగం

ప్రఖ్యాత చలన చిత్ర నటుడు శ్రీ నందమూరి తారక రామారావు కుమారుడు రామకృష్ణ నిమ్మకూరులో, జ్వరంవల్ల మే 27న మరణించాడని తెల్పటానికి చింతిస్తున్నాం.



సారధి స్టూడియోస్ "ఆత్మబంధువు" చిత్రంలో మోహన.

పాడిన "ఒహో ఒహో పావురమా", "స్వర్గసీమలో" పావురంపాట తరువాత అంతపాట ఇది. వన్నిటిపై దేలు పూపడవలా, కలవరాలపై సాగు కలలనావలా తేలికగా పలికే జానకి కంఠం శ్రోతలను భర్మడోలికల్లో లాలిస్తుంది. రసానిలాల్లో తేలిస్తుంది. రసికలోకాన్ని పాలిస్తుంది. ఆత్రేయరచన చక్కని సాహిత్యానికి ఉదాహరణ. పై రెండు పాటలకు మరపురాని మరువలేని సంగీతాన్ని కూర్చి మహాదేవన్ శ్రోతల అభిమానాన్ని చూరగొన్నారు.

*   *   *

ఆనాటి స్వరం

"రాధ నిటు దయమాలి విడచి, యెచటి కేగెదు గోపాలా" యే చిత్రంలోనిది, ఎవరు పాడారు, ఎవరు వరసకట్టారు? ఏ రాగం?

కొన్నివారాల క్రిందట "స్వర్ణగౌరి" కోసం రికార్డుచేయబడిన వీణానాదంగురించి వ్రాశాను. చిట్టిబాబు, రాఘవన్ వాయించిన ఆరాగం 'కన్నడ'రాగమని తప్పు అచ్చయింది. అది కానడ రాగం. పై రెండు రాగాలకూ వ్రాయటానికి ఒక దీర్ఘమూ, ఒక వత్తూ మాత్రమే తేడా అయినా రాగలక్షణాలలో హస్తిమశకాంతర భేదముంది. కన్నడ రాగం శంకరాభరణజన్యం. కానడ ఖరహరప్రియ మేళంలోనిది. గరి సరిగమ పమదనిస, సని నద పమ

సరాగమాల

15-వ పేజీ తరువాయి

పగమరిస, అను చిత్రమైన ఆరోహణావరోహణలు వక్రగతిన కల్గిన సంపూర్ణరాగం.

అప్పుడే కన్నడ వర్షను మైసూర్ సర్క్యూట్ నడుస్తున్నది. వెంకటాజ సంగీతం కరీంఖాన్ సాహిత్యంఅశేష ప్రజాభిమానాన్ని ఈ అచిరకాలంలోనే చూరగొన్నాయని ఆంధ్రాంతపు వార్తలు.

మూడు వారాలక్రిందట విశాఖపట్నంలో ఐదవ సాంస్కృతిక వారోత్సవాలలో రక్తకన్నీరు నాగభూషణం రవి ఆర్ట్ థియేటర్స్‌వారి ఆధ్వర్యాన "పాపం పండింది" నాటకం ప్రదర్శించగా చూశాను. ఇప్పుడు నేను వ్రాయబోయేది ఆ నాటకంలోని పాటలగురించి మాత్రమే.

నాటకంలో మొత్తం పదిపాటలు ఉన్నాయి. వీటిని వ్రాసింది క్షేత్రయ్య, ఆరుద్ర, వీటూరి, వసంతరావు, శ్రీ శ్రీ, వడ్డాది, అనిసెట్టి, పద్మరాజు. సంగీతాన్నికూర్చినది వి. చలపతిరావు, బి. గోపాలం, ఆచార్య శ్రీ, మోహన్‌దాస్ ప్రభృతులు.

నాటకంలో మొట్టమొదటిపాట ఆరుద్ర వ్రాసిన "చూడబోతా సినిమా, వేడుకైనా సినిమా' అన్నది. దీనికి చక్కటి బాణీ, తెలిసితెలియని పాశ్చాత్యధోరణి కనిపించేది టి. చలపతిరావు కూర్చారు. ఈ పాట రంగస్థలంమీద ఒక చిన్న కుఱ్ఱవాడు హుషారుగా ఆడుతూ పాడతాడు (నేపథ్య గాయకుని సహాయంతో). ఆ పాట అంత రాణింపుకు తోడ్పడింది ఉత్సాహమే లయగా వెనుక విన వచ్చిన వాద్యగోష్టి.

రెండవపాట, "మగువ యింతటి దుడుకు తగునటనే, దాని మగనాలి నే కానటనే" అను క్షేత్రయ్యపదం. నాటకంలోని పాట లన్నిటికన్న మిన్న. రత్నాలరాసిలో ఒక వెలలేని వెల్గుల త్రోవ. అగ్నిశిఖాంతరాళంలో మిలమిలలాడే సూక్ష్మజ్వాలల్లో ఒక నీలి విద్యుత్సమదీప్తి. పాటయందు ప్రతి పాదమూ రసోత్కృష్టతకు ప్రతిపాదనము. శృంగార రసోద్దీపనకు జారిన కొంగు, యవ్వనంపు మురిపాల పొంగు. మునివేటి మీటుల, కొనపంటి గాటుల చెక్కిటజేరిన రంగు. ఇక దీనికి రసికజన మనోరంజనంగా కళ్యాణిరాగంలో బి. గోపాలం అమర్చిన వరస. ధూర్తగోపాలుని దుడుకుతనం అప్పుడే భరించిన గోపిక విసుగు నటిస్తూ, కపటకోపము అభినయిస్తూ, నిజము యెదుటి బోటి కెరికేనేమోయని తటపటాయిస్తూ, నాటి గోపికతో నన్న చాడీ మాటల సారాంశమే.

ఈ బి. గోపాలమే "రాజమహలు"వ మేటా జరుప

ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి



ఇదే వసంతోత్సవానికి నా కోరికపై ఆరుద్ర సాహిత్యమైన "ఈ చల్లనిరేయి తిరిగి రావే రాదు, నీ చక్కని మోముజాడ తనివితీరదు" అన్న పాటకు స్వరకల్పన చేశారు. శంకరాభరణంలో ఆ పాట వారు పాడగా వినటం నిర్వచనానికి అందని ఆనందోపాసన. మాటలతో చెప్పలేని ఒక మధురానుభూతి. వాక్యాలలో యిముడని ఒక వింతసుఖం. వీరి కంఠం కంఠం కాదు. వీణాతంత్రులకు మందరములో గమకాలు నేర్పిన స్వరఝరి. వెన్నెలనుంచీ, వెన్నల దొంగ వంశీవాదంనుంచీ మార్దవం నేర్చిన మృదుల స్వస్రవంతి.

ఆ. నాటకం పాటలలోకి తిరిగి వద్దాం. తరువాతి పాట వీటూరి వ్రాయగా వసంతరావు మరొక రెండు చరణాలు చేర్చగా ఆచార్యశ్రీ వరసకట్టిన "మంత్రం తంత్రం" అనే సరదాపాట. ఆకలి కాలమైన ఈ కలికాలంలో మెలగాలంటే యెన్ని వేషాలు, ఏయే విధాలుగా వేయాలో ఈ పాట సాహిత్యం గమనిస్తే తెలుస్తుంది. ఆచార్యశ్రీ వరసకూర్పుటానికి అనుగుణ్యంగా ఉంది.

నాల్గవపాట శ్రీ శ్రీ వ్రాసినది. "తెలిసిందిలే" అన్నది. పాటలో మాటమాటలో ఘాటైన విమర్శ ఉంది. అటు లంచాలు తినే ప్రభుత్వోద్యోగులమీద దెబ్బలు. ఇటు ప్రజల నోళ్ళు గొట్టే ధనికులమీద దెబ్బలు. చాల వెటకారంగా ఉన్నాయి మాటలు. అందుకనే టి. చలపతిరావు సంగీతం కూడా కారంగా మీద కలియబడుతున్నట్లు ఉంది.

దీనితరువాత నున్నది ఒక ఖవాలి. వట్టాది సాహిత్యంలో యిటువంటిపాట కుండవలసిన లాలిత్యమూ సరసతా రెండూ లేవు. అది కేవలం హాస్యంకోసం వ్రాసినది కనుకనే అని పై లోట్లను సరిపెట్టుకోవచ్చు. దీనికి ఆచార్య, శ్రీ జైజైవంతిలో తయారుచేసిన వరసమాత్రం ఫక్తు హైదరాబాదు బజానాలకు భజానాగా ఉంది.

దీని వెనువెంటనే కిళ్ళీ, పాల్గోవా పాటలు. వసంతరావు సాహిత్యం గమనించి చూస్తే తమాషాగా ఉంది. వరసలు సాధారణమైనవే. కాని ప్రజల కరతాళధ్వనులే కొలబద్దగా చూస్తే వీటికే మొదటి మార్కు వస్తుందేమో.

ఆఖరి రెండుపాటలు ప్రేమగీతాలు. "ఎవరికొరకు యీ గుసగుస" లని ప్రశ్నించేది అనిసెట్టి వ్రాసినది. ఆ సాహిత్య మెంత సున్నితంగా హాయిగా ఉందో మోహన్‌దాస్ సంగీతం అంత లలితంగా తేలికగా ఉంది. "మనదేనోయి ఈ హాయి" అన్నది పద్మరాజు సాహిత్యం. "చిరకాలవాంఛ ఈడేరువేళ, చిననాటిచెలిమి ఫలియించువేళ" అనురాగానలతప్తయై తరుణి ఆలపించు ఆశారాగంలో పై పాటకు వరసకట్టినది బి. గోపాలం. ఈ పాటలో వినవచ్చే సి. రామచంద్ర బాణీలో నున్న (అనుకరణ కాదు, అనుసరణ కావచ్చు) వాద్యానుసరణ శ్రోతలను వలపుల తలపింపజేస్తూ, తనువుల పులకింపజేస్తుంది.

పై పాటలలో కొన్ని నేపథ్యంలో విల్సన్, ముఖ్యంగా మువ్వగోపాల పదం, చాలా బాగా పాడారు. తక్కిన పాటలు పాడిన పార్వతి "మనదేనోయి" పాటలో కొన్ని సంగతులు మక్కువతోనే కాబోలు, మింగివేసింది. అయినా పిల్లవాని పాటు అమెచేతనే పాడించివుంటే బాగుండేది.

వాద్యబృందానికి అతిసామర్థ్యంతో సారథ్యం

సరాగమాల

వహించినవారు ఆచార్య శ్రీ. ఇక చెప్పుకోవలసినది ఢోలక్, తబలా వాయించిన జి. సుబ్బారావు. "చూడబోతా సినిమా", "మనదేనోయి", "మగువ ఇంతటి దుడుకు" పాటలలో వారు చూపిన మార్దంగికనైపుణ్యం కొనియాడదగినది. గిటార్, మాండొలిన్ వాయించిన పళని, ఫ్లూట్ వాయించటమేకాక కూచిపూడినృత్యానికి దరువులు చెప్పిన పి. వి. సుబ్బారావు, క్లారినెట్ పలికించిన వెంకటస్వామి వాయులీనం వాయించిన జి. ప్రకాష్ తథోచితంగా జంత్ర సమ్మేళనకు పుష్టిగూర్చారు.

ఒక నాటకంలోని పాటలగురించి యింత విపులంగా వ్రాయటానికి తగినంత కారణం లేకపోలేదు. ఈ పాటలు, అన్నీ కాకపోయినా కొన్నైనా, త్వరలోనే రికార్డులుగా విడుదలయే సూచనలు ఉన్నాయి ఒకటి. రెండవది ఈమధ్యన వస్తున్న చిత్రాలలోనూ యింత తాజా మజా సంగీతం వినరావటంలేదు. ఇక మూడవకారణం. ఇంతమంది కవులు వ్రాయగా, యింతమంది సంగీతకారులు వరసలు చేసింది, నాటకంలో పాటలకు యిదే ప్రథమం.

ఆర్. ఆర్. వారి పేరుపెట్టని ద్విభాషా చిత్రానికి యిటీవలనే మెజస్టిక్ స్టూడియోలో రంగస్వామి అధ్వర్యాన జానకి పాడగా తెలుగు, తమిళ భాషల్లో ఒక పాట రికార్డు చేయబడినది. వ్రాసినది ఆత్రేయ, కన్నదాసన్. సంగీతం : విశ్వనాథన్ రామ్మూర్తి. ఈ పాటను బెంగుళూరు దగ్గర నున్న నందికొండలలో బి. సరోజాదేవిమీద చిత్రించడం జరిగింది.

గుప్తస్వరం

'సంతానం' చిత్రంలో "సంతోషమేల సంగీతమేలా" అన్న యుగళగీతంలో వినబడిన మగగొంతు ఎవరిదో తెలుసా ! ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న సంగీతదర్శకులు కోదండపాణిది. ★



"మంచిమనసులు"లో జానకి

తెలిసు తెప్పటను ఇష్టించలేదు. ఆయనను సమర్థింతు మని ఆచార్య సాందీపని విజ్ఞప్తిని పంపుకొనినారు. మేము సరే నంటిమి. రేపు వారి వాదమును విని దము. తరువాత ధర్మమేమో తేల్చి చెప్పెదము.''

''ఈవేషముతోడనేనా'' అన్నది సుదక్షిణ. అని నవ్వినది. పౌండ్రకునకు కోపము వచ్చినదిగాని, అతడు తన్ను తాను సర్దుకొనెను. అంత కంచుకి లోనికివచ్చి, వారిని భోజనములకు లెమ్మనినాడు. అనాడు సుదక్షిణ భర్తకు స్వయముగా నన్నమును వడ్డించినది. పౌండ్రకుడు భోజనము చేయుచుండగా మాటాడడు. ఆమె మాటాడించినది.

''స్వామి! మహానందులవారి నేమి చేయదలచు కొనినారు?'' అని.

పౌండ్రకుడు మాటాడలేదు. ఆమె మరల ప్రశ్నించినది.

అప్పుడు పౌండ్రకు డిట్లు సమాధాన మిచ్చి వాడు. ''సుదక్షిణ! ఇది ధర్మమునకు సంబంధించిన వ్యవహారము. భారత వర్షమున వర్ణాశ్రమధర్మము ధర్మము. రాజులు దానిని రక్షించవలయును. నేనును అంతియే. ఇప్పుడు ఆచార్యమహానందు లా ధర్మ

హరివంశం

13—వ పేజీ తరువాయి

మును వ్యతిక్రమించిరని కాశికయందలి బ్రాహ్మణ ప్రవరులనుచున్నారు. నాకును అట్టులే అనిపించు చున్నది. మరియు నా యందుగూఢ ఆయన అప చారము చేసెను. నీకు తెలియునుగదా! నేను ధర్మ మును తేల్చుటకును, దానికిని సంబంధములేదను కొనుము. కాని—''

''కాని........'' అన్నది సుదక్షిణ.

''సుదక్షిణ! ఆయన అట్లు చేయవచ్చునా!'.

''మరి తమరు అందుకు అట్లు ఆచార్యాణితో మాటాడవచ్చునా!''

ఆమాటవిని మరల పౌండ్రకుడు గల్లున నవ్వినాడు. అతడు అంతఃపురములలోనికి వచ్చి నప్పు డెట్లునవ్వెనో, ఇప్పుడును అట్టులనే నవ్వినాడు. అది సుదక్షిణకు విచిత్రమనిపించినది. తర్వాత సుదక్షిణ మాటాడలేదు. మౌనమును వహించి, విషయమేమా అని ఆలోచించినది. పౌండ్రకుడు భోజనముచేసి లేచినాడు. చేతులు కడుగుకొనినాడు. దర్భాస్తరణముపై కూరుచుండి వార్చినాడు. అంత దనుక నతడు సుదక్షిణతో మాటాడలేదు. ఆ తరు వాత ఇట్టులనినాడు.

''సుదక్షిణ! నేను బార చక్రవును. నాకు అన్నియు తెలియును. విచిత్రమేమనగా నీ చేసిన ప్రయత్న మంతయు వ్యర్థమైనది........''

అంతలో వాచాలుడు రొజుకొనుచూ లోపలికి వచ్చెను. వచ్చుచునే, ''వాసుదేవ! వాసుదేవ! మన ప్రయత్నము వ్యర్థమైనది'' అనెను.

పౌండ్రకు డేమి ప్రయత్నము వర్థమైనదని ప్రశ్నించెను.

''అరుగో! నీవు పంపినవారు బయట వేచి యున్నారు. వారినే అడుగుము.''

సుదక్షిణ కంతయు నర్థమైనది. అర్థముకాగా ఆమె గల్లున నవ్వినది. ''స్వామి! అతడు వాసుదేవుడు. తాము పౌండ్రకులు. తాము చారచక్షువులు. అతడు జగచ్చక్షువు. తెలిసినదా!'' అన్నది.

పౌండ్రకు డామెను చురక్కునచూచి తన మందిరములకు బయలుదేరిపోయినాడు. (సశేషం)

మాటలు నేర్చిన చిలుక

9-వ పేజీ తరువాయి

జగన్నాథంగారు ఇంట్లోనుంచి వీధి అరుగుమీదికి వస్తూ.

పుస్తకాలు చంకలో ఇరికించుకుని తలుపుకు తాళం వేస్తున్న కృష్ణ "అబ్బే, లేదండీ ! ఒంటికి కొద్దిగా నలవరం తగిలినట్టుంటేనూ, అందుకనీ సాయంత్రం వచ్చి చేద్దామనీ .... "

"అరే, నలవరం తగిలిందా ? ఉండుండు మిరియాల కషాయం ఒక 'డోస్' పుచ్చుకుందూగాని."

"వద్దండీ !"

"అదేమిటోయ్ ! మీనాన్న నీమీదా, నీ శరీరం మీదా బాధ్యతలన్నీ మా కప్పగించాడు తెల్సా ?"

"అది కాదండీ ! డోకొస్తుంది అందుకని" అని గుమ్మంవైపు చూచి "బాబాయ్‌గారూ ! ఈమధ్య సిలన్ రేడియోలో తెలుగు రికార్డులు తెగ దంచేస్తున్నారే ?" అన్నాడు అనుమానంగా.

జగన్నాథంగారు వళ్ళు కదిలిపోయేట్టు నవ్వుతూ "అదిటోయ్ ! అదీ మా మేనగోడలు గొంతు లేవోయ్ ! సెకండియర్ చదువుతోం దిక్కడ. మా బావగారికి రెండు రోజుల క్రితమే బెజవాడకి బదిలీ అయింది. ఎలాగూ పిల్ల చదువుకుంటోంది, పరీక్షలు మరో రెండు నెల్లు లేవు, ఈలోగా మరో కాలేజీలో మార్చెందుకని ఇక్కడే ఉంచమన్నాం. కొద్దిగా సంగీతం వచ్చులే. వీణ బ్రహ్మాండంగా వాయిస్తుంది. ఇటీవల రెండు, మూడు ప్రోగ్రాంలుగూడా ఇచ్చింది. ఏం, ఒక పాట వింటావా ?" అన్నారు కళ్ళెగరేసి నవ్వుతూ.

"వాట్ ! రేడియో ప్రోగ్రామ్సు ?" అంటూ ఆశ్చర్యపోయాడు.

"అవును వింటావా ఒకటి."

"కాలేజీకి టైమైంది, మరోసారి వింటాను" అని మెట్లు దిగి వీధిలోకి వెళ్ళిపోయాడు.

"అనాదిగా ఏ భారతీయ స్త్రీ చదువుసంధ్యలు నేర్చి ఉద్యోగాలు చెయ్యలేదు. అలాంటిది నేడు స్త్రీకి చదువెందుకు ? చదివా రనుకున్నా ఉద్యోగాలకు ఎందుకు ఎగబడాలి ? ఎగబడినా వాటిని చేస్తూ పురుషునితో సమానహక్కుల్ని ఎందుకు కోరాలి ? కోరినా వాటిని ప్రభుత్వం స్త్రీలకు ఎందుకు దత్తంచెయ్యటానికి ప్రయత్నిస్తోంది ? పూర్వంనుంచీ ఆడది—అబల అనే ఆర్యోక్తి ఉండనే ఉంది. ఎక్కడో—వంటింటి పనులు చూచుకుంటూ గృహాన్ని చక్కబర్చుకోవల్సిన వనితలు మగవారితో సమానంగా నడిబజారుల్లో తిరుగుతూ, వారితో సమాన హక్కుల్ని కోరటం తప్పు, ఎందుకంటే మగవారికున్న ధైర్య స్థైర్యాలలో నూరోవంతు ఆడవారికి లేవు. అందుకు నిదర్శనం ఒక సందర్భాన్ని ఉదహరిస్తాను. నిన్నటి రోజు ఒక యువతి బొద్దింకని చూచి హడిలిపోయి అదిరిపోయేలాగా ఆర్తనాదం చేసింది.. పోనీ ఆమె విజ్ఞానంలో తక్కువతిందా అంటే అదీ లేదు. కళాశాలలో చదువుతోంది. కాని ఆమెలో అబలత్వం పిసరంతగూడా పోలేదు. అంటే ముఖ్యకారణం ఆడది—అబలే అన్న ప్రత్యక్ష నిదర్శనం" అని అనర్గళంగా చెప్పి జేబు రుమాలుతో ముఖం తుడుచుకున్నాడు కృష్ణ.

"హియర్, హియర్ !" "వన్స్‌మోర్ !" లతో బాటు "కృష్ణమూర్తికీ జై !" అన్నవాళ్ళూ లేకపోలేదు. కాలేజీ బల్లలు బద్దలయ్యేటట్టు మోగించారు విద్యార్థిబృందం.

చక్కని స్తుతితో బల్లమీద కొడ్తూ "ఆర్డర్, ఆర్డర్ !" అంటూ అరిచాడు స్పీకర్. ప్రిన్సిపాల్ బల్లపై చేతులు ఆన్చి, కళ్ళజోడులోనుంచీ కృష్ణను చూచి నవ్వారు.

"కుమారి రేణుక !" చదివాడు స్పీకర్. "కుమారి రేణుక, కుమారి రేణుక !" అంటూ కేక పెట్టాడు బంట్రోతు పనికి ఒప్పుకున్న ఒక వ్యక్తి. మైక్ ముందుకు వచ్చింది రేణుక. "హచ్" అంటూ తుమ్మిందొక మర్కటం. పెద్దగా నవ్వులు. "ఆర్డర్, ఆర్డర్" అన్న స్పీకర్ అరుపులు.

రేణుక ఒక చేత్తో మైక్‌ను పట్టుకుని "అనాదినుంచీ ఆడవారు ఉద్యోగాలు చేసిఉండకపోవచ్చు. కానీ అనేక మహత్తరమైన కార్యాలలో ముందడుగు వేశారన్నది నగ్నసత్యం. అందుకు తార్కాణము చరిత్రలో ఝాన్సీరాణీ, రుద్రమ. నేటి నిజజీవితంలో విజయలక్ష్మి పండిట్, ఇందిరా గాంధీలే కాక అనేకమంది ఆడవారు గొప్పవారున్నారు. ముఖ్యంగా అవకాశమిస్తే ఆడవారు తప్పక పైకివస్తారు. ఇందాక ఒక మిత్రుడు, ఒక యువతి బొద్దింకని చూచి భయపడిందన్నారు. అతన్ని ఒక ప్రశ్న వేస్తున్నాను. తను మాత్రం భయపడడా ? కాకపోతే పాముని, లేకపోతే తేలుని చూచైనా భయపడ్తాడు. కాబట్టి ఒకర్ని విమర్శించేముందు తమ ధైర్య స్థైర్యాలను విమర్శించుకోవటం ముఖ్యం. ఒకటేమిటంటే అనాదినుంచీ ఆడవారిలో కావ్యాలు వ్రాసినవారు, కత్తిపట్టి కదనరంగంలోకి దూకినవా రున్నారు. అలాంటప్పుడు స్త్రీ, పురుషునితో సమాన హక్కుల్ని కోరటం తప్పా ? చదువుకోటం తప్పా? ఉద్యోగాలు చెయ్యటం తప్పా ? అంటూ చెప్పుకుపోతోంది, విద్యార్థి బృందం నుంచీ ఒక గొంతు "ఉహూ .... హూ" అంటూ గుర్రంలాగా సకిలించింది. గొల్లుమన్నారు విద్యార్థులు కొందరు బల్లలమీద ముక్తాయింపు మొదలుపెట్టారు.

"ఆర్డర్, ఆర్డర్ !" అంటూ అరిచాడు స్పీకర్. నిశ్శబ్దం ఆవరించింది. "కేరీ ఆన్" అన్నాడు.

"నాకు తెల్సు గుర్రాలు సకిలిస్తాయని, ఇలాంటి పొగరుమోతు గుర్రాలకు కళ్ళాలు వేసే ఏర్పాట్లు చెయ్యమని శ్రీ ప్రిన్సిపాల్‌గారిని కోరుతున్నాను. అలాంటి పొగరు .... " "టంగ్" న బెల్లు మోగింది. ఆ రోజుకు "స్త్రీ—విద్య" మీద చర్చ ముగిసింది.

అంతా గుంపులు గుంపులుగా బయటకు నడుస్తున్నారు. "ఛ, ఛా వెధవన్నర వెధవా ! వారం రోజుల్నుంచీ డబ్బా వాయించి చివరికి చచ్చు ఉపన్యాస మిచ్చావ్ నీకన్నా ఆ ఆడపిల్ల నయం" అన్నాడు గోపాల్ వెక్కిరింతగా.

కాలేజీనుంచీ ఇంటికి బయల్దేరింది రేణుక·

మాటలు నేర్పిన చిలుక

కొద్ది దూరంలో ఆమె వెనుకగా తలొంచుకు నడుస్తున్నాడు కృష్ణ. మలుపు తిరిగి వెనక్కి చూచింది అదే క్షణంలో అతనూ తలెత్తి చూచాడు "అరే!" అనుకున్నాడు. ఆమె మనస్సులోనూ అదే శబ్దం ధ్వనించింది. గేటుముందుకొచ్చి వెనక్కి చూచింది. అతనూ గేటును సమీపించాడు. రేణుక గుండె గుబగుబలాడుతుంటే గబగబా గుమ్మం చేరుకుంది. అరుగు ఎక్కి గది తలుపులు తియ్యసాగాడు కృష్ణ. రేణుక "భడేల్" న తలుపులు మూసేసింది. కృష్ణ లోపలికిపోతూ బయటికి చూచాడు. తలుపులు మూసుకున్నాయి. అతనూ తలుపులు మారుమోగేట్టు మూసేశాడు.

రాత్రి కుర్చీలో కూర్చుని చదువుకుంటున్న కృష్ణకు నేలను బరుకుతున్న చప్పుడు వినిపించింది. అప్పటికి వారంరోజుల్నుంచీ ఒక ఎలుక తూములోనుంచి వచ్చి ఇష్టం వచ్చినంతసేపు స్వేచ్ఛావిహారంచేసి పోతోంది. ఏమ్మైనాసరే,

ఈరోజు దాని అంతం చూడాలని చుట్టూ చూచాడు. కర్ర ఏదీ కనిపించలేదు. గదిలోనుండి బయటికివచ్చి అరుగంతా వెతికాడు. అక్కడా ఏదీ కనిపించక మళ్లీ లోపలి కొచ్చాడు. 'హండ్రడ్ కాండిల్' బల్బు కాంతిలో తూములోనుంచి సుమారు అరచేతి వెడల్పున, నల్లగా, నిగనిగలాడుతున్న ఒక ప్రాణి పాకుతూ వస్తోంది. అదేమిటో మొదట అర్థంకాలేదు. అర్థం చేసుకునేసరికి హడిలి, ఎగిరి, మంచంమీదికి దూకాడు. అరుద్దామని గొంతు తెర్చాడు. అందులోనుంచీ శబ్దం రావటం మానేసింది. ఆ ప్రాణి పాకుతూ మంచం దగ్గరకు వచ్చింది. కృష్ణ గడగడా వణకసాగాడు. లైటు కాంతిలో అది స్వేచ్ఛావిహారం ప్రారంభించి, చిన్న చిన్న కీటకాల్ని వేటాడసాగింది. కృష్ణకి చెమటలు ధారలుకట్టసాగాయి.

జగన్నాథంగారికి రాత్రి భోంచేసినతర్వాత అరుగుమీద కాసేపు పడకకుర్చీ వేసుకు కూర్చుని పేపర్ చదవటం అలవాటు. గదిలో మంచంమీద కూర్చున్న కృష్ణ ఆ ప్రాణినే కన్నార్పకుండా చూడసాగాడు. కొంతసేపు విహారంచేసి తూములోకి దూరింది. అతనికి జగన్నాథంగార్ని మింగేద్దామన్నంత కోపం వచ్చింది. "అయినా యీ తూము లేమిటి? గంగాళ్ళాలాగా, ఏ సూదిమొనంతో ఉండాలిగానీ" అనుకుంటూ మంచందిగి బయటి కొచ్చాడు.

"ఏమోయ్ కృష్ణమూర్తీ! తలుపులు బిడాయించుకుని మరీ చదివేస్తున్నావ్, ఆ" అంటూ పలకరించారు జగన్నాథంగారు.

కృష్ణ, ఆయన ఇంటి గుమ్మంవైపు చూస్తూ మెల్లిగా "బాబాయ్‌గారూ! ఒకసారి రోకలిబండ ఇస్తారా?" అన్నాడు, అతని దృష్టిలో దాన్ని చంపాలంటే అదే ఆయుధం.

జగన్నాథంగారు ఇంటి కప్పు ఎగిరిపోయేలాగా నవ్వుతూ "రోకలిబండెందుకు ... ! ... చేస్తావా ఏం? మేమంతా ... సుమా!

అన్నారు. కృష్ణ బిక్కచచ్చినవాడిలాగా తలొంచుకున్నాడు.

"అమ్మాయ్ రేణూ ! రోకలిబండొకసారి పట్రా అమ్మా !" అని కేకపెట్టి పేపర్లోకి తల దూర్చారు.

రోకలిబండెందుకు మామయ్యా ! పచ్చడి తయారుచేస్తారా ?" అంటూ రోకలిబండ తెచ్చి, గుమ్మందాకా వచ్చి, కృష్ణని చూచి "మీకా, ఏం యుద్ధానికి వెళ్తున్నారా ?" అంది నవ్వుగా నవ్వుతూ. కృష్ణ సిగ్గుతో తలొంచుకున్నాడు. రేణుక లోపలికి వెళ్ళిపోయింది. అతను దాన్ని పుచ్చుకుని గదిలోకి వెళ్ళాడు. మంచంమీద కూర్చుని తూమువంక చూస్తున్నాడు.

ఒకగంట గడిచింది.

తూము ముందు ఏదో కదిలింది. కృష్ణ గుండెల్లో దడ ప్రారంభమైంది. "అమ్మో ! అది కుట్టిందంటే ఏమైనా ఉందా? రోకళ్ళతో నడ్డి మీద దబాయించినట్టుంటుందిట అనుకుని గడగడ వణకసాగాడు. మళ్ళీ విహారం ప్రారంభించి మంచం సమీపించింది ఆ ప్రాణి. అతను మంచంమించి వంగిచూచి రెండు కళ్ళూ గట్టిగా మూసుకుని, రోకలిబండను గట్టిగా గచ్చుమీద నొక్కాడు. కళ్ళు తెరిచి చూచేసరికి ఆ ప్రాణి నరవాసన చూచిన నాగుబాములాగా చరచరానలు ప్రక్కలకూ కొండ్లు కొట్టసాగింది. కృష్ణ రోకలిబండవైపు చూచాడు. అది గచ్చును అంటీ అంటనట్టుండి స్థిరత్వంలేక నాట్యంచేస్తోంది. దానికి మూలాధారమైన అతని చెయ్యి గజగజ వణికిపోతోంది. ఇక దాన్ని చంపటం తనవల్ల కాదు. పలాయనమే ప్రధానకర్తవ్యంగా గుర్తించినవాడై, ఆ ప్రాణి ప్రక్కకు వెళ్ళటం చూచి మంచంమీదనుంచి దూకి, గది తలుపులు తెరుచుకుని, బయట పడ్డాడు. అతను దూకిన చప్పుడుకు, అప్పటికే కునుకుతీస్తున్న జగన్నాథంగారు ఉలిక్కిపడి లేచారు. ఆయన కుర్చీకి వెనకప్రక్కగా వెళ్ళి నిలబడి "బా .... బా .... బాయ్గారూ ! మ .... మ .... మండ్రగబ్బ" అంటూ అదిరిపోయేలాగా అరిచాడు.

"ఆ, మ .... మ .... మండ్రగబ్బే !" అంటూ అంతవరకూ పడక్కుర్చీలో కాళ్ళు చాచుకు పడుకున్న జగన్నాథంగారు, రెండు కాళ్ళనూ కుర్చీలోకి లాక్కుని "ఏమేవ్, హోయ్ ! నిన్నే .... ఇలారా" అంటూ పెద్దగా కేక పెట్టారు. ఆయన అరుపులకు పిన్నిగారు, రేణుకా పరుగెత్తుకొచ్చారు. "మ.. మ .... మండ్రగబ్బుట, ఎవరైనా రావా లేచేలే !" అంటూ గట్టిగా అరిచారు. "హా" అంది పిన్నిగారు. రేణుక కిలకిలా నవ్వింది. కృష్ణ తెల్లబోయాడు.

"మండ్రగబ్బని చంపటానికి మరొకళ్ళెందుకు మామయ్యా! మనం లేం?" అని మళ్ళీ నవ్వింది. పిన్నిగారూ నవ్వారు.

రేణుక పమిటకొంగు నడుంచుట్టూ బిగించి ధైర్యంగా గదిలోకి వెళ్ళింది. కృష్ణ, జగన్నాథంగారు, పిన్నిగారూ వింతగా చూడసాగారు.

పావుగంట గడిచింది.

రేణుక చచ్చిన మండ్రగబ్బను పుచ్చుకుని బయటికి వచ్చింది. "ఆ .... అమ్మాయ్ ! జాగ్రత్త కుట్టగలదు." అన్నారు జగన్నాథంగారు భయంగా. అప్పటికి కొంత ధైర్యం చిక్కింది కృష్ణకి "అరే, మీరు చాలా ధైర్యవంతులే ఏమో అనుకున్నాను" అన్నాడు ఆశ్చర్యంగా.

"హుం, ఆడది—అబల, కనీసం మగవాడికున్న ధైర్యంలో నూరోవంతు కూడా ఉండదు, బొద్దింకని చూచి భయపడుతుంది (ఈ విషయంలో కృష్ణకు తెలియని ఒక విషయం మీకు చెప్తాను. ప్రారంభంలో ఆమె పాటపాడుతున్నప్పుడు ఒక బొద్దింక ఉన్నట్టుండి ఎగిరి ఆమెమీద పడింది. అంతవరకూ ఆమెకు తెల్సింది బొద్దింక పాకుతుందని మాత్రమే. అనుకోకుండా ఎగిరి మీదపడేసరికి అదిరిపోయి కేక పెట్టింది)" అంది కచ్చిగా.

"పాటలుపాడే చిలుకకు మాటలు నేర్పాలా ?" అంటూ నవ్వుగా గొణిగాడు.

"హా, ఏమిటీ ?" అంటూ కోపంగా కళ్ళు పెద్దవిచేసి చూచింది రేణుక. కృష్ణ నవ్వుతూ గదిలోకి వెళ్ళిపోయాడు. వాళ్ళ సంభాషణ మీకేమైనా అర్థమైందా అన్నట్టు చూచారు జగన్నాథంగారు భార్యవంక. తెల్లబోయి గడ్డంక్రింద చెయ్యి పెట్టుకు విస్తుపోయింది పిన్నిగారు. రేణుక ఒక క్షణం వారివంక చూచి నవ్వుతూ ఇంట్లోకి వెళ్ళిపోయింది.

"చిలకా—గోరింకల్లాగా ఉన్నారు" అంది పిన్నిగారు ముచ్చటపడుతూ.

"ఆ, అట్లాగా ? మనం లేమూ పార్వతీ—పరమేశ్వరుల్లాగా !" అంటూ గట్టిగా నవ్వారు జగన్నాథంగారు.

"చాల్లెండి సంబడం" అంటూ పిన్నిగారు గిరగిరా ఇంట్లోకి వెళ్ళిపోయింది.

వస్తున్న ఆవలింతకు నోటిమీద తాళంవేస్తూ ముడిచిపెట్టుకున్న కాళ్ళను కుర్చీలో నుంచీ క్రిందికి దించి కళ్ళు మూసుకున్నారు జగన్నాథంగారు.

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
రాబోయే
క్రొత్త ఆకర్షణలు!

15-6-62
సంచికనుంచి ప్రారంభం
'ప్రేమకానుక'
శ్రీ బి. వి. సత్యమూర్తిగారి
బొమ్మలకథ


22-6-62
సంచికనుంచి ప్రారంభం
'ఎఫ్. బి. ఐ. కథలు'

29-6-62
సంచికనుంచి
ఒక సరిక్రొత్త సినిమా శీర్షిక
ప్రారంభం!

వివరాలకు ఎదురు చూడండి!

★

గళ్లనుడికట్టు - 103



అడ్డం

1. చేతివాసి నేలమీద పరిచేదా?
5. భూమి.
7. ముందు వృష్ణం చివరతట్టలు ఉన్నట్లయితే వేర్వేరు దినుసులు వచ్చేవి వస్తాయి!
9. తమ మునువు చీకటి.
10. ఎటుచూసినా 'శృంగారముగ కుదులు.
13. అవల పువ్వులో ప్రేమ ఇక్కడ చిందర వందర.
15. తూచుట.
16. రాకాసిని మొదటకోంచెం!
19. గురి?
20. —గాడిద. (ఒకరకం!)
21. ఘుందము!
23. ఇది న్యూయార్కులో ఉంటుంది.
26. నాకౌరూపమైన సొమ్ము.
27. శత్రువు.

నిలువు

1. పంచి, కత్తితిరుగుడులో అదేపనిచేసింది.
2. కపి శిఖగా మారాలి.
3. తోకలు!
4. అనుకోకుండా వచ్చినవాడు.
5. 'అన్నియు మన—కొరకే,' అన్నారు.
6. ఇవాళ, రేపుకాక ఏరోజు?
8. రక్షణము కాకపోయినా రక్షకుడే!
9. నెత్తిమీద రత్నము.
11. కుతుకము.
12. ఓడలు ఇవి అవుతాయుట!
17. చదరంగంలో ఒకఎత్తు. శ్రీ విశ్వనాథసత్యనారాయణగారి ఒకనవల పేరుకూడా.
18. సీటివంటి లోహము.
22. సైన్యము.
23. పాండవుల సంఖ్య.
24. రాతిరిలో జట.
25. కపోతము ముందుకాలు!

102-వ గళ్లనుడికట్టుకు జవాబు

1 స్వా	మా	2 సు		3 యా	గ	4 ము		5 మొ	ల	6 క
మి		తి		త		ను		గ		త్రి
	7 ప్ర	క	8 టి	న		9 క	10 ది	లి	11 క	
12 నే	తి		ము				బ్బు		13 ల	14 త
ను		15 మూ	కు	16 డు		17 అ	డు	18 గు		న్ను
	19 చె	లి		20 పు	తు	క్ర		21 లాం	గు	
22 కుం		23 క	24 ల	త		25 సుం	26 ద	ము		27 రం
28 [illegible]	29 ష		క్ష				యి		30 నే	యి
	31 రా	32 చి	లు	33 క		34 అ	త	35 సు	డు	
36 [illegible]		గు		ల		రు		ను		37 [illegible]
38 కే	రా	రు		39 ప	రు	గు		40 పు	రు	గు

న్యూఢిల్లీ లేఖ

7-వ పేజీ తరువాయి

ఉత్పన్న మవుతోంది. ఆ విమానాలు కొన్నా వాటి రాకపోకలకు మన దేశంలో తగు సదుపాయాలు సిద్ధంగా లేవు. కనుక వాటివల్ల ప్రస్తుతానికి ఒరిగేదేమీ ఉండదు. రక్షణశాఖ బడ్జెట్ లోక్‌సభలో చర్చకు వచ్చినప్పుడు ఈ వివాదాన్ని గూర్చి మరికొంత తెలుసుకునే అవకాశం కలుగుతుంది.

* * *

పార్లమెంటు సభ్యుల వసతి గృహాలలో జరుగుతున్న దొంగతనాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయా? అని లోక్‌సభలో వచ్చిన ప్రశ్నకు సమాధానంగా దేశీయవ్యవహారాల మంత్రి సమగ్రమైన ప్రకటన ఒకటి చేశారు. ఆ వసతిగృహాలవద్ద అహర్నిశలూ గస్తీ ఏర్పాటు చేశామన్నారు. అక్కడ గస్తీకి వచ్చే ప్రతి కాన్‌స్టేబుల్ దగ్గరా కొన్ని పుస్తకాలు ఉంటాయి. తన బీటులో ఉన్న వసతి గృహాల సంఖ్య, ఆ ఇళ్లకు మామూలుగా వచ్చి వెళ్లేవారి పేర్లూ, పనివాళ్ల పేర్లూ మొదలైన వివరాలు అతడు ఆ పుస్తకాలలో వ్రాయాలి. కొత్తవాళ్లు, అనుమానించతగినవాళ్లూ ఆ చాయలకు వస్తే వారిమీద ఒక కన్నువేసి ఉంచాలి. లైసెన్సులు లేని చిల్లరవర్తకులు రాకుండా నిరోధించాలి. కాన్‌స్టేబుల్స్ చేస్తున్న పనిని డివిజన్ అధికారులు, ఇలాఖా పోలీసు అధికారి, పోలీసు సూపరింటెండెంటు తనిఖీచేస్తారు.

పార్లమెంటు సభ్యుల సహకారంతో వారి పనివాళ్ల పుట్టుపూర్వోత్తరాలు, నడవడి తెలుసుకోవాలని అనుకుంటున్నారు. ప్రస్తుతం చాలామంది పనివాళ్ల పేర్లు పోలీసు రికార్డులలో నమోదుకాలేదు.

పగటిపూట పార్లమెంటు సభ్యులందరూ పార్లమెంటు సమావేశాలకు వెడతారు కాబట్టి వారి ఇళ్లవద్ద ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేశారు. పరాయిఊరు వెళ్లిరావాలనుకుంటున్న సభ్యులెవరైనా ఉంటే సకాలంలో ఆ సమాచారం సేకరించి వారి ఇళ్లవద్ద కట్టుదిట్టమైన గస్తీ ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు. ఏ ఇంటికైనా తాళాలు, గొళ్లాలు వూడిపోయినా, కిటికీ తలుపులు, చువ్వలూ విరిగిపోయినా బీట్ కాన్‌స్టేబుల్ వెంటనే ఆ విషయం పోలీసు సూపరింటెండెంటుకు, ఆ ఇల్లుగల పార్లమెంటు సభ్యునికీ తెలియజేయాలి. పోలీసు సూపరింటెండెంట్ కేంద్ర పబ్లిక్‌వర్క్సు శాఖ అధికారులకు చెప్పి వెంటనే తగు మరమ్మతులు చేయిస్తాడు.

పార్లమెంటు సభ్యుల ఇళ్లలో జరిగే దొంగతనాల పట్ల ఇప్పుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. దొంగతనం జరిగినట్టు వార్త అందిన వెంటనే పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ స్వయంగా అక్కడికి వెళ్లి దర్యాప్తు ఎలా సాగుతున్నదో చూడాలి. సూపరింటెండెంట్ కూడా వచ్చి తనిఖీ చెయ్యాలి కేసును కూపీతీసే బాధ్యత సీనియర్ అధికారులకు అప్పగించాలి.

నేరస్థుల వ్రేలిముద్రలు, కాలి ముద్రలు మొదలైనవి సేకరించటంలో నిపుణత, సాధన సంపత్తి ఉన్న నేర పరిశోధకుల బృందం, ఈ వసతి గృహాలలో జరిగే దొంగతనాలను గూర్చి పరిశోధన జరుపుతారు.

పై ఏర్పాట్లన్నీ చూస్తే, పార్లమెంటు సభ్యులు అగ్రశ్రేణి పౌరులేమోననిపిస్తోంది! వర్గరహిత సమాజం ఏర్పడాలని వీరు ఉద్బోధిస్తారు. కాని తమకుమాత్రం ఇతరులకు లేని సదుపాయాలు కావాలి. ప్రతి సభ్యునికి న్యూఢిల్లీలో చక్కని వసతిగృహంతోపాటు, దేశమంతటా తిరిగి రావడానికి మొదటితరగతి రైల్వేపాసు ఇచ్చారు. నామమాత్రంగా డబ్బు చెల్లించి అతడు, అతని బంధువులు ఉచితంగా వైద్య సదుపాయాలు, మందులు పొందే అవకాశం కల్పిస్తూ ఆరోగ్య పథకం అమలు పరచారు. ఇప్పుడు ఈ సభ్యుల ఆస్తిపాస్తుల రక్షణకు ప్రత్యేకఏర్పాట్లు జరిగాయి. ఆస్తిపాస్తులకు రక్షణ ఉండకూడదని ఎవరూ అనరు కాని, న్యూఢిల్లీలోని ప్రతి పౌరుని ఆస్తిపాస్తులకు ఇలాంటి రక్షణ ఉండాలని వాదిస్తే బాగుండేది.

* * *

మరొక ప్రశ్నకు తంతి తపాలాశాఖ మంత్రి సమాధానం చెబుతూ, ప్రభుత్వమూ, ప్రజలూ రెండు రకాల ట్రంక్ టెలిఫోన్ సదుపాయాలు—ఆర్డినరీ, అర్జంట్—స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చునని తెల్పారు. 'ట్రంక్ కాల్స్' కు కాల పరిమితి ఏమీ ఉండదనీ అయితే ఏదైనా ఒక మార్గంలో వత్తిడి కలిగినప్పుడు మాత్రం వ్యవధిని ఆరు నిమిషాలకు పరిమితం చేస్తారనీ వివరించారు. నిజానికి ప్రజలకు సంబంధించినంతవరకు ఏ మార్గంలోనూ వత్తిడి లేకపోవటం అంటూ ఉండదు. అందుచేత ఆరు నిమిషాల పరిమితి నిర్బంధంగానే అమలు అవుతోందని అనుకోవచ్చు.

ప్రభుత్వమూ, ప్రజలు కూడా కొన్ని సందర్భాలలో అదనపు సదుపాయాలు పొందవచ్చు. అలాంటప్పుడు 'కాల్స్' కు వ్యవధి పరిమితి ఉండదు. కాని అంతకంటే ముఖ్యమైన 'కాల్స్' కు ఆలస్యం అయ్యే సందర్భంలో మాత్రం పరిమితికి లోబడవలసి వస్తుంది. ఇలాంటి 'కాల్స్' ను రక్షణశాఖ, ప్రభుత్వమూ మాత్రమే వినియోగించుకోవచ్చు. వాటికి వ్యవధి పరిమితి కూడా వర్తించదు.

పరిపాలనా నిర్వహణకు కావలసివచ్చే సదుపాయా లన్నిటినీ వినియోగించుకునే హక్కు ప్రభుత్వానికి ఉన్నది. అయితే ఈ సదుపాయాలను దుర్వినియోగ పరుస్తున్నవా రెవరైనా ఉన్నారేమో పరిశీలించటం కూడా అవసరం. ★

యువ ప్రపంచం

ముస్లిమ్ వివాహాలు

నేటి మన యువప్రపంచంలో ముఖ్యంగా ముస్లిం యువకులు ఎదుర్కొంటున్న సమస్యలలో 'వివాహం' ఒకటి. ఈసమస్యను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిలేక అనేకమంది యువకులు తమభావిజీవితాలను సర్వనాశనం చేసుకోవడం జరుగుతోంది. కోరికలు, అభిరుచులు అందరికీ ఉంటాయ్. కాబోయే భార్యను ఎన్నుకునే స్వాతంత్ర్యం ప్రతివాడికీ వుంది. కానీ ప్రాచీనపద్ధతులు – ఆచారాలపై ఉన్న నమ్మకాలను విడనాడని కొందరు పెద్దలవల్ల అనేకమంది యువకులు తీరని ఆవేదనకు గురికావలసి వస్తోంది. దంపతులు కాబోయేముందు అంగీకారాలను–అభిప్రాయాలను బహిరంగంగానే వ్యక్తపరుచుకుంటున్న ఈ కాలంలో ఆచారాలంటూ కనీసం కాబోయే భార్య ముఖాన్నైనా చూపించక నిరుత్సాహపరచడం జరుగుతోంది. కాబోయే తన జీవితభాగస్వామిని గూర్చి ఎన్నో ఆశలూ, రూపాలు నిర్మించుకున్న ప్రతివాడికి ఆమెతో మాట్లాడే అవకాశం కలుగక పోయినా కనీసం చూడాలని ఆశపడడం సహజం. కానీ పెద్దలు అతని ఆశకు అడ్డుపడి, గుడ్డిగానే అంటగట్టడం, అంతా అయిపోయాక అంటే శోభనపు రాత్రిమాత్రమే ఆమెను చూడ్డం జరుగుతోంది. జీవితంలో 'మరుపురాని మధురరాత్రి' అని పెద్దలు దేనినైతే అన్నారో అది అతని జీవితానికి పరిహాసంగా తయారౌతోంది. దురదృష్టంవల్ల ఆపిల్ల తనకు నచ్చకపోతే తన హృదయానికి అదొక పెద్దగాయంగా తయారౌతోంది. ఆరోజు అతను పడ బాధ – అనుభవించబోయే నూరేళ్ళ జీవితాన్ని గురించి వేరే వర్ణించాలా? కనుక పెద్దలు ఒకనిర్ణయానికొచ్చి ఈ తెరచాటు వివాహాలను సాధ్యమైనంతవరకు తగ్గించేవరకు కాబోయే యువదంపతులకు ఇదొక గడ్డుసమస్యగానే వుంటుంది.

యం. డి. షరీఫ్, అలిమహమ్మద్
(అలహాబాద్)

* * *

హాస్టల్స్ నిర్వహణ


యువతీ యువకులైన కళాశాల విద్యార్థులకు అత్యవసరమైనది హాస్టల్ సౌకర్యం. విద్యార్థులకు భోజన సౌకర్యాలు, పడక సౌకర్యాలు, రూమ్స్ మొదలైనవి ఎలా ఉన్నా హాస్టలంటూ ఉంటే సగం ఇంట్లో ఉన్నట్లే. అంచేత భోజనం పడకపోయినా, పద్ధతులు నచ్చకపోయినా, గదులు చాలకపోయినా, మిగతా సౌకర్యాలు ఏమి తక్కువైనా అలాగే హాస్టల్స్‌లో ఉంటూంటారు.

కళాశాల విద్యార్థుల్లో సీనియర్స్ జూనియర్స్ రెండురకాలు. జూనియర్స్‌కు సీనియర్స్ కంటే ముందే పరీక్షలు ముగుస్తాయి. సీనియర్స్‌కు పబ్లిక్ ఎగ్జామినేషన్స్ కాబట్టి ఇంకా కొన్నిరోజులు అక్కడే ఆగాల్సి వస్తుంది. మన యూనివర్సిటీలలోనూ, కళాశాలలలోనూ అమలులో ఉన్న పద్ధతి ఏమిటంటే జూనియర్స్ పరీక్షలు వ్రాసేవరకూ మాత్రం [illegible] యటం. అంతదాకా హాస్టలులో ఉండి ఆ పద్ధతులకూ వాటికీ అలవాటుపడ్డ విద్యార్థులు పరీక్షలు పీకలమీద కూర్చున్నప్పుడు ఆహారపానీయాలకోసం అన్వేషణ సాగించటం ఎంత కష్టం! 'హోటల్స్‌కు వెళ్ళటమేగా', అంటారేమో? సాధారణంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఊరికి దూరంగా ఉంటాయి. విద్యార్థులకు ఆ నాలుగురోజులలో ప్రతిక్షణమూ విలువయిందే. మరి, వీటి కెంతకాలం వృథా అవుతుందో. ఇంకా విద్యార్థినుల విషయంలో ఈపద్ధతి మరీ ఘోరం. చిన్న చిన్న హాస్టల్స్‌లో అయితే ఇద్దరూ ముగ్గురూ ఆడపిల్లలు మాత్రం మిగిలిపోతూ ఉంటారు. సర్వెంట్స్ కూడా శెలవులో ఉంటారు. హాస్టల్స్ మూసెయ్యగానే స్టూడెంట్స్ వాళ్ళ అరేంజ్‌మెంట్స్ వాళ్లే చేసుకోవాలి. వేరే ఊళ్ళనుండి విద్య నిమిత్తం వెళ్లి హాస్టల్స్‌ను నమ్ముకున్న ఆడపిల్లలు ఆనాలుగు రోజులకూ ఎక్కడ ఇబ్బంది పడగలరు? కనీసం సౌకర్యాన్ని లేకపోతే ఎవ్వరిచేత హోటల్స్‌నుండి భోజనం తెప్పించుకోవటం?

జూనియర్స్‌కంటే సీనియర్స్‌కే ఎక్కువ ప్రాముఖ్యమివ్వాలని అందరూ ఒప్పుకుంటారనుకుంటా. అలాంటప్పుడు వాళ్లకి ఇలాంటి చిన్న చిన్న ఇబ్బందులు కలుగకుండా చూచుకుంటె బావుంటుంది.

విద్యాలయాధికారులు, విద్యార్థుల సౌకర్యాలు దృష్టిలో ఉంచుకుని ఇకమీదటనైనా హాస్టల్స్, యూనివర్సిటీ విద్యార్థులందరి పరీక్షలూ అయిపోయేవరకూ నడిపేందుకు ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

కుమారి ఓ. పార్వతిగాడ్, (కదిరి)



కుమారి అరవిందచామఖూర్ శిల్పం 'యుద్ధప్రమాదం'. ఈ శిల్పానికి ఇటీవల ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ నిర్వహించిన చిత్రకళాప్రదర్శనలోను, 1960 లో అఖిలభారత [illegible]

పొట్టికథలు

రెండుతలలు, తోక

షేక్స్పియర్ నాటకాల మీద ఉన్న అభిమానంతో ఇద్దరు పండితులు ఆప్తులయ్యారు. వారిలో ఒకరు లండన్‌లోనూ మరొకరు న్యూయార్క్‌లోనూ ఉండేవారు. దాదాపు ఇరవైఏళ్లు ఒకరికొకరు ఉత్తరాలు రాసుకున్నారుగాని ఎన్నడూ కలుసుకోలేదు. ఆఖరికి ఎలాగైతేనేం లండన్ పండితుడు అమెరికా వెళ్లాలని నిశ్చయించుకుని తనమిత్రుడికి తెలియచేశాడు.

"మీరు ఇక్కడికి వచ్చాక, మా ఇంట్లోనే దిగాలికాని, మరోచోట దిగకూడదు" న్యూయార్క్ పండితుడు ఖండితంగా సమాధానం రాశాడు.

"క్షమించండి! నేను మీ ఇంట్లో దిగటానికి వీలుకాదు. నే వస్తే మీరు చాలా ఇబ్బంది పడతారు. నాకు రెండు తలలు, ఒక తోక ఉన్నాయి!" ఏదో విధంగా తప్పించుకోవాలని లండన్ పండితుడు తనమిత్రుడికి మళ్లీ జాబు రాశాడు.

"మీకు ఎన్ని తలలున్నా నాకు ఇబ్బంది ఉండదు. కనుక మీరు తప్పకుండా మా ఇంటికే రావాలి" న్యూయార్క్ పండితుడు తనపట్టు విడవలేదు.

ఆర్. ప్రమీలారాణి (కాకినాడ).

* * *

పులిచెప్పిన జవాబు

అనగనగా ఒక గొప్ప సంగీత విద్వాంసుడు ఉండేవాడు. అతడొక రోజున అడవికి వెళ్లి వయొలిన్ వాయిస్తున్నాడు. ఆ సంగీతం ఎంత బావుందంటే అతణ్ణి ఫలహారం చేయటానికి వచ్చిన క్రూరజంతువులుకూడా చెవులప్పగించి నిల్చుండిపోయాయి.

ఇంతలో ఒకచిరుతపులి హఠాత్తుగా అతడిమీదకురికి చంపేసింది.

మిగతాజంతువులు ఈదృశ్యం చూసి తెల్లబోయాయి. "అంత తియ్యని సంగీతం వినిపిస్తున్న అమాయకుణ్ణి చంపడానికి నీకు చేతులెలా వచ్చాయి?" అని సింహం గద్దించి అడిగింది.

చిరుతపులి తను చేసినపని తప్పుకాదన్నట్టు తలఊపుతూ "క్షమించాలి! మీరు ఏమంటున్నారో తెలియటంలేదు. నాకు ఈమధ్య చెవుడు ఎక్కువైంది" అని మృగరాజుకు వినయం ఉట్టిపడేలా మనవిచేసింది.

పి. నాగభూషణం (విజయవాడ)

* * *

"అయితే లక్షరూపాయలెందుకు దొంగిలించానంటావ్?" అని అడిగారు జడ్జిగారు.

"అయ్యా ఆకలిబాధ సహించలేకపోయా!" రామనాథం జవాబు.

పి. వి. శర్మ (విజయవాడ).


★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street Madras-1. Chief Editor : S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

జూన్ నెల విడుదల

హాస్య శృంగార రసప్రధానమైన వాస్తవిక
కుటుంబ గాథ



విజయా వారి

గుండమ్మ కథ

డైరెక్షన్... కె. కామేశ్వరరావు, బి.ఏ

నిర్మాతలు.... నాగిరెడ్డి & చక్రపాణి

విజయ రిలీజు